జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 17 ఏప్రిల్ 2026 | సంపుటి: 19 | సంచిక: 40 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , వైశాఖ మాసము , తిథి: షష్టి - 19:05:09 వరకు నక్షత్రంమూల - నిండా రాత్రి వరకు కరణంవణిజ - 19:05:09 వరకు పక్షంకృష్ణ యోగంవారీయన - 17:09:13 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్

**స్పీకరస్ సహా 9మంది విరణ కోరిన హైకోర్టు**

**విచారణ మే 6కు హైకోర్టు వాయిదా**

హైదరాబాద్,ఏప్రిల్16(ప్రజాజ్యోతి): తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత వేటు వ్యవహారం మరోసారి

మిగతా1 2లో..

## ఏసిబికి చిక్కిన విద్యుత్ ఎడిఇ

నల్గొండ,ఏప్రిల్16(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో ప్రతిరోజు అవినీతి అధికారులు ఏసీబీకి పట్టుబడుతున్నారు. తాజాగా నల్గొండ జిల్లా దేవరకొండ ఏడీఈ సిరికొండ సైదులు గురువారం బాధితుడు నుంచి రూ.30 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ వలకు చిక్కాడు. గత సంవత్సరం కంబాలపల్లి 33/11 కేవీ సబ్‌స్టేషన్‌పై పిడుగుపడి మరమ్మతులకు గురైంది.

మిగతా 2లో..



# లోక్‌సభ ముందుకు మూడు బిల్లులు

### కీలక బిల్లులపై లోక్‌సభలో వాడీవేడి చర్చ

### డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకించిన విపక్షాలు

### బిల్లును వెనక్కు తీసుకోవాలని డిమాండ్

న్యూఢిల్లీ,ఏప్రిల్16(ప్రజాజ్యోతి): పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో భాగంగా లోక్‌సభ ముందుకు మూడు కీలక బిల్లులు వచ్చాయి. దేశంలో మహిళా రిజర్వేషన్లు అమలు చేసే దిశగా కేంద్రం తీసుకొచ్చిన మూడు కీలక బిల్లులపై లోక్ సభలో వాడీవేడి చర్చ జరిగింది. మొదట ఈ బిల్లులను సభలో ప్రవేశపెట్టడాన్ని విపక్షాలు వ్యతిరేకించాయి. మహిళా రిజర్వేషన్లను నియోజకవర్గాల పునర్విభజనతో ముడిపెట్టడాన్ని తప్పుపట్టాయి. విపక్షాల వాదనను అధికార పక్షం తోసిపుచ్చింది. ఈ క్రమంలో రాజ్యాంగ సవరణ బిల్లుపై జరిగిన ఓటింగ్‌లో ప్రభుత్వానికి అనుకూలంగా మెజార్టీ వచ్చింది. అనంతరం 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై చర్చ నెలకొంది. మహిళా రిజర్వేషన్లకు సంబంధించి 131వ రాజ్యాంగ చట్ట సవరణ బిల్లును న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ ప్రవేశపెట్టారు. అనంతరం నియోజకవర్గాల పునర్విభజన బిల్లును కూడా ఆయన సభ ముందుకు తీసుకొచ్చారు. అంతకుముందు కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల సవరణ బిల్లును హోంమంత్రి అమిత్‌షా ప్రవేశపెట్టారు.అయితే 131వ రాజ్యాంగ చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టడాన్ని విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, డీఎంకే, టీఎంసీ, కేరళ రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ, వీ×వీ, జూ×, ఇతర వివక్షాలు బిల్లును వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ బిల్లు ద్వారా

మిగతా 2లో..

# మహిళా బిల్లుతో చరిత్ర సృష్టిద్దాం

- ఇందులో ఎలాంటి రాజకీయం లేదు
- 30 ఏళ్లుగా మహిళలు ఎదురు చూస్తున్నారు
- వారికి అవకాశం ఇవ్వడం మన బాధ్యత
- చట్టసభల్లోనూ వారి సత్తా చాటేలా చేద్దాం
- ఈ బిల్లు ఆమోదంలో నాకు క్రెడిట్ వద్దు
- ఏకగ్రీవంగా ఆమోదించే విపక్షాలకే దక్కుతుంది
- దీనిని విస్మరించే వారిని మహిళలు క్షమించరు
- ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన తేవద్దు
- డీలిమిటేషన్‌తో దక్షిణాదికి అన్యాయం జరగదు
- మహిళా బిల్లుపై పార్లమెంటులో మోడీ ప్రసంగం



న్యూఢిల్లీ,ఏప్రిల్16(ప్రజాజ్యోతి): మహిళా రిజర్వేషన్ బిల్లును రాజకీయ కోణంలో చూడవద్దు అని ప్రధాని మోదీ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఏ పార్టీకి అనుకూలం కాదు అన్నారు. దానికి రాజకీయ రంగు పూయవద్దు అన్నారు. ఎవరు బాధ్యులైనా, ఇప్పటికే మహిళా రిజర్వేషన్ బిల్లును ఆలస్యం చేశామన్నారు. ఈ బిల్లులను తీసుకువచ్చిన సక్సెస్ ట్రెజరీ బెంచ్‌లకు కానీ, మోదీకి కానీ దక్కదని, ఇది భారత ప్రజాస్వామ్యానికి దక్కుతుందని ఆయన అన్నారు. లోక్‌సభలో డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులను ప్రవేశపెట్టిన నేపథ్యంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ బిల్లు అంశంలో క్రెడిట్ ఎవరిదన్న దానిపై ఆలోచించరాదు అన్నారు. కావాలంటే మీరు క్రెడిట్ తీసుకోవచ్చు అని ఆయన ప్రతిపక్షాలకు చెప్పారు. ముందుగా 33 శాతం మంది మహిళలు ఇక్కడకు రావాలన్నారు. భారతీయ సోదరీమణులను నమ్మండి అని, వారి ఇంటెలిజెన్స్‌ను గుర్తించాలన్నారు. నారీ శక్తి వికసిత్ భారత్‌కు ఉపయోపడుతుందన్నారు. మనం తీసుకోబోయే నిర్ణయాన్ని మహిళలు వీక్షిస్తున్నారని, మన ఉద్దేశాలను కూడా గమనిస్తున్నారన్నారు.మహిళా రిజర్వేషన్ పక్రియను మరింత ఆలస్యం చేయవద్దు

మిగతా 2లో..

## డీలిమిటేషన్‌తో లోక్‌సభ స్థానాలు పెరుగుదల

- తెలంగాణలో 17 నుంచి 26కు చేరిక
- ఏపిలో 25 నుంచి 38కి పెరుగుదల
- డీలిమిటేషన్‌పై హోంమంత్రి అమిత్ షా వెల్లడి
- దక్షిణాదికి అన్యాయం జరగదని వివరణ



న్యూఢిల్లీ,ఏప్రిల్16(ప్రజాజ్యోతి): డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఇది కావాలని చేస్తున్న ప్రచారంగా తిప్పికొట్టారు. ఏపీలో లోక్‌సభ స్థానాలు 25 నుంచి 38కి పెరుగుతాయన్నారు. తెలంగాణలో 17 నుంచి 26కు పెరుగుతాయని చెప్పారు.

మిగతా 2లో..

# పక్కా ప్లాన్ ప్రకారమే సమావేశాలు



### లోక్‌సభ సీట్లు పెంచడంపైనే మీ దృష్టి

### మహిళా రిజర్వేషన్లను ఎవ్వరూ వ్యతిరేకించడం లేదు

### చాణుక్యుడు బతికుంటే మీ కుయుక్తికి ఆశ్చర్య పోయేవాడు

### లోక్‌సభలో ప్రియాంక సెటైర్లు.. అమిత్‌షా నవ్వులు

న్యూఢిల్లీ,ఏప్రిల్16(ప్రజాజ్యోతి): కేంద్రం ప్రతిపాదించిన మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఎంపీ ప్రియాంకా గాంధీ మాట్లాడుతూ...చాణుక్యుడు కూడా ఇంత పక్కాగా ప్లాన్ చేసి ఉండలేదని అన్నారు. మహిళా కోటా బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకం కాదని, అయితే దీనిని అమలు చేయడానికి డీలిమిటేషన్ చేస్తుండటంపైనే తమ అభ్యంతరాలు ఉన్నాయని లోక్‌సభలో ఆమె అన్నారు. ఎన్నికల్లో పైచేయి సాధించడానికి ఇది ఒక రాజకీయ అస్త్రం అని ఆమె ఆరోపించారు. భారత రాజ్యాంగాన్ని దెబ్బతీయడానికి బీజేపీ తన పార్టీ

మిగతా 2లో..

## మహిళా బిల్లు, పునర్విభజనపై మొసలి కన్నీళ్లు

**డిఎంకె తీరుపై మండిపడ్డ బిజెపి ఎంపి తేజస్వీ సూర్య**

**ముఖ్యమంత్రి రేవంత్ హైబ్రీడ్ మోడల్‌పైనా ఆగ్రహం**

**కాంగ్రెస్‌పై మండిపడుతూ.. ఎపి విభజనపై వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ,ఏప్రిల్16(ప్రజాజ్యోతి): లోక్‌సభలో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లుపై జరుగుతున్న చర్చ సందర్భంగా కర్ణాటకకు చెందిన బీజేపీ యువ ఎంపీ తేజస్వి సూర్య విపక్షాలపై, ప్రధానంగా డీఎంకే పార్టీపై

మిగతా 2లో..

# తేజస్వీ వ్యాఖ్యలు తెలంగాణను అవమానించడమే

- బేషరతుగా ఆయన క్షమాపణలు చెప్పాలి
- తేజస్వి వ్యాఖ్యలపై హరీష్ రావు డిమాండ్
- తేజస్వీ వ్యాఖ్యలు సరికాదు: ఎంపీ వద్దిరాజు
- మరోమారు బీజేపీ తెలంగాణ వ్యతిరేకత
- మోడీ మొదలు తేజస్వీ వరకు అందరిదీ అదేతీరు
- మండిపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,ఏప్రిల్16(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును భారత్–పాకిస్థాన్ విభజనతో పోల్చుతూ బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. పార్లమెంట్ వేదికగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచిన తేజస్వి సూర్య వెంటనే

మిగతా 12లో..

# ప్రపంచవ్యాప్తంగా మేడిన్ తెలంగాణ' మార్క్

### తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి



### ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో దేశంలోనే అగ్రగామి

### అమెరికా పెట్టుబడిదారులు తెలంగాణలో పెట్టేలా చేయండి

### రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

### అమెరికన్ నేషనల్ వార్ కాలేజీఇ బృందంతో మంత్రి భేటీ

హైదరాబాద్,ఏప్రిల్16(ప్రజాజ్యోతి): తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని అమెరికా పారిశ్రామికవేత్తలను మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. డ్రోన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో భారీ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అమెరికా 'నేషనల్ వార్ కాలేజ్' బృందంతో గురువారం మంత్రి సమావేశమయ్యారు.యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో స్కిల్డ్ వర్క్ ఫోర్స్ సిద్ధంగా ఉందని.. 15 నుంచి 30 రోజుల్లోనే అన్ని అనుమతులు లభించేలా చర్యలు తీసుకుంటున్నామని

మిగతా 12లో..

## డీలిమిటేషన్‌పై కుట్ర రాజకీయాలు

**ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన రేఖలు**

**మండిపడ్డ బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు**

హైదరాబాద్,ఏప్రిల్16(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ మరోసారి దేశ విభజనకు కుట్రలు చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావుఆరోపించారు. సౌత్, నార్త్ అంటూ కాంగ్రెస్ పెద్ద కుట్ర చేస్తోందన్నారు. డీలిమిటేషన్‌పై తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు పార్టీ కార్యాలయంలో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు.గతంలో మహిళా బిల్లు అమలు చేయాలన్న రాహుల్‌గాంధీ.. ఇప్పుడెందుకు

మిగతా 12లో..

# దేశవ్యాప్తంగా మండుటెండలు

### అప్రమత్తంగా ఉండాలన్న ఐఎండి

### నిప్పుల కొలిమిలా తెలుగు రాష్ట్రాలు

### రోజురోజుకూ పెరుగుతున్న ఎండల తీవ్రత

### భానుడి భగభగలతో ఇంటికే పరిమితమైన జనం

### పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన ఐఎండి



న్యూఢిల్లీ,ఏప్రిల్16(ప్రజాజ్యోతి): దేశ వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం 8 గంటల నుంచే భానుడు భగభగమండుతున్నాడు. మధ్యాహ్నం బయట తిరగాలంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

మిగతా 12లో..

# సంపాదకీయం

## చట్టసభలు ఉన్నది కొందరి కోసమేనా ?

అంబేద్కర్ మహాశయుడి జయంతి జరుపుకున్న మరుసటి రోజే..పార్లమెంటులో మహిళా బిల్లు, డీలిడిటేషన్ బిల్లులు చర్చకు వచ్చాయి. నిజానికి ఈ విషయంలో పాపం అంబేద్కర్ గారు దూరదృష్టితో ఆలోచించి ఉంటే ఆనాడే ఈ అంశాలు రాజ్యాంగంలో ప్రస్తావనకు వచ్చేవి. కానీ ఆయన అందరినీ నమ్మి ఉంటారు. లేదా ఆయన ఆలోచనలను తొక్కిపెట్టి ఉంటారు. మహిళలకు ఆనాడే రిజర్వేషన్లు ప్రకటించి ఉంటే ఇవాళ ఇంతగా రాద్ధాంతం జరిగేది కాదు. ఇకపోతే బిల్లు ప్రవేశ పెట్టిన సందర్భంలో లోక్‌సభలో కేవలం 333 మంది మాత్రమే హాజరయ్యారు. మిగతా 210 మంది ఏమయ్యారన్నదే ప్రశ్న. చాలా ముఖ్యమైన బిల్లులు ప్రవేశ పెడతారని తెలిసీ ఈ 210 మంది లోక్‌సభకు రాకపోవడం తీవ్ర నేరంగా పరిగణించాలి. డివిజన్ జరిగితే కేవలం 333 మండి మాద్రమే లోక్‌సభలో ఉన్నట్లు లెకక తేలింది. ఇదొక అంశమైతే.. కొన్ని విషయాలు విన్నప్పుడు తీవ్ర అభ్యంతరం కూడా వ్యక్తం అవుతోంది. ముస్లిం మహిళలకు ప్రత్యేక కోటా ఉండాలని సమాజ్‌వాది పార్టీ డిమాండ్ చేసింది. అంతేగాకుండా ఈ మహిళా బిల్లుకు తొందరెందుకని నిలదీసారు. బిల్లును గతంలోనే ప్రవేశ పెట్టారని, ఇప్పుడు మళ్లీ ప్రవేశ పెట్టడం ఎందుకని కాంగ్రెస్ ఎంపి కెసి వేణుగోపాల్ ప్రశ్నించారు. ఇవన్నీ చూస్తుంటే..అసలు మహిళా బిల్లు పట్ల ఎవరి ఆక్రోశం వారిదే అన్నట్లుగా సభలో వ్యవహారం కనిపించింది. ఇకపోతే పార్లమెంట్ తీరును చూస్తే ఈ బిల్లులపై చర్చ కన్నా, అసలు సభ్యుల ఎంపికపై చర్చ జరగాల్సి ఉంది. కొన్ని పార్టీలు మాఫియాలా తయరయ్యాయా అన్న అనుమానం కలుగుతోంది. పార్లమెంటు, రాష్ట్ర అసెంబ్లీలు వారి గుప్పిట్లోనే ఉంటున్నాయి. కొందరే నిరంతరం ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా ఎన్నికవుతున్నారు. ఇక కుటుంబాలకైతే వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఇలా కొందరి గుప్పిట్లో చట్టసభలు ఉండడం వల్ల చట్టసభల్లో అసవరమైన చర్చలు జరగడం లేదు. ప్రజా సమస్యలు ప్రస్తావనకు రావడం లేదు. లక్షల్లో జీతాలు,విలాసవంతమైన భవనాలు, సెక్యూరిటీ వంటి అదనపు అట్టహాసాలతో వీరే చట్టసభల్లో జీవితాంతం ఊరేగుతున్నారు. కాంగ్రెస్‌లో వారి పరివారమంతా చట్టసభల్లో ఉంది. సోనియా, రాహుల్, ప్రియాంక వంటి వారు ఒకే కుటుంబం నుంచి ఉన్నారు. ఎంఐఎంలో ఓవైసీ నిరంతరాయంగా ఎన్నికవుతున్నారు. అఖిలేశ్ యాదవ్ కటుంబం అటు యూపి అసెంబ్లీ, ఇటు పార్లమెంటులో తిష్ట వేసింది. మోడీ, అమిత్‌షాలు మూడు పర్యాయాలు ఇక్కడే ఉంటున్నారు. రాజ్‌నాథ్ సింగ్, గడ్కరీ ఇలా చెప్పకుంటూ పోతే అన్ని పార్టీలది ఒక్కటే లక్ష్యం. నిరంతరాయంగా చట్టసభల్లో తిష్టవేయడం. ఇలాంటి వారున్నంత కాలం చట్టసభల్లో ప్రజానుకూల చట్టాలు ఎలా వస్తాయి. మహిళల బిల్లు ఎందుకు పాస్ అవుతుంది. మహిళల పట్ల వీరికి ఎందుకు అనుకూలత ఉంటుంది. ఎందుకంటే తమ సీట్లకు ఎసరు వస్తుందేమో అన్న భావనలో అన్ని పార్టీల నేతలు ఉన్నారు. చట్టసభల్లో కొందరే గబ్బిలాల్లా పట్టుకుని వేలాడే పద్దతి పోవాలి. ఒకరికి రెండు పర్యాయాలు మాత్రమే చట్టసభలో ఉండే అవకాశం ఉండాలి. 140 కోట్ల జనాభా ఉన్న ఈ దేశంలో కొందరే చట్టసభల్లో నిరంతరంగా ఉండిపోయే కాలం పోవాలి. దీనిపై రాజ్యాంగ సవరణ జరగాలి. మోడీకి చిత్తశుద్ధ ఉంటే ఈ రకమైన చట్టసవరణకు పూనుకోవాలి. దీంతో చట్టసభలు ప్రక్షాళన జరుగుతాయి. కొత్తతరం చట్టసభల్లోకి వస్తుంది. మహిళా రిజర్వేషన్లను ముందుకు తీసుకువెళ్లే ముఖ్యమైన బిల్లుపై చర్చించి ఆమోదించేందుకే పార్లమెంటు ప్రత్యేక సమావేశాలను నిర్వహిస్తున్నారు. పనిలోపనిగా డీలిమిటేషన్ పక్రియను ముందస్తుగా అమలు పరచడం అంటే..2029 ఎన్నికల్లో అమలు చేయడం లక్ష్యంగా బిల్లు ప్రవేశ పెట్టారు. డీలిమిటేషన్‌తో దేశవ్యాప్తంగా నియోజకవర్గాల సరిహద్దుల మార్పు జరుగనుంది. సీట్ల సంఖ్య పెరగునంది. 2029 లోక్‌సభ ఎన్నికలలో ఈ పునర్విభజన జరిగేలా చట్టం తీసుకుని వచ్చేందుకు కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం నిర్ణయించింది. రాబోయే సార్వత్రిక ఎన్నికల నాటికి 'నారీ శక్తి వందన్ అధినియమ్' అమలును వేగవంతం చేసేందుకు ఉద్దేశించిన ఒక ముఖ్యమైన రాజ్యాంగ సవరణ బిల్లును ఆమోదించే లక్ష్యంతో మూడు రోజుల పాటు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ప్రారంభం అయ్యాయి. నిజానికి యూపిఎ పదేళ్ల కాలంలో మహిళా బిల్లును అటకెక్కించారు. కానీ వారు ఇప్పుడు మోడీ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. గతంలోనే ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నిస్తున్నారు. నిజంగానే గత ఎన్నికల్లోనే ఈ చట్టం అమలు చేసి ఉంటే పేచీ వచ్చేది కాదు. కానీ మోడీ ప్రభుత్వం తన రాజకీయాలను తాను ప్రదర్శిస్తోంది. నియోజకవర్గాల పునర్విభజనను 2029 సార్వత్రిక ఎన్నికలలోగానే పూర్తి చేసేందుకే చట్టసభలలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంపుదలకు మోదీ ప్రభుత్వం పూనుకున్నది. 2011 జనాభా గణన ఆధారంగా డీలిమిటేషన్ అమలును ఈ మహిళా రిజర్వేషన్‌తో ముడిపెట్టారు. లోక్‌సభ సభ్యుల సంఖ్యను 543 నుంచి 816కు పెంచడం ద్వారా ప్రస్తుతం పురుషులు కలిగివున్న మొత్తం సీట్ల సంఖ్యను తగ్గించకుండానే 33 శాతం, అంటే ఇంచుమించు 273 సీట్లను మహిళలకు రిజర్వ్ చేసేందుకు నియోజకవర్గాల పునర్విభజన తప్పనిసరి చేసేలా చట్టసవరణకు పూనుకున్నారు. అంటే మోడీ కూడా రాజకీయ ఎత్తుగడలతోనే ఉన్నారు. ఇలా చేయడం వల్ల పాతవారే ఎన్నికవుతారు. అలాగే కొందరి నియోజకవర్గాలు గల్లంతవుతాయి. అయితే మహిళలకు ఎప్పుడో చట్టసభల్లో ప్రాతినిధ్యం దక్కాల్సి ఉంది. మహిళలు అభివృద్ధి సాధించినప్పుడే సమాజం పురోగమిస్తుందనే మన చిరకాల నాగరికతా స్ఫూర్తికి ఇది నిదర్శనంగా నిలుస్తుంది. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే ఈ సందర్భం మన రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణమైనది. చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలన్న అంశంలో మాత్రం అందరికీ ఏకాభిప్రాయం ఉన్నా, డీలిమిటేషన్‌తో ముడిపెట్టడాన్ని సభలో సభ్యులు వ్యతిరేకిస్తున్నారు. అయితే అలా చేయకుంటే ఇప్పుడున్న సీట్లతోనే మహిళలకు సీట్లు సర్దుబాటు చేయడానికి ఏ రాజకీయ పార్టీ సిద్ధంగా లేదు. ఇదంతా ఒక ఎత్తయితే చట్టసభలో సభ్యుల పదవీకాలాన్ని నిర్దేశించాలి. ఎన్ని పర్యాయాలు ఎంపిలుగా ఉండాలో, ఎమ్మెల్యేలుగా ఉండాలో నిర్ణయించాలి. కొందరే నిరంతరాయంగా చట్టసభలకు పరిమితం అయ్యే విధానం పోవాలి. ఇది జరిగితే తప్ప భారతప్రజాస్వామ్యానికి అర్థం లేదు.

## డీలిమిటేషన్‌పై కుట్ర రాజకీయాలు

మొదటిపేజీ తరువాయి..

వ్యతిరేకిస్తున్నారని ప్రశ్నించారు. బిల్లుతో దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదని స్పష్టం చేశారు. నార్త్‌లో కాంగ్రెస్ పోయిందని.. త్వరలో సౌత్‌లో కూడా పోతుందంటూ వ్యాఖ్యానించారు. రేవంత్ ట్రాప్‌లో దక్షిణాది రాష్ట్రాల ప్రజలు పడరని.. సౌత్ ప్రజలు తెలివైన వారన్నారు. రేవంత్ రెడ్డి నార్త్ సౌత్ డివిజన్ రాజకీయాలు చేస్తున్నారంటూ టీబీజేపీ చీఫ్ మండిపడ్డారు. రీజినల్ పార్టీలు మాట్లాడుతున్నాయంటే ఏదో అనుకోవచ్చు.. కానీ కాంగ్రెస్ లాంటి జాతీయ పార్టీ ఇలాంటి మాటలు మాట్లాడటం సరికాదని తెలంగాణ బీజేపీ అధ్యక్షులు రాంచందర్ రావు పేర్కొన్నారు. కేరళ కంటే తెలంగాణ జనాభా ఎక్కువ. కేరళలో 20 ఎంపీ సీట్లు ఉంటే.. తెలంగాణలో 17 మాత్రమే ఉన్నాయి. సీఎం రేవంత్ ముందు కేరళలో సీట్లు తగ్గించమని కోరాలి.

# మహిళా బిల్లుతో చరిత్ర సృష్టిద్దాం

మొదటిపేజీ తరువాయి..

అన్నారు. రాజ్యాంగ సవరణ బిల్లులతో ఏ రాష్ట్రాక్రి అన్యాయం జరగదు అని, ఎవర్నీ వివక్షపూరితంగా చూడబోమన్నారు. అలాగే దక్షిణాదికి అన్యాయం అంటున్న వాదనలో కూడా వాస్తవం లేదన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో తనకు క్రెడిట్ అవసరం లేదని మోదీ అన్నారు. ఒకవేళ బిల్లు పాసైన తర్వాత.. ఎవరైనా కావాలంటే వారి పేరు, ఫోటో మీద ఫుల్ పేజీ యాడ్ ఇవ్వనున్నట్లు చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అందరి అచీవ్‌మెంట్‌గా చూడాలన్నారు. ఇది ఏ ఒక్క వ్యక్తి, లేదా రాజకీయ పార్టీకి చెందిన సక్సెస్ కాదన్నారు. కానీ ఒకవేళ మూడు దశాబ్దాల తర్వాత కూడా ఈ సంస్కరణ చేపట్టకపోతే, అప్పుడు ఆ లబ్ధి ఏ పార్టీకి దక్కదని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించేవారు భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకుంటారన్నారు. డీలిమిటేషన్ అంశంలో గ్యారెంటీ ఇవ్వనున్నట్లు ప్రధాని తెలిపారు. గ్యారెంటీ, ప్రామిస్ పదాలు వాడమంటే వాడుతానని, ఒకవేళ తమిళంలో దీనికి తగిన పదం ఏదైనా ఉందంటే దాన్ని కూడా చెబుతానని, మన ఉద్దేశం స్వచ్ఛమైందైతే, అప్పుడు పదాలతో ఆడాల్సిన అవసరం ఉండదని ఆయన అన్నారు. దేశ చరిత్రలో ఇదో కీలక ఘట్టమని ఈ సందర్భంగా మోదీ వ్యాఖ్యానించారు. కాలానుగుణంగా మనం కూడా మారాలన్నారు. వాస్తవానికి ఈ బిల్లును 30 ఏళ్ల క్రితమే ఆమోదించాల్సిందని చెప్పుకొచ్చిన ఆయన.. ఇది దేశ చరిత్రలోనే గొప్ప బిల్లు అని అభిప్రాయపడ్డారు.

ఈ బిల్లును ఆమోదించడం ప్రస్తుత పార్లమెంట్‌కు ఓ కీలక సువర్ణావకాశమని ఈ సందర్భంగా మోదీ పేర్కొన్నారు. 'దేశానికి సరికొత్త దిశను సూచించే ప్రయత్నం చేస్తున్నాం. దేశంలోని సగం జనాభాకు అధికారం ఇవ్వడం అద్భుత ఘట్టం. వికసిత్ భారత్ అంటే మౌలిక వసతుల కల్పనే కాదు.. మహిళలకు అధికారం ఇవ్వడం కూడా. వికసిత్ భారత్‌లో మహిళల భాగస్వామ్యమే లక్ష్యం. మహిళలకు అధికారమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు. మహిళలకు నిర్ణయాధికారం ఇవ్వడమే మా లక్ష్యం. ఇందులో ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు లేవు. ఈ విషయంలో విపక్షాలను మహిళలు ఎప్పటికీ క్షమించరు' అని ప్రధాని చెప్పుకొచ్చారు. పంచాయతీల్లో రిజర్వేషన్లకు అందరూ అంగీకరించారు. లోక్‌సభలో మాత్రం బిల్లును అడ్డుకుంటున్నారు. ఈ బిల్లుకు మద్దతిచ్చే రాజకీయ పార్టీలకే మనుగడ ఉంటుంది. 30 ఏళ్లలో ఇదే అంశం రుజువైంది. మహిళల్లో రాజకీయ చైతన్యం పెరిగింది. అత్యున్నత చట్టసభల్లోనూ భాగస్వామ్యం కోరుతున్నారు. చీపురు పనికాదు.. పార్లమెంట్‌లో సీట్లు అడుగుతున్నారు. ఇప్పుడు బిల్లును వ్యతిరేకించిన వారిని మహిళలే శిక్షిస్తారు' అని మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతానికి 33 శాతం రిజర్వేషన్లు అమలుచేయని వ్వండని.. ఆ తర్వాత ఓబీసీ, ఇతర వర్గాల కోటాపై ఆలోచిద్దామని పార్లమెంట్ వేదికగా మోదీ కోరారు. 'పార్లమెంట్‌పై నాకు నమ్మకం ఉంది. అత్యంత వెనుకబడిన వర్గానికి చెందిన నాకు ప్రధాని పదవి దక్కింది. తప్పకుండా ఓబీసీలకు న్యాయం చేస్తాం. మహిళా రిజర్వేషన్‌కు రాజకీయ రంగు పులమొద్దు. ఈ బిల్లు రాజకీయ పార్టీల కోసం కాదు.. మహిళల కోసమే అంటూ.. రిజర్వేషన్లు మహిళల హక్కు. 2029లో రిజర్వేషన్లు అమలు చేయకపోతే మహిళలకు అన్యాయం జరిగినట్టవుతుంది. వికసిత్ భారత్ సాధనలో మహిళలదే కీలక పాత్ర. ఇప్పటికైనా మహిళా రిజర్వేషన్ ఆలస్యం కాకూడదు. దీనికి అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు. 'దేశమంతా ఒక్కటే.. ప్రాంతీయ భేదాలు ఉండకూడదు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అన్ని ప్రాంతాలూ సమానమే. ఉత్తర భారతం, దక్షిణ భారతం అనే తేడా మాకు లేదు. చిన్న రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదు. దేశాన్ని ముక్కలు చేసే అధికారం మనకు లేదు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై నాకు ఎలాంటి క్రెడిట్ అవసరం లేదు. అన్ని పార్టీలకు ధన్యవాదాలు తెలుపుతూ శుక్రవారం ప్రకటన చేస్తా. నా స్వార్థం కోసం బిల్లు అంటూ తప్పుడు ప్రచారం చేయవద్దు' అని మోదీ తన ప్రసంగంలో వివరించారు. ఈ బిల్లులతో దేశానికి సరికొత్త దశ, దిశను ఇస్తున్నాం. వికసిత్ భారత్ అంటే రోడ్లు, రైళ్లు, మౌలిక సదుపాయాలు మాత్రమే కాదు. మహిళల స్వావలంబన కూడా ఉంటేనే అది సంపూర్ణ వికసిత్ భారత్ అవుతుంది. దేశ రాజకీయాల్లో, వికసిత్ భారత్ సాధనలో మహిళల పాత్ర కీలకం. మహిళలకు అవకాశమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు. రాజకీయాల్లో తమ శక్తిని చాటేందుకు మహిళలు సిద్ధంగా ఉన్నారు. ఎవరికైనా అవకాశమిస్తేనే కదా.. వారి సామర్థ్యం తెలుస్తుంది. రాజకీయాల్లో సామర్థ్యం, అనుభవం ఉన్న మహిళలు పుష్కలంగా ఉన్నారు. దేశ ప్రగతిలో మహిళలకూ భాగస్వామ్యం కల్పించాల్సిందే. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు.. మహిళలకు మనం ఇస్తున్న కానుక కాదు. అది వారి హక్కు అని మోదీ వ్యాఖ్యానించారు. 2024 ఎన్నికల్లో వీటిని అమలు చేద్దామని మేం ప్రయత్నించినా సాధ్యం కాలేదు. 2029 ఎన్నికల్లోనూ రిజర్వేషన్లు ఇవ్వకపోతే మహిళలకు అన్యాయం చేసినట్లేనని అన్నారు. బిల్లును తీసుకురాగానే కొందరు విభజన రాజకీయాలు చేస్తున్నారు. ఉత్తరాది, దక్షిణాది అంటూ మాట్లాడుతున్నారు. అలాంటి వారిని ప్రజలు ఇప్పటికే దూరం పెట్టారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదు. చిన్న రాష్ట్రం, పెద్ద రాష్ట్రం, ఉత్తరాది, దక్షిణాది అనే భేదభావం మాకు లేదు. ఏ ప్రాంతానికీ అన్యాయం జరగదని హామీ ఇస్తున్నాం అని మోదీ స్పష్టం చేశారు.

# పక్కా ప్లాన్ ప్రకారమే సమావేశాలు



మొదటిపేజీ తరువాయి..

పునాదులను బలోపేతం చేసుకుంటోందని ఆమె అన్నారు. ఇదిలా ఉంటే, చాణక్యుడిని ప్రస్తావిస్తూ ఆమె వేసిన సెటైర్లు సభలో నవ్వులు పూయించాయి. కేంద్రం హోం మంత్రి అమిత్ షా కూడా ప్రియాంకా వ్యాఖ్యలకు నవ్వారు. మీరంతా పక్కా ప్లాన్‌తో వచ్చారు. ఈ రోజు గనుక చాణక్యుడు బతికి ఉంటే మీ కుయుక్తికి ఆయన ఆశ్చర్యపోయి ఉండేవారని ఆమె అన్నారు. రాష్ట్ర ఎన్నికల సమయంలో హఠాత్తుగా పార్లమెంట్ ఏర్పాటు చేయడం, ఎన్నికలకు ఒక రోజు ముందే ముసాయిదా ముందుకు తేవడం, మహిళా అభ్యున్నతి కోసం మోడీ అతిపెద్ద నిర్ణయం తీసుకున్నారని మీడియాలో చర్చ జరిపించడం, ప్రతీ ఒక్కరూ ఆయనకు మద్దతు ఇచ్చేలా చేయడం, ఇలా ప్రతిపక్షాలను సందిగ్ధంలో పడేయడం అంతా ప్లాన్ అంటూ ఆమె ఆరోపించారు. ఈ వ్యాఖ్యలుకే అమిత్ షాతో పాటు మంత్రులు కిరెన్ రిజిజు నవ్వారు. అంతకముందు ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రసంగాన్ని తప్పుపట్టిన ఆమె.. అందులో జవహర్‌లాల్ నెహ్రూ పేరు వినిపించకపోవడం గమనార్హం అని అన్నారు. మహిళల హక్కుల పట్ల బీజేపీ నేతలే ఛాంపియన్లుగా భావిస్తున్నారని ఆమె విమర్శించారు. మోదీ ప్రసంగంలో నెహ్రూ పేరు వినిపించకపోవడం ఆశ్చర్యం కలిగించింది. రిజర్వేషన్లపై 2018లోనే ప్రధాని నరేంద్ర మోదీకి రాహుల్ గాంధీ లేఖ రాశారు. 2019లోపే రిజర్వేషన్లు అమలు చేయాలని రాహుల్ కోరారు. ప్రధాని మోదీ సగం సమాచారం మాత్రమే వెల్లడించారు. ఇవాళ ప్రధానంగా రిజర్వేషన్ల కోటాపై చర్చ కాదు.. లోక్‌సభ సీట్లను 850కి పెంచడంపైనే. మోదీ ప్రభుత్వం లోక్‌సభ సీట్ల పెంపుపైనే ఆసక్తి కనబరుస్తోంది. ఆ విషయంలో ప్రభుత్వానికి అంత తొందరెందుకని ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ బిల్లను ఎవరూ వ్యతిరేకించలేదు. రాహుల్ స్వయంగా మోదీ దగ్గరకు వెళ్లి మరీ మద్దతు తెలిపారు. ఆ బిల్లుపై క్రెడిట్‌ను మోదీ.. కాంగ్రెస్‌కు ఇవ్వలేదు. దేశ మహిళలకు కాంగ్రెస్ ఎంతో సేవ చేసింది. బిల్లు విషయంలో మహిళలను బీజేపీ తప్పుదోవ పట్టిస్తోంది. మహిళా బిల్లును ఎవరు వ్యతిరేకిస్తున్నారో మోదీ చెప్పాలి. కులగణనకు మోదీ ఎందుకు భయపడుతున్నారు? ఓబీసీలకు న్యాయం జరగాలి.. వారి హక్కులను ఎవరూ కాలరాయలేరు' అని ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించారు.

## డీలిమిటేషన్‌తో లోక్‌సభ స్థానాలు పెరుగుదల

మొదటిపేజీ తరువాయి..

కర్ణాటకలో 28 నుంచి 42కు, తమిళనాడులో 39 నుంచి 59కి, కేరళలో 20 నుంచి 30కి సీట్లు పెరుగుతాయని చెప్పారు. దక్షిణాది జనాభా శాతం కంటే ఎక్కువ సీట్లు పెరుగుతాయని పేర్కొన్నారు. విపక్షాలు అవాస్తవాలు చెబుతూ ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయని విమర్శించారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ సంబంధిత బిల్లులపై లోక్‌సభలో చర్చ సందర్భంగా అమిత్ షా ఈ వివరాలు వెల్లడించారు. జనాభా గణన పక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, కుల గణన నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని , ప్రస్తుతం గృహ గణన పనులు జరుగుతున్నాయని, జనాభా గణన జరిగినప్పుడు కుల గణన కూడా చేర్చుతామని ఆయన చెప్పారు. మత ఆధారిత రిజర్వేషన్ల ఆలోచనను అమిత్ షా తిరస్కరించారు. మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వడం ఆమోదయోగ్యం కాదని, మతం ఆధారంగా ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన చెప్పారు. రాజ్యాంగంలో అలాంటి అవకాశం లేదన్నారు. అఖిలేష్ యాదవ్ డిమాండ్లపై విమర్శలు చేస్తూ.. అఖిలేష్ యాదవ్ తన పార్టీ టికెట్లన్నీ ముస్లిం మహిళలకు ఇవ్వొచ్చని, ఆయన పార్టీకి ఎలాంటి సమస్యల ఉండదని, తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన అన్నారు.



## లోక్‌సభ ముందుకు మూడు బిల్లులు

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం బుల్డోజ్ చేస్తోందని మండిపడ్డాయి. "అప్రజాస్వామిక బిల్లును ఉపసంహరించుకోవాలి. జనాభా గణనపై ప్రభుత్వం ఎందుకు ఆసక్తి చూపట్లేదు? కేంద్రం ఉద్దేశపూర్వకంగా ముస్లింలను మినహాయిస్తోంది. మూడు బిల్లులను కేంద్రం ఉపసంహరించుకోవాలి." అని సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ డిమాండ్ చేశారు.అనంతరం రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టాలా వద్దా అనే అంశంపై విపక్షాలు డివిజన్ కోరాయి. ఆ మేరకు జరిగిన ఓటింగ్‌లో బిల్లు ప్రవేశపెట్టడానికి అనుకూలంగా 251 మంది ఓటు వేశారు. బిల్లు ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ 185 మంది సభ్యులు ఓటేశారు. ఫలితంగా విపక్షాల డివిజన్ వీగిపోయింది. రాజ్యాంగ సవరణ బిల్లుతో కలిపి రెండు సాధారణ బిల్లులను తీసుకురావడాన్ని కాంగ్రెస్ తప్పుపట్టగా ప్రభుత్వం ఆ వాదనని తోసిపుచ్చింది. అనంతరం 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై స్పీకర్ చర్చకు అనుమతిచ్చారు. ఓటింగ్‌కు ముందు బిల్లులపై సుదీర్ఘ చర్చ జరుగుతుందని లోక్‌సభ స్పీకర్ వెల్లడించారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్

మొదటిపేజీ తరువాయి..

చర్చనీయాంశమైంది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 9 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని స్పీకర్ ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పార్టీ మారలేదని స్పీకర్ ప్రకటించిన 9 మంది ఎమ్మెల్యేల తో పాటు, స్వయంగా స్పీకర్ కూడా ఈ వ్యవహారంపై వివరణ ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. వీరంతా తమ వాదనలతో కూడిన కౌంటర్ అఫిడవిట్‌లను దాఖలు చేయాలని కోర్టు స్పష్టం చేసింది. జాబితాలో ఉన్న ఎమ్మెల్యేల్లో దానం నాగేందర్, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, అరెకపూడి గాంధీ, కాలె యాదయ్య, ప్రకాష్‌గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి (సంజయ్), తెల్లం వెంకట్రావు ఉన్నారు. గతంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరిన ఈ ఎమ్మెల్యేలు సాంకేతికంగా పార్టీ మారలేదని, వారు ఇంకా బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నారనే అర్థం వచ్చేలా స్పీకర్ తీర్పునిచ్చారు. అయితే, వారు బహిరంగంగానే కాంగ్రెస్ కండువా కప్పుకున్నారని, ఇది రాజ్యాంగ విరుద్ధమని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హైకోర్టును ఆశ్రయించారు. స్పీకర్ నిర్ణయం ఏకపక్షంగా ఉందన్నది వారి ప్రధాన వాదన. ఈ కేసులో లోతైన విచారణ అవసరమని భావించిన హైకోర్టు, తదుపరి విచారణను మే 6వ తేదీకి వాయిదా వేసింది. ఈలోగా ప్రతివాదులందరూ తమ కౌంటర్లను దాఖలు చేయాల్సి ఉంటుంది. రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత ఆసక్తి రేపుతున్న ఈ కేసులో హైకోర్టు తీర్పు ఎలా ఉండబోతుందనేది ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠ కలిగిస్తోంది. ఒకవేళ కోర్టు అనర్హత వేటు విషయంలో కఠినంగా వ్యవహరిస్తే, రాష్ట్రంలో ఉప ఎన్నికలు వచ్చే అవకాశం ఉంటుందా అన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా ఉంది.

## ఎసిబికి చిక్కిన విద్యుత్ ఎడిఇ

మొదటిపేజీ తరువాయి..

మరమ్మతులకు అయిన రూ.10 లక్షల బిల్లుల కోసం అధికారిని సంప్రదించగా లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు నల్గొండ ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి నుంచి రూ.30 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకుని, కేసు నమోదు చేసి నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు.

## మహిళా బిల్లు, పునర్విభజనపై మొసలి కన్నీళ్లు

మొదటిపేజీ తరువాయి..

తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అలాగే తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి హైబ్రీడ్ మోడల్‌పైనా విమర్శలు గుప్పించారు. పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గుతుందంటూ డీఎంకే చేస్తున్న వాదనలను ఆయన 'మొసలి కన్నీళ్లు'గా అభివర్ణించారు. 'ప్రతి పౌరుడి ఓటుకు సమాన విలువ ఉండాలన్నది రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అన్నారు. జనాభా ప్రాతిపదికన స్థానాల కేటాయింపు జరగడం ప్రజాస్వామ్య సూత్రం' అని తేజస్వి సూర్య పేర్కొన్నారు. డీఎంకే వంటి పార్టీలు కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఉత్తరాది-దక్షిణాది విభజనను సృష్టించాలని చూస్తున్నాయని ఆయన ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాల సీట్లు తగ్గుతాయనే ఆందోళనలను ఆయన తోసిపుచ్చారు. 'ప్రధాని మోదీ నాయకత్వంలో ఏ ఒక్క రాష్ట్రానికీ అన్యాయం జరగదు. మొత్తం సీట్ల సంఖ్య పెరగడం వల్ల అన్ని ప్రాంతాలకు ప్రాతినిధ్యం మెరుగుపడుతుందే తప్ప తగ్గదని ఆయన స్పష్టం చేశారు. కేవలం భయాందోళనలు సృష్టించడం ద్వారా మహిళా రిజర్వేషన్ల అమలును అడ్డుకోవాలని డీఎంకే ప్రయత్నిస్తోందని విమర్శించారు. గతంలో మహిళా బిల్లును అడ్డుకున్న పార్టీలతో డీఎంకే జట్టు కట్టిందని, ఇప్పుడు మహిళల కోసం మాట్లాడుతుండటం హాస్యాస్పదమని ఆయన ఎద్దేవా చేశారు. 2029 నాటికి మహిళలకు 33 శాతం కోటాను అమలు చేయాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని అడ్డుకోవడానికి డీఎంకే కుంటి సాకులు వెతుకుతోందని మండిపడ్డారు.పునర్విభజన అనేది జనాభా గణాంకాల ప్రకారం జరిగే రాజ్యాంగబద్ధమైన పక్రియ అని, దీనిని రాజకీయ కోణంలో చూడటం సరికాదని తేజస్వి సూర్య తన ప్రసంగంలో నొక్కి చెప్పారు. ఈ బిల్లుల ద్వారా భారతదేశ పార్లమెంటరీ వ్యవస్థలో మహిళలకు సరైన గౌరవం లభిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇకపోతే తెలంగాణ సిఎం హైబ్రిడ్ మోడల్‌ను ఆయన ఫూలిష్ ఆర్యగుమెంట్‌గా అభివర్ణించారు. జిఎస్‌డిపి అంటూ చేసిన వ్యాఖ్యలు సరికావన్నారు. ఇది రాజ్యాంగం ప్రకారం చెల్లదని అన్నారు. అలాగే తెలంగాణ ఏర్పాటుపై బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య వివాదాస్పద కామెంట్స్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ను పాకిస్తాన్ తో పోల్చారు. బ్రిటీష్ వారి కంటే చెత్తగా ఏపీని విభజించారని ఆరోపించారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు



**కొమురం భీం జిల్లా ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ ఏప్రిల్ 16 :** కాగజ్‌నగర్ పట్టణంలోని పార్దనగూడ సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదం కలకలం రేపింది. టాటా మ్యాజిక్ వాహనం మరియు ద్విచక్ర వాహనం ఢీకొన్న ఈ ఘటనలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న మహిళ తీవ్రంగా గాయపడింది. సాక్షుల ప్రకారం, వేగంగా వస్తున్న టాటా మ్యాజిక్ వాహనం నియంత్రణ కోల్పోయి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టినట్లు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి గాయపడిన మహిళను సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ కొనసాగుతోంది. గాయపడిన మహిళ పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఘటనతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తూ, ఆ ప్రాంతంలో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.

## మంచిర్యాల మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**– మేయర్ ధర్ని మధుకర్‌కు వినతి**



**మంచిర్యాల, 16, ఏప్రిల్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ అలాగే కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేయర్ ధర్ని మధుకర్ కు గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు, 11వ వార్డు కార్పొరేటర్ సుదమల్ల హరికృష్ణ ఆదేశాల మేరకు ప్రతినిధులు మేయర్‌ను కలిసి కార్మికుల సమస్యలను వివరించారు. మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి సోయల్ ఖాన్ మాట్లాడుతూ, కార్మికులకు రావలసిన పీఎఫ్, ఈఎస్ఐ బకాయిలు ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం అందించాల్సిన సబ్బులు, నూనెలు, చెప్పులు, బట్టలు వంటి సదుపాయాలు సకాలంలో అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు మాస్కులు, గ్లౌవ్స్, బూట్లు వంటి రక్షణ పరికరాలు ప్రతి నెల అందించాలని, అలాగే కార్పొరేషన్ ఏర్పాటు అనంతరం మొదటిసారిగా ఐడీ కార్డులు వెంటనే జారీ చేయాలని వారు కోరారు.

వేసవి తీవ్రత దృష్ట్యా పని సమయాన్ని ఉదయం 11 గంటల వరకు పరిమితం చేయాలని, అలాగే కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయాలని వినతిలో కోరారు. అలాగే 60 సంవత్సరాలు పైబడిన మరియు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులను గుర్తించి, వారి స్థానంలో కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించే విధంగా ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గారితో చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

ఎలక్ట్రీషన్ మరియు వాటర్ సప్లై విభాగాల్లో పనిచేస్తున్న 74 మంది కార్మికులను ఐఎఫ్ఎంఎస్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. అదేవిధంగా నస్పూర్ ప్రాంత కార్మికుల పీఎఫ్ బకాయిలు విడుదల చేయాలని, గ్రామాల నుండి వచ్చిన కార్మికులకు సమాన వేతనం అమలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శామ్, కుమార్, ఇప్ప రవి తదితరులు పాల్గొన్నారు.

## సత్తెనపల్లి రైతు వేదికలో మండల స్థాయి
# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక, మెడికల్ క్యాంపు





**ఖానాపూర్ ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని సత్తెనపల్లి గ్రామ రైతు వేదికలో మండల స్థాయి 99 రోజు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల ప్రత్యేక అధికారి జీవరత్నం ఆధ్వర్యంలో గురువారం జరిగింది ఎంపీడీవో రాధా రాథోడ్ తో పాటు మండల పరిషత్ సభ మండల స్థాయి అధికారులతో, సర్పంచులతో, పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ అధికార బృందంతో సమావేశము ఎజెండా అంశంల ప్రకారముగా ప్రగతి నివేదికలు చదివి వినిపించారు ఎమ్మార్వో, సుజాత ఎంపీ ఓ, రత్నాకర్ రావు సర్కిల్ ఇన్స్పెక్టర్, అజయ్ కుమార్ ఎఫ్ ఆర్ వో కిరణ్ ఇన్స్పెక్టర్ రాహుల్ గైక్వాడ్ ఎంఈఓ, ఏ ఈఎలక్ట్రిసిటీ, ఏఈ పిఆర్, వెటర్నరీ ఏడిఏ, హార్టికల్చర్ ఆఫీసర్, ఏఎన్ఎం, అంగన్వాడి, ఆశ వర్కర్లతో పాటు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రజలకు కావలసిన మొత్తం పరంగా అందవలసిన పథకాలను వివిధ అధికారులు వివరించారు అనంతరం మెడికల్ క్యాంపు నిర్వహించి వైద్య పరీక్షలు జరిపి మందులను అందజేశారు.

# ట్రాఫిక్ నిబంధ నలపై అవగాహన ఉండాలి

**రోడ్డు భద్రత కార్యక్రమంలో సీఐ సిహెచ్ అజయ్ కుమార్ వెల్లడి**






**ఖానాపూర్ ఎప్రిల్ 16 (ప్రజా జ్యోతి) :** రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు రహదారి నిబంధనలపై అవ గాహన ప్రతి ఒక్కరికి కల్పించాలని ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్ అన్నారు మండలంలోని సత్తెనపల్లి రైతు భవనంలో పోలీసులు ఏర్పాటుచేసిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రహదా రి భద్రతపై ప్రతిజ్ఞ చేయించా రు. అనంతరం ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు గుర్తులపై ప్రత్య క్షంగా అవగాహన పెంచుకోవ చ్చని తెలిపారు. రహదారి భద్రతలో నాలుగు అంశాలు ఎడ్యుకేష న్, ఇంజనీరింగ్, ఎన్ఫోర్స్మెం ట్, ఎమర్జెన్సీ కీలకమన్నారు గతంలో ప్ర మాదం జరిగితే సాక్ష్యంగా ఉం డాల్సి వస్తుందనే భయంతో ఎవరూ ముందుకు వచ్చేవారు కాదని, కానీ ఇప్పుడు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'రహ వీర్' అవార్డు ద్వారా ప్రాణాలు కాపాడిన వారికి 25 వేల నగ దు బహుమతితో పాటు స త్కారం అందిస్తున్నట్లు గుర్తు చేశారు. హెల్మెట్ ధరిం చకుండా ప్రయాణం మద్యం సేవించి వాహనం నడపడం రాంగ్ రూట్‌లో వెళ్లడం వంటి జాగ్రత్తలు పాటించాలని కోరారు. రహదారి భద్రతను ఒక అంశంగా మలుచుకోవాలని తెలిపారు సాంకేతికతతో మని షి దేనినైనా తిరిగి పొందగలడని కానీ, ప్రాణాన్ని మాత్రం తిరిగి తీసుకు రాలేమని, కాబ ట్టి ప్రతి ఒక్కరూ రహదారి ని బంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలని సిఐ అజయ్ కుమార్ సూచించా రు. ముఖ్యంగా యువత, వి ద్యార్థులు ట్రాఫిక్ రూల్స్‌ను తూచా తప్పకుండా పాటించా లని కోరారు. కేవలం పోలీసుల జరిమానాలకే భయపడ కుండా, తమ ప్రాణ రక్షణ కోసం నిబంధనలు పాటించాలనే ఆలోచన ప్రజల్లో కలగాలని ఆయన ఆకాంక్షించారు. రహదారి భద్రతపై అవ గాహన కేవలం పట్ట ణాలకే పరిమితం కాకుండా, ప్రతి గ్రా మంలోని , పంచా యతీల వరకు విస్తరించాల్సి న అవసరం ఉందని చెప్పా రు. జాతీయ రహదారులపై మితిమీరిన వేగంతో ప్రయా ణించడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎం తగానో దోహదపడతాయని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జీవరత్నం ఎంపీడీవో రాథోడ్ రాధా ఎమ్మార్వో సుజాత ఎస్సై రాహుల్ గైక్వాడ్ మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లులో
# బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలి

**– పద్మశాలి సంఘం డిమాండ్**

**మంచిర్యాల, 16, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** పార్లమెంట్‌లో ప్రవేశపెట్ట బోయే 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లులో దేశంలోని మెజారిటీ బీసీ మహిళలకు ప్రత్యేకంగా 16.5 శాతం సబ్ కోటా కల్పించాలని మంచిర్యాల జిల్లా శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ నాయకులు డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో గురువారం జరిగిన సంఘం సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేశారు. కేంద్రంలోని బీజేపీ, ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ బీసీ వర్గాల రాజకీయ ప్రాతినిధ్యం తగ్గేలా మహిళా రిజర్వేషన్ బిల్లు రూపకల్పన జరుగు తోందని సమావేశంలో అభిప్రాయం వ్యక్తమైంది. 2011 జనాభా లెక్కల ఆధారంగా కాకుండా, 2026లో జరగబోయే జనగణన, కులగణన పూర్తికాకముందే ఈ బిల్లును ముందుకు తీసుకురావడం సరైంది కాదని నాయకులు అ న్నారు. డీలిమిటేషన్ ప్రక్రియ పేరుతో బీసీలను రాజకీ యంగా అణగదొక్కే ప్రయత్నం జరుగుతోందని వారు ఆరోపించారు. స్థానిక సంస్థల్లో అమలవుతున్న విధంగా చట్టసభల్లో కూడా బీసీలకు ఉపకోటా అమలు చేయాలని సమావేశం డిమాండ్ చేసింది. దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు బీసీ మహిళలకు రిజర్వేషన్ లేకుండా ప్రవేశపెడుతున్న ఈ బిల్లును వ్యతిరేకించాలని పద్మశాలి సంఘం, బీసీ ఐక్య వేదిక పిలుపునిచ్చాయి. దేశ జనాభాలో సుమారు 60 శాతం ఉన్న బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించకుండా, అగ్రవర్ణాలకు ప్రయోజనం చేకూర్చే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని సమావేశంలో విమర్శలు



వ్యక్తమయ్యాయి. గతంలో అగ్రవర్ణ పేదలకు ఈ డబ్ల్యూ ఎస్ కింద 10 శాతం రిజర్వేషన్ అమలు చేసిన కేంద్రం, బీసీలకు మాత్రం న్యాయం చేయలేదని నాయకులు ఆరోపించారు.

బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించకపోతే భవిష్యత్తులో రాజకీయంగా తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. అదే విధంగా బీసీ వర్గాలు రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ఉద్యమించాలని తీర్మానించారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక, శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు, రాష్ట్ర బీసీ సంఘాల నాయకుడు గజేలి వెంకటయ్య, ఉపాధ్యక్షులు బూర్ల జ్ఞాని, కార్యదర్శి అడిచర్ల రాజేశం, నాయకులు గోపతి లక్ష్మణ్, అంకం చంద్రయ్య, బి. దామోదర్, ఎం. సత్యనారాయణ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జనగణనకు ఇండ్ల గణన కీలకం

**ప్రజల సహకారంతోనే ఖచ్చితమైన డేటా**

**మంచిర్యాల, 16,ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** దేశ అభివృద్ధికి పునాది అయిన జనగణన ప్రక్రియలో తొలి దశగా నిర్వహించే ఇండ్ల గణన కార్యక్రమం అత్యంత కీలకమైనదిగా అధికారులు పేర్కొంటున్నారు. ఈ ప్రక్రియ ద్వారా దేశంలోని ప్రతి కుటుంబం, వారి జీవన పరిస్థితులు, వసతులు, సామాజిక-ఆర్థిక స్థితిగతులపై సమగ్ర సమాచారం సేకరించబడుతుంది. ఇండ్ల గణనలో భాగంగా ప్రభుత్వ నియమిత ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటిని నేరుగా సందర్శించి కుటుంబ సభ్యుల సంఖ్య, వయస్సు, విద్య, ఉపాధి, ఆదాయం, గృహ నిర్మాణం, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి అంశాలపై వివరాలను నమోదు చేస్తారు. ఈ సమాచారం ఆధునిక సాంకేతికతతో మొబైల్ యాప్‌ల ద్వారా నమోదు చేయబడుతుండటంతో డేటా ఖచ్చితత్వం, పారదర్శకత మరింత పెరుగుతోంది. జనగణన ద్వారా సేకరించే ఈ డేటా ఆధారంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను రూపకల్పన చేస్తాయి. పేదలు, అర్హులైన కుటుంబాలను గుర్తించడం, గృహ నిర్మాణ పథకాలు అమలు చేయడం, విద్యా సదుపాయాల విస్తరణ, ఆరోగ్య సేవల మెరుగుదల, తాగునీరు, రహదారులు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ఇది మార్గదర్శకంగా ఉంటుంది. అలాగే ఉపాధి అవకాశాల అంచనా వేయడం, పట్టణ-గ్రామ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడం, వలసల ధోరణులను విశ్లేషించడం వంటి కీలక అంశాలలో కూడా జనగణన డేటా ప్రధాన పాత్ర పోషిస్తుంది. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఇది ప్రభుత్వాలకు ఒక బలమైన ఆధారంగా నిలుస్తుంది. అధికారులు సూచించినట్లుగా ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు ప్రజలు సరైన, నిజమైన వివరాలు ఇవ్వడం అత్యంత అవసరం. ఎలాంటి అపోహలు లేకుండా సహకరించాల్సిందిగా కోరుతున్నారు. జనగణనలో సేకరించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని, అది కేవలం ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల కోసం మాత్రమే వినియోగించబడుతుందని అధికారులు స్పష్టం



చేస్తున్నారు. ఇండ్ల గణన ప్రక్రియ ప్రజల ఇంటి వద్దకే చేరుకుని నిర్వహించబడటం ప్రత్యేకతగా భావిస్తున్నారు. ప్రజల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతమైతేనే ఖచ్చితమైన జనగణన సాధ్యమవుతుందని అధికారులు పేర్కొంటున్నారు.

**తెలంగాణలో మే 11 నుంచి ఇండ్ల గణన ప్రారంభం :** దేశవ్యాప్తంగా మే 11 నుంచి ప్రారంభమయ్యే జనగణన కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా అదే తేదీ నుంచి ఇండ్ల గణన చేపట్టనున్నట్లు జనగణన రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్లికేరి వెల్లడించారు. ఈ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ ముందుగానే బ్లాక్‌ల వారీగా జాబితాలను సిద్ధం చేయాలని సూచించారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకాన్ని పూర్తి చేసి మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఇండ్ల గణన సమర్థవంతంగా అమలయ్యేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని, ప్రతి వివరాన్ని ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఇండ్ల గణన ద్వారా సేకరించే సమాచారం ఆధారంగా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో ఇది కీలకంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఎన్యుమరేటర్లకు సహకరించి సరైన వివరాలు అందించాలని, ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. జనగణనలో తెలంగాణలో ప్రజల భూముల ఆస్తులు వివరాలు ప్రభుత్వం విడుదల చేసింది. 4.8% అయిన రెడ్డీల వద్ద 13.5% భూములు – కుల గణనలో భూముల పంపిణీ వివరాలు విడుదల తెలంగాణలో కుల



గణన లెక్కల ఆధారంగా వివిధ సామాజిక వర్గాల భూముల పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వం తాజా వివరాలను విడుదల చేసింది. ఇందులో జనాభా శాతంతో పోలిస్తే భూముల స్వాధీనం గణనీయంగా తేడాలు ఉన్నట్లు వెల్లడైంది.

ప్రభుత్వ గణాంకాల ప్రకారం రాష్ట్ర జనాభాలో 4.8 శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గం వద్ద అత్యధికంగా 13.5 శాతం భూములు ఉన్నట్లు తెలుస్తోంది. అదే విధంగా 5.7 శాతం జనాభా కలిగిన యాదవులు (బిసి డి) వద్ద 8.7 శాతం భూములు ఉన్నాయని సమాచారం. 6.8 శాతం జనాభా ఉన్న లంబాడీ (ఎస్ టి) వర్గం వద్ద 8.6 శాతం భూములు ఉండగా, 7.4 శాతం జనాభా ఉన్న ముదిరాజ్ (బిసి-డి) వర్గం వద్ద 7.8 శాతం భూములు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇక 10.3 శాతం జనాభా కలిగిన మాదిగ (ఎస్సీ) వర్గం వద్ద 6.5 శాతం భూములు ఉన్నట్లు వివరాలు వెల్లడయ్యాయి. అలాగే 3.9 శాతం జనాభా ఉన్న మున్నూరు కాపు (బిసి-డి) వర్గం వద్ద 6.4 శాతం భూములు ఉన్నట్లు నివేదికలో పేర్కొన్నారు. ఈ గణాంకాలు రాష్ట్రంలో భూముల పంపిణీపై సామాజిక వర్గాల మధ్య ఉన్న వ్యత్యాసాలను స్పష్టంగా చూపిస్తున్నాయి.

## రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం

**ఢిల్లీలో శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెడ్మ బొజ్జుపటేల్**



**ఖానాపూర్ ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ శాసనసభ్యులు నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెడమ బొజ్జు పటేల్ గురువారం ఢిల్లీలో జరిగిన రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం లో పాల్గొని శుభాకాంక్షలు అందజేశారు తెలంగాణ భవన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ తో పాటు చింతకుంట విజయ రమణారావు ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తదితరులు సైతం పాల్గొని శుభాకాంక్షలు అందజేశారు రాజ్యసభలో తెలంగాణ గలం విప్పి తెలంగాణ ప్రాంత అభివృద్ధికి పాటుపడాలని అన్నారు.

## ఓకే ఆర్ ఫౌండేషన్, పేదింటి పెళ్లికి ఐదువేల నగదు బహుకరణ



**ఖానాపూర్ ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలోని పరిశుద్ధ కార్మికులు జొన్నారపు రవి లక్ష్మి కూతురు శ్వేత వివాహానికి ఆర్థిక సహాయం మేరకు వడ్డేపల్లి కృష్ణంరాజులు సంప్రదించగా తన ఓకే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐదువేల రూపాయలు నగదును ఓకే ఆర్ ఫౌండేషన్ మిత్ర బృందం బుధవారం పేదింటి బిడ్డ ఇంటికి వెళ్లి బహూకరించారు ఏ మేరకు పెళ్లి కుటుంబ సభ్యులు ఓ కే ఆర్ ఫౌండేషన్ మిత్రమండలికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక మహేందరలకు పిఆర్టియు సన్మానం



**ఖానాపూర్ ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గా ఇటీవల ఎన్నికైన అంకం మౌనిక మహేందర్ దంపతులను పిఆర్టియు మూడు మండల శాఖల పక్షాన గురువారం సన్మానం చేశారు కార్యక్రమంలో మండల పిఆర్టియు అధ్యక్ష కార్యదర్శులు దురిశెట్టి శ్రీనివాస్, బెజ్జారపు మురళి, పెంబి మండలాధ్యక్షుడు రాజ శ్రీనివాస్ రెడ్డి, కడం మండలం రాష్ట్ర ఉపాధ్యక్షులువి. కిషన్, సీనియర్ పి ఆర్ టి యు సభ్యులు జి. ఎల్.వి ప్రసాద్, దాసరి నర్సయ్య, బోనగిరి నరేందర్, ఎం.ప్రకాష్, సిహెచ్.శ్రీనివాస్, పవన్, రాజేశ్వర్, పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు అందజేశారు.

## ఎన్‌జిఓ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ

**– సర్పంచ్ సొంత నిధులతో మినరల్ వాటర్ సరఫరా**



**నేరడిగొండ, ఏప్రిల్ 16, (ప్రజా జ్యోతి) :** అదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని కుమారి గ్రామంలో యువతులు, మహిళల కోసం ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమం ఉత్సాహంగా ప్రారంభమైంది. యువ పరివర్తన' స్వచ్ఛంద సంస్థ (ఎన్‌జిఓ) ఆధ్వర్యంలో గ్రామంలోని ఆడపిల్లలకు స్వయం ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఈ శిక్షణను ఏర్పాటు చేశారు. ఉచిత శిక్షణ – ఉపాధి మార్గం ఈ సందర్భంగా ఫీల్డ్ కోఆర్డినేటర్ రమణ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని యువతులు తమ కాళ్లపై తాము నిలబడాలనే లక్ష్యంతో, ఎటువంటి ఫీజు లేకుండా ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామంలోని మహిళలు, యువతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**సర్పంచ్ అభినందనీయ చొరవ :**

ప్రస్తుతం వేసవి కాలం కావడంతో శిక్షణకు వచ్చే ఆడబిడ్డలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న ఉదారత చాటుకున్నారు. శిక్షణ కాలం పూర్తయ్యే వరకు ప్రతిరోజూ శిక్షణార్థులకు తన సొంత నిధులతో మినరల్ కూల్ వాటర్ సౌకర్యాన్ని కల్పించారు. సర్పంచ్ చూపిస్తున్న ఈ చొరవపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఆడేపు రవి పంచాయతీ ప్రతినిధులు, శిక్షణ పొందుతున్న యువతులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కులగణన విజయంతో తెలంగాణలో కొత్త దిశ

కాంగ్రెస్ నాయకుల సంబరాలు
తెలంగాణ చౌరస్తాలో పాలాభిషేకం
సమాన హక్కుల దిశగా కీలక అడుగు : లక్ష్మణ్ యాదవ్

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి బ్యూరో): మహబూబ్‌నగర్ నగరంలోని తెలంగాణ చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కులగణన విజయవంతంగా పూర్తయిన సందర్భంగా గురువారం



ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ జాతీయ నాయకత్వం సూచనల మేరకు రాష్ట్రంలో చేపట్టిన ఈ ప్రక్రియను అభినందిస్తూ నాయకులు సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు నాయకులు పాలాభిషేకం చేశారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కులగణనను సమర్థవంతంగా పూర్తి చేయడం గొప్ప విజయమని పేర్కొన్నారు. అన్ని వర్గాలకు సముచిత న్యాయం కల్పించే దిశగా ఇది కీలక అడుగని అన్నారు. ఇప్పటివరకు కులగణన నిర్వహణపై కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోలేదని, అగ్రకులాలకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చిందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు వినోద్ కుమార్, ఎన్.పి. వెంకటేష్, సిరాజ్ ఖాద్రీ, మీడియా సెల్ ఇంచార్జి సిజే బెనహర్, హన్వాడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్, నగర కార్పొరేటర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు ప్రాజెక్టులపై అన్యాయం చేస్తే భారీ ఉద్యమం: జెఏసి హెచ్చరిక

పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి బ్యూరో) ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేయాలని, లేనిపక్షంలో తెలంగాణ ఉద్యమాన్ని తలపించే విధంగా భారీ ప్రజా ఉద్యమం చేపట్టాల్సి వస్తుందని పెండింగ్ ప్రాజెక్టుల సాధన జెఏసి నాయకులు హెచ్చరించారు. గురువారం మహబూబ్‌నగర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జెఏసి చైర్మన్ రాజేందర్ రెడ్డి,




పాలమూరు అధ్యయన వేదిక చైర్మన్ రాఘవచారి మాట్లాడారు. జిల్లాలో సాగుతున్న ప్రాజెక్టులు సంవత్సరాలుగా నత్తనడకన కొనసాగుతున్నాయని, ఇది పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రాంత అభివృద్ధికి కీలకమైన ఈ ప్రాజెక్టులకు ప్రభుత్వం తగిన నిధులు కేటాయించి వేగవంతంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పాలమూరు జిల్లాకు అన్యాయం చేసే డిండి ఎత్తిపోతల పథకాన్ని వెంటనే నిలిపివేయాలని కోరారు. ఇక్కడి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసి ప్రాంతాన్ని ఎడారిగా మార్చే పరిస్థితి వస్తే ప్రజలతో కలిసి పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జెఏసి నాయకులు హనీఫ్ అహమ్మద్, ఎస్.ఎం. ఖలీల్, చెన్న కిష్టయ్య, ఎం.డి. రఫీ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ మహిళలకు సబ్ కోటా తప్పనిసరి

పునర్విభజనలో దక్షిణాదికి అన్యాయం : శ్రీనివాస్ గౌడ్

హిమాయత్‌నగర్ బీసీ భవన్‌లో దీక్షకు మద్దతు

మహబూబ్ నగర్, ఏప్రిల్ 16 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు ప్రత్యేక సబ్ కోటా కేటాయించాల్సిందేనని మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. హిమాయత్‌నగర్‌లోని బీసీ భవన్‌లో బీసీ మహిళా జేఏసీ చైర్‌పర్సన్ మట్టా జయంతి గౌడ్ చేపట్టిన అమరణ నిరాహార దీక్షకు ఆయన హాజరై సంపూర్ణ మద్దతు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్లను స్వాగతిస్తున్నప్పటికీ, అందులో బీసీ మహిళలకు సబ్ కోటా లేకపోతే సామాజిక న్యాయం



సాధ్యం కాదన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో బీసీ ఎమ్మెల్యేల ప్రాతినిధ్యం కూడా తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్ చాలా కాలంగా కొనసాగుతోందని, గతంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా దీనిపై తీర్మానం చేసి కేంద్రానికి పంపిన విషయాన్ని గుర్తు చేశారు. బీసీలకు న్యాయం జరిగేలా కేంద్రం తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోందని ఆయన విమర్శించారు. జనాభా నియంత్రణ పాటించిన రాష్ట్రాల స్థానాలను తగ్గించడం అన్యాయమని, అన్ని రాష్ట్రాలకు సమానంగా నియోజకవర్గాలను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. 2011 జనగణన ఆధారంగా విభజన చేస్తే ఉత్తర–దక్షిణ రాష్ట్రాల మధ్య విభేదాలు పెరిగే అవకాశముందని హెచ్చరించారు. మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించడంతో పాటు, జనగణనలో ఎస్సీ, ఎస్టీలతో పాటు బీసీ వర్గాల లెక్కింపును కూడా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నాయకులు మేకపోతుల నరేందర్ గౌడ్, నేషనల్ ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం నాయకులు ఆళ్ల రామకృష్ణ, బీసీ నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మఖ్తల్ పోలీస్ స్టేషన్ లో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షలు

–ఆరు నెలలకు ఒకసారి డ్రైవర్లు కంటి పరీక్షలు చేసుకోవాలి: సిఐ రాంలాల్ రాథోడ్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి): జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు, రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ చేపట్టిన 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమంలో భాగంగా మఖ్తల్ సర్కిల్ పరిధిలో డ్రైవర్ల కోసం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరం మఖ్తల్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో నిర్వహించగా, పెద్ద సంఖ్యలో డ్రైవర్లు పాల్గొని సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో మఖ్తల్, మాగనూర్, ఉట్కూర్, కృష్ణ ప్రాంతాలకు చెందిన ఆటో, టాక్సీ, గూడ్స్ వాహన డ్రైవర్లు పాల్గొన్నారు. వైద్య బృందం డ్రైవర్ల కంటి చూపును సమగ్రంగా పరీక్షించి, చూపులో లోపాలు ఉన్నాయా లేదా అన్న విషయాన్ని నిర్ధారించింది. అవసరమైన వారికి తగిన వైద్య సూచనలు, మందులు అందించడంతో పాటు, కొంతమందిని మరింత మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రులకు రిఫర్ చేశారు. డ్రైవింగ్ చేసే సమయంలో కంటి చూపు అత్యంత



కీలకమని, చూపులో స్వల్ప లోపం ఉన్నా అది రోడ్డు ప్రమాదాలకు దారితీసే ప్రమాదం ఉందని వైద్యులు వివరించారు. రాత్రి సమయంలో డ్రైవింగ్, దీర్ఘకాలం వాహనం నడపడం వంటి సందర్భాల్లో చూపు స్పష్టంగా లేకపోతే ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా మఖ్తల్ సీఐ రాంలాల్ రాథోడ్ మాట్లాడుతూ, డ్రైవర్లు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా కంటి పరీక్షలను నిరంతరం చేయించుకోవడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. ప్రతి డ్రైవర్ డిఫెన్సివ్ డ్రైవింగ్ అలవాటు చేసుకోవాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, హెల్మెట్, సీట్ బెల్ట్ వంటి భద్రతా చర్యలను నిర్లక్ష్యం చేయకూడదని అన్నారు. సురక్షితంగా ప్రయాణించడం ద్వారా తమ ప్రాణాలను మాత్రమే కాకుండా ఇతరుల ప్రాణాలను కూడా కాపాడవచ్చని తెలిపారు. ఈ శిబిరం ద్వారా డ్రైవర్లలో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడమే కాకుండా, రోడ్డు భద్రతపై బాధ్యతాయుతమైన దృక్పథం పెంపొందించడమే లక్ష్యమని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు భాగ్య లక్ష్మి రెడ్డి, ఎస్ఎం నవీద్, అశోక్ బాబు, వైద్య సిబ్బంది, మరియు పెద్ద సంఖ్యలో డ్రైవర్లు పాల్గొన్నారు.

## అభివృద్ధితో పాటు ప్రజల భద్రతకు ప్రాధాన్యం: ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి

99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గొప్ప కార్యక్రమం

రైతులు పంట మార్పిడి అవలంబించాలి: జిల్లా కలెక్టర్

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి): అభివృద్ధి, సంక్షేమం మాత్రమే కాకుండా ప్రజల భద్రత కూడా ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యమని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రహదారి భద్రత వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గురువారం గోపాల్పేట మండల



కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంతో పాటు 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి తో పాటు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని గ్రామ ప్రజలకు చదివి వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అర్హులైన పేదలకు సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. విద్యాభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నదని, పిల్లలను ఉన్నత విద్యలకు ప్రోత్సహించాలని సూచించారు. రైతులు పంట మార్పిడి విధానాన్ని అనుసరించాలని, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని తెలిపారు. పామాయిల్ పంటకు మంచి డిమాండ్ ఉన్నందున రైతులు ముందుకు రావాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించడం, వారి అవసరాలను తెలుసుకోవడం లక్ష్యమన్నారు. గోపాల్పేట మండలంలో 408 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఖరీఫ్ పంట



కొనుగోళ్లలో రైతులకు రూ.51.73 కోట్లు చెల్లించినట్లు పేర్కొన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు చెప్పారు. డీఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రహదారి భద్రతా నియమాలను పాటించాలని సూచించారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేశారు.

### ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు

'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని నిర్వహించారు. ప్రజలతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా గ్రామంలో బెల్ట్ షాపులను నిర్మూలించేందుకు కృషి చేస్తున్న సర్పంచ్‌ను సన్మానించారు. బాల్యవివాహాల నిర్మూలనపై పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రపంచ ప్రఖ్యాతి పొందిన గద్వాల చేనేత చీరలు:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

చేనేత కార్మికులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్, గద్వాల, అలంపూర్ శాసనసభ్యులు

గద్వాల ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి ప్రతినిధి): గద్వాల చేనేత జరీ చీరలు ప్రపంచ ప్రఖ్యాతి గాంచాయని,చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో గురువారం గద్వాల అనంత ఫంక్షన్ హాల్లో నిర్వహించిన నేతన్న భరోసా,చేనేత రుణమాఫీ,నేతన్న భద్రత (నేతన్న భీమా) పథకాల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో గద్వాల, అలంపూర్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,విజేయుడుతో కలిసి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,గద్వాలతో పాటు వనపర్తి,నాగర్ కర్నూల్ జిల్లాలకు చెందిన 32 మంది చేనేత కార్మికుల కుటుంబాలకు నేతన్న భీమా కింద



రూ.5 లక్షల చొప్పున చెక్కులు అందజేసినట్లు తెలిపారు.అలాగే రుణమాఫీ పథకం కింద జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన 1761 మంది కార్మికులకు రూ.11 కోట్లు,వనపర్తి జిల్లాకు చెందిన 338 మందికి రూ.2.5 కోట్ల విలువైన చెక్కులు అందజేసినట్లు చెప్పారు.నేతన్న భరోసా పథకం కింద 5366 మంది కార్మికులకు రూ.1.61 కోట్ల విలువైన చెక్కులు పంపిణీ చేసినట్లు ల్లడించారు.సంక్షేమ పథకాలు అందని కార్మికులకు త్వరలో జియో ట్యాగ్ నంబర్లు కేటాయించి పథకాలను వ ర్తింప జేస్తామ ని



చెప్పారు.గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, నూలు–పట్టు మేళవింపుతో గద్వాల చీరలకు ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. గద్వాల పేరుతో పవర్‌లూమ్ చీరలు విక్రయించడాన్ని అరికట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.చేనేత పార్క్ నిర్మాణానికి ఇప్పటికే స్థలం కేటాయించ బడిందని,కార్మికులకు అవసరమైన సదుపాయాలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు.అలంపూర్ ఎమ్మెల్యే విజేయుడు మాట్లాడుతూ,అర్హులైన ప్రతి చేనేత కార్మికుడికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో పుర చైర్‌పర్సన్ జయలక్ష్మి ,కౌన్సిలర్ రామలింగేశ్వర కామ్లే,చేనేత జౌళి శాఖ అధికారులు పద్మ, సుధారాణి,ప్రియాంక,బాలకృష్ణ తదితరులు,ప్రజాప్రతినిధులు,చేనేత సంఘాల ప్రతినిధులు,కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమంతో అద్భుత ప్రగతి: జిల్లెల్ల చిన్నారెడ్డి

– హెల్మెట్ తప్పనిసరి.. రోడ్డు భద్రతపై అప్రమత్తం కావాలి: కలెక్టర్ ఆదర్శ్ సురభి

పెబ్బేరు, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి): ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రెండున్నరేళ్లలో గణనీయమైన అభివృద్ధి సాధించిందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. జిల్లెల్ల చిన్నారెడ్డి అన్నారు. గురువారం



పెబ్బేరు మండల కేంద్రంలోని సహారా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రజలకు చదివి వినిపించారు. అనంతరం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రజల భద్రత కూడా ప్రభుత్వానికి ప్రాధాన్యమని తెలిపారు. అందులో భాగంగానే 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి రోడ్డు నియమాలు పాటించాలని సూచించారు. రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని, సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలని సూచించారు. పామాయిల్‌కు మంచి డిమాండ్ ఉందని రైతులు సాగుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పెబ్బేరు మండలంలో 4138 మంది రైతులకు రూ.35.08 కోట్ల రుణమాఫీ, 11,459 మంది రైతులకు రూ.14.52 కోట్ల రైతు భరోసా అందించినట్లు తెలిపారు. అలాగే కొత్తగా 4,398 రేషన్ కార్డులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ పనితీరును ప్రజలకు తెలియజేయడమే కాకుండా, వారి అవసరాలను గుర్తించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. త్వరలో విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం అమలు చేయనున్నట్లు తెలిపారు. మండలంలో 364 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు, 6,737 మహిళలకు చీరల పంపిణీ, 1,144 స్వయం సహాయక సంఘాలకు రూ.1.81 కోట్ల వడ్డీలేని రుణాలు అందించినట్లు చెప్పారు. గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని వెల్లడించారు. రోడ్డు ప్రమాదాల్లో ఈ ఏడాది 26 మంది మరణించారని గుర్తుచేస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. డీఎస్పీ వెంకటేశ్వర్లు రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో యాదయ్య, డిటిఓ మానస, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్‌పర్సన్ సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

## రబీ వరి కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలి: కలెక్టర్ ఆదర్శ్ సురభి

– 3.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అంచనా – కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు సిద్ధంగా ఉంచాలని ఆదేశాలు

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి): రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వెంటనే ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్‌తో కలిసి తన చాంబర్లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రబీ సీజన్‌కు సంబంధించిన వరి పంటలు కోతల దశకు చేరుకున్నాయని, రైతులు పంట కోసిన వెంటనే కొనుగోలు జరిగేలా కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలని సూచించారు. ఈ సీజన్‌లో సుమారు 3.70 లక్షల మెట్రిక్



టన్నుల ధాన్యం రానుందని అంచనా వేశారు. ముందుగా కోతకు వచ్చే మండలాల్లో ఐకెపి, పిఎసిఎస్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో బరువు యంత్రాలు, తేమ కొలిచే పరికరాలు, గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. రైతులకు తాగునీరు, నీడ వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యానికి వేర్వేరు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కేంద్రాల నిర్వాహకులకు అవసరమైన శిక్షణ వెంటనే పూర్తి చేయాలని, కొనుగోళ్ల ప్రారంభంతో ట్యాబ్ ఎంట్రీలు వేగంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఎలాంటి అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధాన్యం నిల్వ కోసం గోదాములను సిద్ధం చేయాలని మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు. మిల్లర్లకు ధాన్యం కేటాయింపులు బ్యాంకు గ్యారంటీలు సమర్పించిన వారికి మాత్రమే ఇవ్వాలని స్పష్టం చేశారు. సమావేశంలో డిఆర్డిఓ ఉమాదేవి, డీసీఎస్ఓ కాశీ విశ్వనాథ్, డీసీఓ రాణి తదితరులు పాల్గొన్నారు.

## అధునాతన నెట్‌వర్క్ భద్రతలో డాక్టరేట్ సాధించిన పరిశోధకుడు



**హసన్‌పర్తి, ఏప్రిల్ 16, (ప్రజాజ్యోతి) :** వరంగల్‌లోని ఎస్ఆర్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం)కు చెందిన పార్ట్‌టైమ్ రీసెర్చ్ స్కాలర్ డా. దండుగుడుం మహేష్ డాక్టరేట్‌ను విజయవంతంగా సాధించారు. ప్రజల సమక్షంలో నిర్వహించిన మౌఖిక పరీక్షను విజయవంతంగా పూర్తి చేసి తన పరిశోధనను సమర్పించారు. జూలై 2021లో ప్రవేశం పొందిన ఆయన, నెట్‌వర్క్ భద్రత రంగంలో "సాఫ్ట్‌వేర్ ఆధారిత నెట్‌వర్క్ వ్యవస్థల్లో దాడులను గుర్తించి నియంత్రించేందుకు లోతైన అభ్యాస విధానాలు" అనే అంశంపై పరిశోధన చేపట్టారు. ఆధునిక సైబర్ భద్రతా సవాళ్లను ఎదుర్కొనే దిశగా ఈ పరిశోధన సాగింది. ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్ ఆధారిత నెట్‌వర్క్ వ్యవస్థల్లో జరుగుతున్న దాడులను ముందుగానే గుర్తించి నివారించేందుకు లోతైన అభ్యాసంపై ఆధారపడిన సమర్థవంతమైన పద్ధతులను అభివృద్ధి చేయడం ఇందులో ప్రధానంగా నిలిచింది. ఈ పరిశోధనను డా. తల్లపల్లి సంపత్ కుమార్ మార్గదర్శకత్వంలో పూర్తి చేసిన డా.మహేష్, తనకు సహకరించిన అధ్యాపకులు, సహచరులు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. నెట్‌వర్క్ భద్రత, కృత్రిమ మేధస్సు రంగాల్లో ఈ పరిశోధనకు విశేష ప్రాధాన్యం ఉందని, భవిష్యత్ సైబర్ రక్షణ వ్యవస్థలకు ఇది ఉపయోగపడనుందని నిపుణులు అభిప్రాయపడ్డారు.

## బాధిత కుటుంబనికి అండగా.. ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంకొండాపురం'గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బానోత్ కాశిరామ్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా గురువారం వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్ మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, చందు రామ్, సంకినేని ఎల్లస్వామి, స్థానిక నాయకులు అయిన తెరల యాకయ్య, శ్రీనివాస్, సదానందం గౌడ్, చకిలేల రామన్న, కన్నెబోయిన సంపత్, కేతం ఎల్లయ్య, కొండేటి లక్ష్మయ్య గ్రామ సోషల్ మీడియా కన్వీనర్ ఎండీ రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశం





**వర్ధన్నపేట ఏప్రిల్ 16, ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, దమ్మన్నపేట గ్రామంలో గురువారం ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల స్థాయి సమావేశం (మండల సభ) ఘనంగా నిర్వహించబడింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం "ప్రజల వద్దకే ప్రజాప్రభుత్వం" అనే ట్యాగ్‌లైన్‌తో రెండు సంవత్సరాల ప్రజాపాలనను ప్రజలకు వివరించడంతో పాటు పాలనను ప్రజల దరిదాపుల్లోకి తీసుకువెళ్లేందుకు, ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈ సమావేశం జరిగింది. దమ్మన్నపేట గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా పరిషత్ సీఈఓ మరియు మండల సభ స్పెషల్ ఆఫీసర్ జి.రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సమగ్రంగా తెలియజేయడం, ప్రజల సూచనలు స్వీకరించడం ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ సమావేశంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు మల్లికార్జున స్వామి దేవస్థాన చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, మండల ప్రత్యేక అధికారి రమేష్, ఎంపీడీవో జి. వెంకటరమణ, తహసీల్దార్ వి. విజయ్ సాగర్, ఎస్ఐ ఎన్. సాయి బాబు పాల్గొన్నారు. అలాగే మండల సమాఖ్య అధ్యక్షురాలు, స్థానిక సర్పంచ్, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, గ్రామ స్థాయి అధికారులు, మహిళా సంఘ సభ్యులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు ప్రభుత్వ పథకాల అమలు, గ్రామాభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల సమస్యల పరిష్కారం వంటి అంశాలపై చర్చించి, ప్రజల నుంచి అభిప్రాయాలు, సూచనలు స్వీకరించారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న అడిషనల్ డీజీ చారు సిన్హా - ప్రత్యేక పూజలు



**వరంగల్, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి) :** వరంగల్ నగరంలోని ప్రసిద్ధ భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ జనరల్ (ఏడిజిపి) చారు సిన్హా గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమెతో పాటు ఏసీపీ శుభం ప్రకాష్, అడిషనల్ ఎస్పీ మనిషా తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న అధికారులు ముందుగా వల్లభ గణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక అర్చనలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు అమ్మవారి వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి రాష్ట్ర ప్రజల శాంతి, సౌభాగ్యం, శ్రేయస్సు కోసం మొక్కులు పెట్టారు. పూజల అనంతరం ఆలయ అర్చకులు టక్కరు సత్యమయ్య, ధర్మకర్త నుపునూరి వీరన్న వారు అధికారులను ఆశీర్వదించి అమ్మవారి శేష వస్త్రం, తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయ సంప్రదాయాల గురించి, పూజా విధానాల గురించి కూడా వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా నిర్వహించగా, భక్తుల సందడి మధ్య అధికారులు ప్రశాంతంగా దర్శనం పూర్తి చేసుకున్నారు.

## కిట్స్ క్యాంపస్‌లో స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ ముగింపు వేడుక





**హసన్ పర్తి,ఏప్రిల్-16(ప్రజాజ్యోతి) :** వరంగల్‌లోని కాకతీయ సాంకేతిక విద్యా సంస్థ ప్రాంగణంలో విద్యార్థి కార్యకలాపాల కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షిక ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. 2025-2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఈ కార్యక్రమాన్ని సంస్థ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి విజయవంతమైందని తెలిపారు. విద్యార్థుల్లో శీలం, దృక్పథం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో ఈ కేంద్రం కీలక పాత్ర పోషిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యకలాపాల ద్వారా విద్యార్థులు సాంకేతికంగా నైపుణ్యం సాధించడంతో పాటు నైతిక విలువలు, భావోద్వేగ సమతుల్యతను కూడా అభివృద్ధి చేసుకుంటున్నారని వివరించారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి.నారాయణరెడ్డి, అదనపు కార్యదర్శి వి.సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి తదితరులు విద్యార్థుల సర్వతోముఖాభి వృద్ధి కోసం కృషి చేసిన అధ్యాపకులు, విద్యార్థి ప్రతినిధులను అభినందిం చారు. విద్యార్థి వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ కె.శ్రీధర్ మాట్లాడుతూ క్రమశిక్షణ, అంకితభావం, పట్టుదలతో విద్యార్థులు ముందుకు సాగుతున్నా రని తెలిపారు. విద్యార్థుల ఆలోచనా విధానం వినూత్నంగా ఉండటంతో సాంకేతిక, సాంస్కృతిక కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించగలు గుతున్నారని అన్నారు. విద్యార్థి కార్యకలాపాల కేంద్రం పరిధిలో సంగీతం, నృత్యం, సాహిత్యం, క్రీడలు, సేవా కార్యక్రమాలు, సాంకేతిక కార్యకలాపాలు తదితర విభాగాల్లో మొత్తం 74 కార్యక్రమాలు నిర్వహించబడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కె.శ్రీధర్, డా. డి.ప్రభాకర చారి, కెప్టెన్ డా. ఎం.రణధీర్ కుమార్, డా.సి.హెచ్. సతీష్ చంద్ర, డా. పి.ఎస్.ఎస్. మూర్తి, డా.జి.శ్రీనివాస్ రావు, డా.డబ్ల్యూ. గ్రేస్ శాంతి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు. విద్యార్థి ప్రతినిధులుగా ఎన్. సంహిత, పి.శ్రీలస్య, జి.సాయి సుమంత్, కె.సాయి ధనుష్ రెడ్డి, సాయిసత్విక్, తోట సాయిచరణ్, శివ దీపక్, కె.శశికాంత్, నందిని, పి.వైష్ణవి రెడ్డి, శ్రీ తేజ పాక, టి.కార్తీక్, విశాల్ ఆదిత్య తదితరులు హాజరయ్యారు.

## అన్నారం డౌన్ స్ట్రీమ్ క్వారీలో వసూళ్ల పర్వం







- ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న క్వారీ యజమాన్యం
- టీజీఎండిసి అధికారుల సాక్షిగా వసూలు

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం లోని అన్నారం గ్రామంలో నడుస్తున్న అన్నారం డౌన్ స్ట్రీమ్ క్వారీలో అడుగడుగునా వసూళ్ల పర్వం కొనసాగుతూనే ఉంది లోడింగ్ ఛార్జ్ పేరుతో 1200 నుండి 1500 వరకు వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు అదే విధంగా కంటా మరియు మిషన్ చార్జీ పేరున 500 వరకు నిలువు దోపిడీ చేస్తున్నా టీజీఎండిసి అధికారులు ఉండి ఉన్నట్లుగానే వ్యవహరించడం సరి పార్టీగా మారింది. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి తమ ఇష్ట రాజ్యాంగ క్వారీ యజమాన్యం వ్యవహార శైలిని కనీసం సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయకపోవడం పట్ల తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. క్వారీ యజమానులు మాత్రం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా యజమాన్యం రూల్స్ ని పాటించే విధంగా అన్నారం డోన్ స్ట్రీమ్ వద్ద అమలు చేస్తూ ముందుకు సాగుతున్నారని గతంలో కూడా దీనిపై పలు వార్త కథనాలు వచ్చినప్పటికీ అధికారులు చూస్తూ ఉండడం సరి పాటిగ మారిందని ఇప్పటికైనా ఉన్నత అధికారులు వీటిపై విచారణ చేసి చర్యలు తీసుకోవలసిన బాధ్యత ఉందని మండల వాసులు వాపోతున్నారు.

## నెక్కొండలో అట్టహాసంగా 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'

**- 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి సమీక్ష - భారీగా తరలివచ్చిన అధికారులు, ప్రజా ప్రతినిధులు**



**నెక్కొండ, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలో భారీ బహిరంగ సభ, సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు వివిధ విభాగాల సిబ్బంది భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరుపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమానికి నోడల్ ఆఫీసర్‌గా వ్యవహరించిన నరసింహమూర్తి, మండల ప్రత్యేక అధికారి మరియు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె. అనురాధ హాజరై దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకుని, ప్రగతి ప్రణాళికలో భాగంగా వాటిని పరిష్కరించడమే లక్ష్యంగా ఈ 99 రోజుల ప్రణాళిక సాగుతుందని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా వ్యవసాయం, మహిళా శిశు సంక్షేమం, శాంతిభద్రతల విషయంలో రాజీ పడకుండా పని చేయాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, తాసిల్దార్ రాజ్ కుమార్, ఎంపీడీవో జి. దయాకర్, సబ్ ఇన్స్పెక్టర్ మహేందర్ పాల్గొని ప్రసంగించారు. నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు రజిత, ఐసీడీఎస్ సీడీపీవో మధురిమ, అధికారి తన్వీర్ తమ శాఖల వారీగా చేపడుతున్న పురోగతిని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, మహిళా సమాఖ్య సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బందితో పాటు పుర ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ఈ ప్రగతి ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని, ప్రతి అధికారి జవాబుదారీతనంతో పనిచేయాలని ఈ సందర్భంగా తీర్మానించారు. గ్రామాల వారీగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి ఈ వేదిక ఒక మార్గదర్శిగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

## ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి
- చైర్మన్ పాలకుర్తి సారంగపాణి



**వర్ధన్నపేట ఏప్రిల్ 16, ప్రజాజ్యోతి :** పట్టణ మున్సిపల్ కార్యాలయంలో గురువారం ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటికి తక్షణ పరిష్కారం అందించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. పట్టణ అభివృద్ధికి సంబంధించిన పనులను వేగవంతం చేయాలని, ముఖ్యంగా శానిటేషన్, తాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజల భాగస్వామ్యంతోనే పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుందని, అందరూ ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అడిషనల్ డీఆర్డీఓ రేణుక దేవి, మున్సిపల్ కమిషనర్ ఇమ్మడి సుధీర్ కుమార్, వార్డు కౌన్సిలర్లు బెజ్జం పాపరావు, బానోతు జ్యోతి, గుజ్జ వీర రాఘవ రావు, మాలోతు దేవేందర్, తుమ్మల అరుణ, తిరుపెల్లి వాణి, రిసోర్స్ పర్సన్, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, మహిళా సంఘం సభ్యులు మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## జస్టిస్ మంత్రి రామకృష్ణ సునీతను కలిసిన జిల్లా కలెక్టర్



**హనుమకొండ, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జస్టిస్ మంత్రి రామకృష్ణ సునీతను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. అదాలత్ వద్ద ఉన్న కోర్టు సముదాయంలోని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కార్యాలయంలో జస్టిస్ మంత్రి రామకృష్ణ సునీతను జిల్లా కలెక్టర్ మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## ఇ.వి. సతీష్ రావు కుటుంబాన్ని పరామర్శించిన చల్లా



**హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16, (ప్రజా జ్యోతి) :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ ఈసీ మెంబర్ ఇ.వి. శ్రీనివాస్ సహోదరుడు ఇ.వి.సతీష్‌రావు ఇటీవల మృతిచెందిన నేపథ్యంలో, వారి కుటుంబ సభ్యులను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నేడు పరామర్శించారు. ఈ సందర్భంగా సతీష్ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి మృతికి గల కారణాలను తెలుసుకుని సంతాపం వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర రావు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర రావు, గురిజపల్లి ప్రకాష్ రావు, జాకిర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బండి రజనీకుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు





**హసన్‌పర్తి, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బండి రజనీకుమార్ జన్మదిన సందర్భంగా రాజకీయ వర్గాల్లో శుభాకాంక్షల సందడి నెలకొంది. ఈ సందర్భంగా ఆయన మర్యాద పూర్వకంగా పలువురు ప్రముఖ నాయకులను కలిసి ఆశీస్సులు పొందారు. మాజీ మంత్రి కేటీఆర్‌ను హైదరాబాద్‌లో కలిసి శుభాకాంక్షలు స్వీకరించిన రజనీకుమార్, పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి కొనసాగిస్తానని తెలిపారు. మరో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును కలిసి ఆశీర్వాదాలు పొందారు. అదేవిధంగా మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, దాస్యం వినయ్ భాస్కర్‌లను కూడా కలిసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు రజనీకుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయన భవిష్యత్తులో మరింత రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొని రజనీకుమార్‌కు అభినందనలు తెలిపారు. మండలంలో పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకులంలో ఇంటర్ ప్రవేశాలకు ఎంట్రన్స్

### ప్రిన్సిపాల్ సరిత

**రాయపర్తి, ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర ప్రవేశ పరీక్షకు దరఖాస్తులను ఆసక్తి గల విద్యార్థులు చేసుకోవాలని రాయపర్తి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ ఎస్ సరిత ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి పూర్తయిన విద్యార్థులు సాంఘిక సంక్షేమ గురుకులంలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు ఈనెల 25 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సర రెగ్యులర్, ఒకేషనల్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మే 15వ తేదీ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం ఉన్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పదవ తరగతి పూర్తి చేసిన బాలికలు ఉపయోగించుకోవాలని కోరారు.

ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## ఇంటర్మీడియట్ ఫలితాలలో శ్రీ గాయత్రి బాలికల కళాశాల విద్యార్థుల విజయ దుందుభి

భువనగిరి,ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి)

బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్,ప్రకటించిన ఫలితాలలో శ్రీ గాయత్రీ బాలికల,కళాశాల విద్యార్థులు జిల్లా,స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించారని కళాశాల,కరెస్పాండెంట్ సింగన బోయిన మల్లేశం తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన మా విద్యార్థులు ద్వితీయ







సంవత్సర విద్యార్థులు యూ,భావన ఎంపీసీ,981/1000.జి,జ్యోతిర్మయి ఎంపీసీ,974/1000 బి,ప్రణతి బైపీసీ,986/1000. కే,చందన బైపీసీ,967/1000. డి,ప్రసన్న సి ఈ సి 930/1000కే,కీర్తన 918 /1000,ప్రథమ సంవత్సర విద్యార్థులు,ఏ,ఉదయశ్రీ ఎంపీసీ,427/4700ఎం, నిహారిక,బైపీసీ,426/440జి, శ్రద్ధ,సి,ఈ సి,455/500అలాగే ద్వితీయ సంవత్స రంలో,900 మార్కులకు పైగా,15 మంది విద్యార్థులు ప్రథమ సంవత్స రంలో400 మార్కు లకు పైగా15,మంది విద్యార్థు లు ఫలితాలు సాధించి 86% ఉత్తీర్ణత సాధించినట్లు తెలియజేస్తూ అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల నుమోమెంటో తో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సత్యనారాయణ,పట్టాభి రమేష్,శ్రావణి తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## ఆటోలలో పరిమితికి మించి ప్రజలను తరలించొద్దు

కాలం చెల్లిన వాహనాలు నడపకూడదు
వాహనాలు నడిపే వారు భద్రత ప్రమాణాలు పాటించాలి
ఎస్పీ అక్షంక్ష్ యాదవ్

భువనగిరి,ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి)

అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా భువనగిరి,పట్టణం లోని బస్టాండ్ లో ఆటో డ్రైవర్లు స్కూల్,బస్సు డ్రైవర్లు మరియు హెవీ వెహికల్ డ్రైవర్ కు కంటి పరీక్షల క్యాంపు ను చావా ఫౌండేషన్, పర్ఫెక్ట్ ఐ విజన్ హాస్పిటల్





వారి,సహకారంతో నిర్వహిం చడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా జిల్లా ఎస్పీ, అక్షాంష్ యాదవ్,మున్సిపల్ చైర్మన్,తంగళ్ళపల్లి శ్రీవాణి మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల,సాయి కృష్ణ,డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ అధికారి బి.రవీందర్ డిఎస్పీ భువనగిరి,ప్రభాకర్ రెడ్డి డిఎస్పీ,ట్రాఫిక్ భువనగిరి జిల్లా,ఎం రమేష్,ఇన్స్పెక్టర్ భువనగిరి టౌన్,మధు సూదన్,ఇన్స్పెక్టర్ ట్రాఫిక్ ఇతర అధికారులు పాల్గొన్నారు.ఈ కార్య క్రమంలో ఎస్పీ మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ విధిగా ఆరు నెలలకు,ఒకసారి కంటి చూపుకు సంబంధించిన పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు.తదనంతరం డ్రైవర్లకు, కంటి పరీక్షలు నిర్వహించి కొద్ది మందికి ఉచిత కంటి అద్దాలను పంపిణీ చేయడం జరిగింది.

## ఘనంగా శ్రీ పార్వతి పరమేశ్వరుల కళ్యాణం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి):

మాస శివరాత్రిని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషి మాత దేవాలయంలో గురువారం శ్రీ పార్వతి పరమేశ్వరుల కళ్యాణాన్ని దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ



ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్వతి, గంగాదేవి శివుడు , చండీశ్వరుడు ఉత్సవ విగ్రహాలకు నూతన వస్త్రములు అలంకరించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంపై శాస్త్రోక్తంగా కళ్యాణ తంతు నిర్వహించారు. అంతకుముందు మూలవిరాట్ శ్రీ సత్య సాంబశివ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.భక్తులు స్వామివారి కళ్యాణాన్ని ఆసాంతం తిలకించారు. ఈ సందర్భంగా దేవాలయ అధ్యక్షులు బ్రాహ్మణపల్లి మురళీధర్ మాట్లాడుతూ 2026 ఆంగ్ల సంవత్సరము నుండి ప్రతినెలా మాస శివరాత్రి రోజున ఉదయం 10 గంటలకు శ్రీ



పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెళ్ళికాని యువతీ యువకులు ఈ కళ్యాణంలో పాల్గొన్నట్లయితే శీఘ్రముగా కళ్యాణము జరిగి ఒక ఇంటి వారు అవుతారని తెలిపారు. కళ్యాణ అనంతరం భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ గౌరవ అధ్యక్షులు నూక వెంకటేశం గుప్త ప్రధాన కార్యదర్శి పబ్బ ప్రకాశరావు కోశాధికారి కొత్త మల్లికార్జున్, ఉపాధ్యక్షులు బేలిదే అశోక్, సహాయ కార్యదర్శిలు దేవరశెట్టి సోమయ్య, యామా వెంకటేశ్వర్లు, కక్కిరేణీ పద్మ, అశోక లక్ష్మి ,మోదుగు లక్ష్మారెడ్డి, తెడ్ల పల్లవి, యామా వీరలక్ష్మి,కుక్కడపు కృష్ణమూర్తి, వరలక్ష్మి , కనకరత్నం,దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**అసిస్టెంట్ కమాండెంట్ విజయభాస్కర్ రావు**

**ఎస్పీఎఫ్ సిబ్బందికి ఆర్థిక అవగాహన సదస్సు**

**పొదుపు,పెట్టుబడులపై ఎస్బీఐ అధికారుల సూచనలు**

నాగార్జునసాగర్,ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి:

నాగార్జునసాగర్ ఎస్పీఎఫ్ సిబ్బందికి ఆర్థిక అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి పన ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా నాగార్జునసాగర్ తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ ఆదేశాల మేరకు,జోన్ డీఐజీ సూచనలతో నాగార్జునసాగర్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో



జలవిద్యుత్ కేంద్రంలో ఆర్థిక వర్క్‌షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసిస్టెంట్ కమాండెంట్ విజయభాస్కర్ రావు,ఎస్బిఐ మేనేజర్ వెంకట గణేష్ హాజరయ్యారు,ఈ సందర్భంగా అసిస్టెంట్ కమాండెంట్ మాట్లాడుతూ నిరంతరం విధుల్లో నిమగ్నమయ్యే సిబ్బంది తమ భవిష్యత్తు అవసరాల కోసం ఆర్థిక ప్రణాళికలు కలిగి ఉండాలని సూచించారు.ఆర్థిక అవగాహన పెంపొందించడం ద్వారా వారి కుటుంబాలకు భద్రత లభిస్తుందని ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు వారికి ఎంతో దోహదపడ తాయని పేర్కొన్నారు.అలాగే ఇటీవలి కాలంలో పెరుగుతున్న సైబర్ ఆర్థిక నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అనుమానాస్పద,లింకులు,కాల్స్,మెసేజీలకు స్పందించకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు,అనంతరం మేనేజర్ మాట్లాడుతూ భవిష్యత్తు అవసరాల కోసం పొదుపు,పెట్టుబడులపై దృష్టి పెట్టాలని





సూచించారు.వివిధ రకాల సేవింగ్స్ పథకాలు,సురక్షిత పెట్టుబడి మార్గాలపై అవగాహన కలిగి ఉండడం అవసరం బ్యాంకింగ్ సేవలను సురక్షితంగా వినియోగించుకోవాలని సూచించారు.ఈ వర్క్‌షాప్‌లో నాగార్జునసాగర్ డ్యామ్ స్పెషల్ ప్రొడక్షన్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు,జెన్కో ఇన్స్పెక్టర్ ప్రతాప్ నాయుడు,ఎస్సైలు రఘుబాబు, వెంకటేశ్వర్లు,ఏ ఎస్ఐలు పుల్లయ్య మహమ్మద్,నాగార్జునసాగర్ డ్యామ్ జెన్కో విభాగాలకు చెందిన సుమారు 45 మంది సిబ్బంది స్టేట్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ జి.నాగమల్లేశం,తదితరు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలి

అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ భాస్కరరావు

సమావేశానికి హాజరైన వివిధ ప్రభుత్వ అధికారులు

ఆలేరు మండలంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమీక్ష సమావేశం

ఆలేరు ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి) :

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆలేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల ప్రత్యేక అధికారి పి



వెంకట రమణారెడ్డి అధ్యక్షత వహించగా, యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) భాస్కర రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో మండల పరిధిలో అమలవుతున్న వివిధ ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై విభాగాల వారీగా సమగ్రంగా సమీక్షించారు. ముఖ్యంగా రెవిన్యూ, విద్యాశాఖ, వ్యవసాయ శాఖ, పంచాయతీ రాజ్, విద్యుత్ శాఖ, పోలీస్ శాఖలతో పాటు ఇందిరమ్మ ఇల్లు, ఇందిరా కాంతి పథకం, చేయూత పింఛన్ల అమలు స్థితిగతులను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భాస్కర రావు మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్ధిదారులకు సమయానికి చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. గ్రామ స్థాయిలో సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో పారదర్శకత పాటిస్తూ లక్ష్యాలను నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తమ గ్రామాల్లో ప్రగతి ప్రణాళిక అమలుపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని, ప్రజల సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆలేరు ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, తహసిల్దార్ వై ఆంజనేయులు,



జిల్లా వైద్యాధికారి డాక్టర్ మనోహర్, యాదాద్రి, మండల పంచాయతీ అధికారి అనురాధ దేవి, పర్యవేక్షకులు కె హరిత దేవి తదితర అధికారులు పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు కూడా హాజరై తమ తమ గ్రామాల పురోగతి నివేదికలను సమర్పించారు.

సమావేశం అనంతరం అధికారులు పరస్పర సమన్వయంతో పని చేసి ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ జిల్లా అధికారి వెంకటరామిరెడ్డి, ఆలేరు ఎస్ హెచ్ ఓ యాలాద్రి, తాసిల్దారు ఆంజనేయులు, ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, డిఎంహెచ్వో మనోహర్, ఈజీఎస్ టెక్నికల్ ఇంజనీరింగ్ రామచంద్రయ్య చారి, ఏపిఎం సత్యనారాయణ, మండల ఏవో శ్రీనివాస్, మండల పశువైద్యాధికారి చైతన్య, పంచాయతీరాజ్ ఏఈ నవ్య, మిషన్ భగీరథ ఏఈ సుప్రియ, పలు గ్రామాల సర్పంచులు ,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## ధాన్యాన్ని దళారులకు అమ్మకూడదు

జిల్లా డిఆర్డిఓ నాగిరెడ్డి

ఆలేరు ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):

ఆరుకాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోకూడదని జిల్లా డిఆర్డిఓ నాగిరెడ్డి అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని షారాజీపేట గ్రామంలో వడ్ల కొనుగోలు






కేంద్రం ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు సెంటర్ దగ్గర మంచినీళ్లు రైతులకు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. గన్ని బ్యాగుల కొరత ఉండకూడదన్నారు. ధాన్యం ఆరబెట్టి కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంతి మధు, ఏఎంసీ డైరెక్టర్ కిష్టయ్య , ఏపీఎం సత్యనారాయణ, సీసీ సరస్వతి, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, టెక్నికల్ అసిస్టెంట్ చారి,మహిళా సంఘం మండల అధ్యక్షురాలు మమత, ఉప సర్పంచ్ శ్రీధర్, వార్డు సభ్యులు నాగరాజు, శ్రీను, నరేష్, బాలరాజు, సీసీ ఆనంద్, ఏఈఓ భార్గవి, గ్రామ శాఖ అధ్యక్షులు చిల్కు నాగరాజు, రమ, శ్రీలత, రామ్ నర్సయ్య, అంజయ్య, సరిత, భాగ్య, సాఫియా, రాణి ,శైలజ తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్(సి బి ఎస్ ఈ) ఫలితాలలో శ్రీ స్వామి నారాయణ గురుకుల్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

చివ్వెంల ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి):

బుధవారం ప్రకటించిన టెన్త్ పరిక్ష ఫలితాలలో శ్రీ స్వామి నారాయణ గురుకుల్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు ఆర్.ప్రభాత్ 500 మార్కులకు గాను 479 మార్కులు సాదించారని,కే.జస్వంత్ 473, పి.డక్షవీర్ రావు 471




మార్కులు సాధించారని మంత్ర స్వరూప దాస్ స్వామీజీ ,ప్రిన్సిపల్ శ్రీనివాస్ ఆనంద్, డైరెక్టర్ హార్దిక్ బాయ్ తెలిపారు.98 మంది విద్యార్థులు100 శాతం ఉత్తీర్ణత సాధించడం గర్వకారణం.88 మంది 70% కు పైగా మార్కులు రాగా 53 మంది 80% పైగా సాదించారని వారు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాస్ ఆనంద్ మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఇలాంటి మెరుగైన ఫలితాలను కొనసాగిస్తూ మరింత ఉత్తమ ప్రతిభను సాధించే దిశగా కృషి చేస్తామన్నారు.ఈ ఫలితాలతో పాఠశాల జిల్లా స్థాయిలో డిస్టింక్షన్ మార్కులతో ప్రథమ స్థానం సాధించింది.ఇంతటి అద్భుతమైన విజయం సాధించిన విద్యార్థులకు,తల్లిదండ్రులకు,అద్యాపకులకు ధన్యవాదములు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నాంపల్లి,ఏప్రిల్,16(ప్రజా జ్యోతి):

మండలంలోని నేరళ్లపల్లి గ్రామానికి చెందిన షేక్ గోరిబి అనారోగ్యం కారణంగా మరణించడం జరిగినది. విషయం తెలుసుకున్న మండల మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ గఫ్ఫార్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,



మనోధైర్యం కల్పించారు. అనంతరం రూ.10,000/- ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల రమేష్, గొర్ల అంజయ్య , దేవలయ కమిటి చైర్మన్ ఎడ్ల శ్రీరాములు, వైస్ చైర్మన్ మాద రమేష్ దేవాలయ కమిటీ సభ్యులు దాసరి చంద్రయ్య, రాచకొండ జంగయ్య, ఆక యాదయ్య మరియు వార్డు సభ్యులు, మేకల రాజు, మాద వెంకటేష్, కామల్ల బాబు,ఆక నరసింహ,షేక్ జానీ,షేక్ హుస్సేన్, పల్లే క్షేత్రయ్య, కొండలు, చాంద్ పాషా, హుస్సేన్, నక్కనవోని కొండలు, పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు ఆరోగ్య భరోసా : జిల్లా డిఎంహెచ్వో మనోహర్

ఆలేరు ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి:

చేనేత అనగా చేతి మొగ్గాల ద్వారా పట్టు ద్వారాలతో వస్త్రాలను వేసే వృత్తి అని ఈరుత్రి సాంస్కృతిగా వారసత్వంగా కొనసాగిస్తున్న చేనేత కార్మికులకు ఆరోగ్య భరోసా కల్పించాలని లక్ష్యంతో కార్యక్రమం చేశామని జిల్లా డిఎంహెచ్వో మనోహర్ అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో గౌడ సంఘం భవనంలో ఆరోగ్య భరోసా కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ చేనేత కార్మికులకు ఆరోగ్య



పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సలు మరియు ల్యాబ్ పరీక్షలు అందించడం జరిగిందా నారు చేనేత కార్మికులకు హెల్త్ కార్డులు పంపిణీ చేయబడగా అవసరమైన ఔషధాలు అందించబడినవని ప్రతి కార్మికుడి పూర్తి వైద్య వివరాలు హెల్త్ కార్డులో నమోదు చేయబడినవి అన్నారు. చేనేత కార్మికులు వృత్తిపరంగా అనేక శారీరక సమస్యలు వస్తాయని వీరి కోసం మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు అవకాశాన్ని వినియోగించుకొని చికిత్స చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదరపు కలెక్టర్ భాస్కర్ రావు, మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్, డిఆర్డిఓ నాగిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆంజనేయులు, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సారాజిపేట మెడికల్ ఆఫీసర్ హైమావతి, కౌన్సిలర్లు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గంగారాం తాండ గ్రామపంచాయతీ
# పరిధిలో కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ఇంగల్వాయి. ( ప్రజా జ్యోతి న్యూస్ ) ఏప్రిల్. 16** ఇందల్వాయి మండలంలోని గంగారాం తండా గ్రామపంచాయతీ పరిధిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ సంగీత దిలీప్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గంగారం తండా సర్పంచ్ మాజీ చైర్మన్ గోపి సెక్రెటరీ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంగీత దిలీప్ మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధరలు అందించేందుకు ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం ఏ గ్రేడ్ వరికి క్వింటాల్‌కు రూ. 2389, బి గ్రేడ్ వరికి రూ. 2369 చెల్లిస్తూ కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తగా ఉండాలని, తమ శ్రమతో పండించిన పంటను నేరుగా కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుని లాభపడాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ చైర్మన్ గోపి సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ధూమ స్థానిక రైతులు, పూజారి అంబర్ సింగ్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక
# నిర్వహించిన స్పెషల్ ఆఫీసర్ వీరాస్వామి





**ఇందల్వాయి (ప్రజాజ్యోతి) ఏప్రిల్.16** ఇందల్వాయి మండల కార్యాలయంలో ప్రజా పాలన 99 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండలంలోని ప్రతి గ్రామానికి చెందిన సర్పంచులు వార్డు సభ్యులు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్ శాఖ ప్రతినిధులు ఎస్సై సందీప్ మాట్లాడుతూ. ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమని హెచ్చరించారు అలాగే చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వడం చట్టరీస్తే నేరమని స్పష్టంగా తెలియజేశా రు. అనంతరం మిషన్ భగీరథ అధికారులు ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పేద నిరుపేదల కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో అనంతరావు సూచించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు ఆసరా పింఛన్లు సన్నం బియ్యం మొదలగు ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఇందిరమ్మ వెళ్ళు ప్రతి ఒక్కరు పట్టించుకోవాలని ప్రతి ఊర్లో గుడిసె లేని ఊరు గా ఉండాలని అనంత రావు అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న స్పెషల్ ఆఫీసర్ ఎమ్మార్వో బాలయ్య అధికారులు సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏఐకేఎస్ జిల్లా 4వ
# మహాసభలను జయప్రదం చేయండి
### – తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్ సింగ్



**నవీపేట్:(ప్రజాజ్యోతి) ఏప్రిల్.16** తెలంగాణ రైతు సంఘం నవీపేట్:నిజామాబాద్ జిల్లా నాలుగవ మహాసభలు జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో 17 ఏప్రిల్ 2026 శుక్రవారం రోజున జరుగుతున్నాయి. ఇట్టి మహాసభలకు రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడు శోభన్ హాజరవుతున్న నేపథ్యంలో మండల వ్యాప్తంగా గల పార్టీ నాయకులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని రైతు సంఘ నాయకులు పిలుపునిచ్చారు. గత మూడు సంవత్సరాల కార్యక్రమాలపై కార్యదర్శి నివేదిక పై చర్చ జరిపి భవిష్యత్ కార్యక్రమాలను తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతాంగానికి వ్యతిరేక విధానాలను ఈ మధ్యకాలంలో తీవ్రత ఎక్కువైందని ఆవేదన వ్యక్తం చేశారు దాంట్లో భాగంగానే విత్తన సవరణ బిల్లు విద్యుత్ సవరణ బిల్లు రైతాంగానికి ఉపయోగపడే మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకాన్ని విబిజి రాంజీ అనే పేరుతో చట్టబద్ధమైన చట్టాలను నీరుగారిస్తున్నారని వీటి పై భవిష్యత్తులో రైతాంగాన్ని సమీకరించి ఆందోళన కార్యక్రమాలను రూపొందించడానికి ఈ మహాసభ ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. మండల అధ్యక్షులు ఈడ కొట్టి చిన్న ఓడ్డెన్న మాట్లాడుతూ ఈ మహాసభలో ప్రతినిధుల మహాసభగా జరుపుతున్నామని ఈ మహాసభ ప్రాంగణానికి పరుచూరి కుటుంబరావు నగర్ (జ×ఖ) జిల్లా ఆఫీసు మీటింగ్ హాల్ నాందేవ్ వాడలో ఉంటుంది. కావున మండలంలోని ప్రతినిధులుగా ఎన్నుకోబడిన వారందరూ ఈ మహాసభకు హాజరై జయప్రదం చేయగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల సలహాదారు గూడూరు కిషన్ నవీపేట గ్రామ అధ్యక్షులు బందెల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## సాటాపూర్ పంచాయతీలో
# సర్పంచ్ కార్యదర్శి నిధులు గందరగోళం



**ప్రజా జ్యోతి బోధన్ ఏప్రిల్. 16.** నిజామాబాద్ జిల్లా మండలంలోని చాటాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ విధులు దుర్వినియోగంపై తీవ్ర ఆరోపణలు వెలువడ్డాయి ఉప సర్పంచ్ అనుమతి లేకుండా సర్పంచ్ మరియు గ్రామ కార్యదర్శి కలిసి నిధులను వినియోగించుకున్నారని ఆరోపిస్తూ రాముని చెందిన యువకులు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగింది. నిబ్బందుల్లో ప్రకారం సర్పంచ్ సంతకం తో పాటు ఉప సర్పంచ్ సంతకం కూడా అవసరం ఉంటుంది అయినప్పటికీ ఆ విధానాన్ని విస్మరించి నిధులను వినియోగించడం చర్చనీయాంశంగా మారింది పూర్తి స్థాయి విచారణ జరిగిన తర్వాత వారిపై కట్టిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు యువకులు కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా షాడపూరి యువకులు లిఖితపూర్వకంగా కలెక్టర్ ఆఫీసులో ఫిర్యాదుచేశారు ఎల్ సమర్పించిన ఆరోపణల ప్రకారం మార్చ్ 31 నుండి 15. ఆర్థిక ఫైనాన్స్ కింద ఓచర్ నంబర్లు ఎక్స్ వి ఎఫ్ సి 2025.26జూ10./పి. 11. ద్వారా 3.36.500. మరియు19.500. మరియు 3.17000. వేల రూపాయలను ఉప సర్పంచ్ లేకుండా చేకుల ద్వారా డ్రా చేసినట్లు తెలిపారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సభలో ఉద్రిక్తతలు
### – ప్రోటోకాల్‌పై సర్పంచుల నిరసన





**బాన్సువాడ ఆర్‌సి, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి)** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బీర్కూర్ ప్రజా పరిషత్ ప్రాంగణంలో నిర్వహించిన సభలో ప్రోటోకాల్ అంశంపై ఉద్రిక్తత నెలకొంది. కార్యక్రమానికి సర్పంచులు, అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు హాజరయ్యారు. సభ ప్రారంభంలో సూపరిండెంట్ భాను ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 99 రోజుల పాలనలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, ఇందిరమ్మ ఇళ్ల అమలు వంటి అంశాలపై వివరించారు. అనంతరం ఎంపీఓ మహబూబ్ ఆధ్వర్యంలో అధికారులతో సమావేశం కొనసాగింది. ఈ సందర్భంగా సర్పంచులను స్టేజిపైకి ఆహ్వానించకపోవడంపై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మండల, గ్రామ పంచాయతీ ప్రజాప్రతినిధులైన తమకు ప్రోటోకాల్ పాటించలేదని ఆరోపిస్తూ సర్పంచులు కింద కూర్చొని నిరసన తెలిపారు. కొంతసేపు సభలో గందరగోళ పరిస్థితి నెలకొంది. తర్వాత సూపరిండెంట్ భాను ప్రకాష్, ఎంపీఓ మహబూబ్ సర్పంచులతో మాట్లాడి వారిని శాంతింపజేశారు. పరిస్థితి సద్దుమణిగిన తర్వాత అధికారులు గ్రామాల్లో 99 రోజులలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఆయా శాఖలలో కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ వాటిని సర్పంచ్ల సహకారంతో పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు .దళితుడిపై వ్యాఖ్యలతో ఉద్రిక్తతఇదే సభలో బరంగి ఏడిగి గ్రామానికి చెందిన కాదేపురం గంగారం గ్రామ సమస్యలపై మాట్లాడుతుండగా, సర్పంచ్ అనిల్ అభ్యంతరకరంగా స్పందించినట్లు ఆరోపణలు వచ్చాయి. "మాట్లాడే హక్కు లేదా?" అంటూ గంగారం ప్రశ్నించడంతో మరోసారి ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనపై అధికారులు, పోలీసులు వెంటనే స్పందించి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. దీంతో సభలోని ఉద్రిక్తతలు తగ్గి కార్యక్రమం కొనసాగింది. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సభలో ప్రోటోకాల్ అంశం, దళితుడిపై వ్యాఖ్యలు కలసి ఉద్రిక్త వాతావరణం నెలకొనగా, అధికారుల జోక్యంతో పరిస్థితి సద్దుమణిగింది.

# ఇండోర్ స్టేడియం పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్
### – ఆశిష్ సంగ్వాన్





**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 16.(ప్రజాజ్యోతి)** జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియం పక్కన నిర్మాణంలో ఉన్న ఇండోర్ స్టేడియం పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, జరుగుతున్న పనుల నాణ్యతను అంచనా వేసి, ప్రాజెక్టును నిర్ణీత గడువులో పూర్తి చేయడానికి అవసరమైన మార్గదర్శకాలను సంబంధిత అధికారులకు అందించారు. అలాగే అక్కడ నిర్వహిస్తున్న కబడ్డీ సమ్మర్ కోచింగ్ క్యాంపును సందర్శించి, విద్యార్థులతో కలిసి కబడ్డీ ఆడి వారిని ప్రోత్సహించారు. ఈ ఇండోర్ స్టేడియంలో 4 షటిల్ బ్యాడ్మింటన్ కోర్టులు, యోగా హాల్, ఇండోర్ గేమ్స్ సదుపాయాలు, జిమ్, రైఫిల్ షూటింగ్, స్క్వాష్ కోర్ట్ వంటి ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. జిల్లాలో యువతకు క్రీడలు, వినోద కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని కలెక్టర్ తెలిపారు. ఇందిరాగాంధీ స్టేడియాన్ని అన్ని రకాల క్రీడా సదుపాయాలతో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఆర్డీవో ఎన్.వై. గిరి, పబ్లిక్ హెల్త్ డీఈ సంతోష్, కాంట్రాక్టర్ ఏజెన్సీ సభ్యుడు వెంకటరమణ, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధాల కంటే రోడ్డు ప్రమాదాలే ప్రమాదకరం
### – బాధ్యతాయుత డ్రైవింగ్‌తోనే నివారణ – అదనపు డీజీపీ సంజయ్ కుమార్ జైన్
### – 4వ రోజు ఘనంగా "అర్రైవ్ అలైవ్" – రోడ్డు భద్రతపై జిల్లావ్యాప్తంగా అవగాహన





**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 16. (ప్రజాజ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా, జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఆధ్వర్యంలో గాంధారిలో నిర్వహించిన "అర్రైవ్ అలైవ్ రోడ్డు సేఫ్టీ ప్రోగ్రాం" లో టీజీఎస్పి బెటాలియన్ల అదనపు డీజీపీ సంజయ్ కుమార్ జైన్, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఏప్రిల్ 13 నుండి 18 వరకు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, రాంగ్ రూట్ డ్రైవింగ్ మరియు సిగ్నల్ ఉల్లంఘనల వల్ల జరుగుతున్న ఘోర ప్రమాదాలను, జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్‌ల వద్ద తీసుకుంటున్న నివారణ చర్యలను ఆయన పిపిటి ద్వారా ప్రజలకు కళ్ళకు కట్టినట్టు వివరించారు. ఈ చర్యల ఫలితంగా 2025లో రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయని వెల్లడించారు. నాలుగో రోజు కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అధికారులు, ప్రజలు హెల్మెట్, సీటు బెల్టులు ధరించి ఇతరులను ప్రోత్సహించారని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి టిజిఎస్పి బిఎన్ఎస్. డిజిపి సంజయ్ కుమార్ జైన్, మాట్లాడుతూ దేశంలో యుద్ధాల వల్ల జరుగుతున్న మరణాల కంటే రోడ్డు ప్రమాదాల కారణంగా సంభవిస్తున్న మరణాలే అత్యంత ఆందోళనకరంగా ఉన్నాయని టిజిఎస్పి బెటాలియన్ల అదనపు డీజీపీ సంజయ్ కుమార్ జైన్, అన్నారు. జిల్లా ఎస్పీ యం . రాజేష్ చంద్ర, ఆధ్వర్యంలో గాంధారిలో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గడిచిన కేవలం ఒకటిన్నర నెల కాలంలోనే దేశవ్యాప్తంగా సుమారు 20 వేల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించడం పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసు శాఖ కఠినమైన ఎన్‌ఫోర్స్‌మెంట్ నిర్వహిస్తున్నప్పటికీ, ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించినప్పుడే రోడ్డు ప్రమాదాలను సంపూర్ణంగా అరికట్టడం సాధ్యమవుతుందని ఆయన పిలుపునిచ్చారు. జిల్లాలో ఎస్పీ అమలు చేస్తున్న ఆపరేషన్ కవాచ్, కిడ్స్ విత్ ఖాఖీ మరియు అరైవ్ అలైవ్ వంటి వినూత్న కార్యక్రమాలను, అలాగే ప్రజల ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన ఐ క్యాంప్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని అదనపు డీజీపీ ప్రారంభించారు. స్వయంగా తానే కంటి పరీక్షలు చేయించుకుని ప్రజలందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ శిబిరంలో మొత్తం 276 మందికి నిపుణులైన వైద్యులచే కంటి పరీక్షలు నిర్వహించగా, అవసరమైన 39 మందికి ఉచితంగా కళ్లజోళ్లు మరియు మందులను పంపిణీ చేశారు. రహదారి భద్రతపై అవగాహనతో పాటు ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. నరసింహ రెడ్డి, ఎల్లారెడ్డి డీఎస్పీ ఎస్. శ్రీనివాస్ రావు, సదాశివనగర్ సిఐ సంతోష్ కుమార్, ఎల్లారెడ్డి సిఐ రాజారెడ్డి, గాంధారి ఎస్ఐలు, ఎంఆర్ఓ, గాంధారి సర్పంచ్ రేణుక సంజీవ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి
# రూ.25 వేలు విరాళం




**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్16(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని జలాల్ పూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రేణుక ఎల్లమ్మ దేవాలయానికి రాష్ట్ర బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి ,బిఆర్ఎస్ నాయకుడు పేరుపల్లి సాయిబాబా రూ.25 వేలు విరాళాన్ని గురువారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయ సహకారాలు అందించిన సాయిబాబాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్నారెడ్డి గ్రామా సర్పంచ్ సాయిలు,జలాల్ పూర్ మాజీ సర్పంచ్ కృష్ణ,బిఆర్ఎస్ నాయకులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అధికారులే
# దళారులు అయితే రైతుల పరిస్థితి ఏంటి?
### – కాసుల కొరకు కక్కుతి పడ్డ సిఈఓ




**బాన్సువాడ ఆర్‌సి, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి)** రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినప్పటికీ, ప్రాక్టికల్‌గా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దళారుల పాలవకుండా రైతులను రక్షించాలన్న ప్రభుత్వ ఉద్దేశం ఆచరణలో మాత్రం పూర్తిగా అమలు కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీర్కూర్ మండల కేంద్రంలోని సొసైటీ పరిధిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో, రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని మాయిశ్చర్ మిషన్ల ద్వారా ఎక్కువ తేమ శాతం చూపిస్తూ తిరస్కరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక రైతు ధాన్యాన్ని అక్కడ 24% తేమగా చూపించగా, అదే ధాన్యాన్ని మరొక రైస్ మిల్లులో అధికారుల సమక్షంలో పరీక్షించగా కేవలం 12.5% మాత్రమే రావడంతో రైతులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ ఘటనతో ఆగ్రహించిన రైతులు, బీర్కూర్ సొసైటీ సీఈఓపై తీవ్రంగా విమర్శలు గుప్పించారు. "చేతులు తడిపితే ఏ ధాన్యమైనా కాటా చేసి లోడింగ్ చేస్తున్నారు, లేదంటే అడ్డుకుంటున్నారు" అంటూ ప్రతి సంవత్సరం ఇదే తంతు కొనసాగుతోందని రైతులు వాపోయారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత సీఈఓను సస్పెండ్ చేయాలని రైతులు డిమాండ్ చేశారు.

# వేగం కాదు..ప్రాణం ముఖ్యం..

– తొగుట ఎస్సై రవికాంత్ రావు – వెంకట్రావుపేట గ్రామంలో రోడ్డు భద్రత వారోత్సవాలు






**తొగుట, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి):** వేగం కన్నా ప్రాణం ముఖ్యమని తొగుట ఎస్ఐ వి.రవికాంత్ రావు హెచ్చరించారు. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా గురువారం వెంకట్రావుపేటలో సర్పంచ్ బండారు పల్లి కవిత స్వామి గౌడ్ సహకారంతో అల్వాల్ రోడ్డులో ప్రమాదకర మలుపుల వద్ద చెట్ల తొలగింపు కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఎస్సై రవికాంత్ రావు మాట్లాడుతూ ఒక్క క్షణం నిర్లక్ష్యం చేయడంతో జీవితాంతం శిక్ష పడే అవకాశం ఉందని, వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాహనదారులు మద్యం తాగి డ్రైవ్ చేస్తే ఆ సమయంలో వాహనాన్ని నడిపితే అది మరణానికి ఆహ్వానంగా భావించాల్సి వస్తుందన్నారు. వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ లేకుండా బయలుదేరితే ఇంటికి చేరే గ్యారంటీ లేదన్నారు. ద్విచక్ర వాహనాల పై ఇద్దరు మాత్రమే ప్రయాణం చేయాలని, త్రిబుల్ రైడింగ్ చేయొద్దని సూచించారు. వాహనదారులకు లైసెన్స్ ఎంతో ముఖ్యమని లైసెన్స్ లేకుండా వాహనం నడపడం చట్టావిరుద్ధమన్నారు. నేటి యువత తమ బైక్ లపై వేగంగా వెళితే స్టైల్ గా భావిస్తున్నారని, కానీ అతి సురక్షితం కాదని, సేఫ్టీ గా వెళ్ళడం మన బాధ్యత భావించాలన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి, వారి కుటుంబ సభ్యులను సురక్షితంగా ఇంటికి చేరేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండారుపల్లి కవిత స్వామిగౌడ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

### ఉపాధి హామీ కూలీలకు

# 150 రోజుల పని కల్పించాలి



**కొండపాక ఏప్రిల్ 16( ప్రజా జ్యోతి):-** ఉపాధి హామీ కూలీలకు పనిచేసే చోటా కనీస వసతులతో పాటు 150 రోజుల పని కల్పించాలని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గజవెల్లి సుదర్శన్ డిమాండ్ చేశారు. కొండపాక మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో గురువారం ఉపాధి హామీ కూలీలతో సమావేశమై మాట్లాడాడు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకంలో కూలీలు ఎదుర్కొంటున్న సమస్యల పైన సుదీర్ఘంగా చర్చించారు. కార్మికులు ప్రధానంగా ఫోటో క్యాప్చర్ వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నాడు. రోజుకు రెండుసార్లు ఫోటో క్యాప్చర్ తీయడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బంది గురవుతున్నారన్నారు. ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని 8 గంటల నుంచి 10 గంటల లోపు పనిని ముగించాలని డిమాండ్ చేశారు. ఎండ తీవ్రత వలన చాలామంది కార్మికులు సృహ కోల్పోయే ప్రమాదం ఉందని, పని ప్రదేశంలో కార్మికులకు ఎటువంటి సౌకర్యాలు లేవని తెలిపారు .కనీసం నీటి సదుపాయం కూడా కల్పించడం లేదని వాపోయారు. దీని మూలంగా కార్మికుల సంఖ్య రోజు క్రమంగా పనికివచ్చే వారి సంఖ్య పూర్తిగా తగ్గిపోతుందన్నారు. లేబర్ కోడ్ రద్దు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, మహాత్మా గాంధీ పేరును తొలగించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, కూలీలకు పూర్తి వేతనం కేంద్ర ప్రభుత్వం మాత్రమే అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి అంజయ్య గౌడ్, కరదపల్లి ప్రవీణ్, యాదంరావు, మల్లేశం ఉపాధి హామీ కార్మికులు తదితరులు ఉన్నారు

# "ప్రణాళిక లేని" ప్రగతి ప్రణాళిక మండల సభ

– అభివృద్ధి అంశాలపై కాకుండా అంకెలపై చర్చ





**సిద్దిపేటఅర్బన్,ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి):** ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం సిద్దిపేట అర్బన్ మండల ప్రజా ప్రతినిధులు అధికారులతో మండలస్పెషల్ ఆఫీసర్ ఏ డి ఏ పద్మ ఆధ్వర్యంలో మండల కార్యాలయంలో ప్రగతి ప్రణాళిక సభను నిర్వహించారు. ఆయా శాఖలకు సంబంధించిన మండల అధికారులు ప్రగతి ప్రణాళిక పై మాట్లాడాల్సిందిగా ఎంపీడీవో, తహసిల్దార్ కోరగా ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు ప్రగతి ప్రణాళికలో అభివృద్ధిపై చర్చించకుండా శాఖలో ఉన్న ఉద్యోగుల సంఖ్య శాఖలో ఉన్న సంస్థల సంఖ్య చెప్పి అభివృద్ధి చర్చను అంకెల చర్చగా మార్చారు. కొంతమంది అధికారులు మాత్రమే ప్రగతి ప్రణాళికను నిర్దిష్టంగా వివరిస్తే మరికొంతమంది కేవలం సంఖ్యలు మాత్రమే చెప్పి కూర్చోవడం కనిపించింది. మరి కొంతమంది అధికారులు సమావేశం జరుగుతున్నంత సేపు ఫోన్లో కాలక్షేపం చేయడం సరదా సంభాషణలు చేయడం కనిపించింది. సీరియస్ గా ప్రగతి ప్రణాళికపై జరగాల్సిన మండల సభ సరదా సంభాషణల మధ్య ముగిసింది. ఎంపీడీవో మార్టిన్ లూథర్, తాసిల్దార్ హరి కిరణ్ లు మాట్లాడుతూ మండలంలో అభివృద్ధి పై అధికారులు అలర్ట్ గా ఉండాలని అన్ని శాఖలకు సంబంధించి ఎప్పటికప్పుడు ప్రజలతో మమేకమై మండల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రజలకు రైతులకు ఇబ్బందులు ఉంటే నేరుగా సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాజ ప్రభాకర్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### ఈనెల 23 నుంచి సంజీవని ఆసుపత్రిలో

# ఉచిత బాల హృదయ పరీక్ష శిబిరం

**కొండపాక ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):-** కొండపాక శివారులో గల శ్రీ సత్య సాయి సంజీవని బాల ఉదయ సంరక్షణ పరిశోధన కేంద్రం లో ఈ నెల 23 నుంచి 25 వరకు ఉచిత పిల్లల గుండె స్క్రీనింగ్ క్యాంపు నిర్వహిస్తున్నట్టు ఆసుపత్రి నిర్వాహకులు తెలిపారు.దఉదయం 9 నుంచి 4 గంటల వరకుశిబిరం జరుగుతుందని తెలిపారు. పుట్టుకతో గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న పిల్లలు ఈ స్క్రీనింగ్ టెస్ట్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఆసుపత్రిలోస్క్రీనింగ్ తో పాటు ఆపరేషన్ పూర్తిగా ఉచితమని తెలిపారు. సంజీవని ఆసుపత్రిలో ఓపెన్ హార్ట్ శస్త్రచికిత్సలు కాథ్ ఇంటర్వెన్షన్స్ ఐసీయూ సంరక్షణ శస్త్రచికిత్స అనంతర సంరక్షణ డయాగ్నస్టిక్స్ తదితర సేవలు అందిస్తామని తెలిపారు. పూర్తి వివరా కోసం మొబైల్ నెంబర్ 8010119000,వాట్సాప్: 7075137733 సంప్రదించవచ్చన్నారు.

# సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం

**దౌల్తాబాద్, ఏప్రిల్ 16: ( ప్రజా జ్యోతి)** సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరమని మాజీ ఉపసర్పంచ్ ప్రభాకర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామానికి చెందిన ముత్తన్నగారి శ్యామల కు 9000 సీఎంఆర్ఎఫ్ చెక్కును మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు అందజేస్తామన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి వరమని అన్నారు. కార్పొరేట్ వైద్యం చేయించుకున్న వారు గ్రామంలో ఇంకా ఎవరైనా ఉంటే వారు తమ దగ్గరలో ఉన్న డిశ్చార్జి సమ్మర్ ను తమకు అందజేస్తే సీఎం సహాయనిది ద్వారా వచ్చే రూపాయలను కుటుంబ సభ్యులకు చెక్కు ద్వారా అమౌంటు అందుతాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ బిజెపి అధ్యక్షుడు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు పరమేశ్వర్, మల్లేష్,వంశీ,నర్సింలు, తదితరులు పాల్గొన్నారు



# ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలు అర్థరహితం

– భేషరతుగా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి – గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



**గజ్వేల్ ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** లోకసభలో నియోజకవర్గాల పునర్విభజన బిల్లుపై జరిగిన చర్చలో భాగంగా మాట్లాడిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ ఏర్పాటును దేశ విభజనతో పోలుస్తూ అవమానకర వ్యాఖ్యలు చేయడం అర్థరాహితమని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఖండించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై పదే పదే బీజేపీ తన అక్కసు వెళ్ళగక్కే ప్రయత్నం చేస్తుందని అభ్యంతరం వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రజల దశాబ్దాల పోరాటం, అనేక త్యాగాల ఫలితంగా రాజ్యాంగభద్ధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందన్నారు. తెలంగాణ పోరాటం పట్ల గానీ,చరిత్ర పట్ల గానీ బీజేపీ పార్టీకి ఏ మాత్రం గౌరవం లేదని పార్లమెంట్ వేదికగా గతంలో కూడా అనేక సందర్భాల్లో బీజేపీ నాయకులు తెలంగాణ ఏర్పాటు పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వస్తున్నారని గుర్తు చేశారు.గతంలో సాక్షాత్తు ప్రధాని నరేంద్ర మోదీ కూడా తెలంగాణ ఏర్పాటుపై మాట్లాడుతూ తల్లిని చంపి బిడ్డను బ్రతికించారని అనుచిత వ్యాఖ్యలు చేశారని అదే పరంపరలో బీజేపీ నాయకులు పదే పదే తెలంగాణ ఏర్పాటును అపహాస్యం చేస్తూ మాట్లాడుతున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఉత్తగ రాలేదని కెసిఆర్ రాజకీయ చతురత,ఆమరణ నిరాహార దీక్ష,విద్యార్థుల వీరోచిత పోరాటం,తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించిన అమరవీరుల త్యాగాల ఫలితంగా దేశంలోని మెజారిటీ రాజకీయ పార్టీల మద్దతుతో పార్లమెంటు సాక్షిగా తెలంగాణ ఏర్పాటు బిల్లు పాస్ కావడంతో రాష్ట్రం ఏర్పాటు అయిందనే సత్యాన్ని మరిచి బీజేపీ నాయకులు మాట్లాడడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు.నిండు పార్లమెంటు లో తేజస్వి సూర్య ఇంత అవమానకర వ్యాఖ్యలు చేస్తే తెలంగాణకు సంబంధించిన పార్లమెంట్ సభ్యులు ఖండించక పోవడం దురదృష్టకరమని అన్నారు.లోకసభలో బిఆర్ఎస్ పార్టీకి ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల తెలంగాణ మీద ఎటువంటి వ్యాఖ్యలు చేసినా అడిగేవాడే లేకుండా పోయారని అన్నారు.తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నాయకులు వెంటనే స్పందించాలని భేషరతుగా తేజస్వి సూర్య తన వ్యాఖ్యలు ఉపసంహరించుకొని తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో బీజేపీ పార్టీ తెలంగాణ వ్యతిరేకిగా తెలంగాణ ప్రజల హృదయాల్లో నిలిచిపోతోందని హెచ్చరించారు.ఈ సమావేశంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్,కొమురయ్య, మధుసూదన్ రెడ్డి, రామస్వామి తదితరులు ఉన్నారు.

# రైతులు దళారులను నమ్మొద్దు

– ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకోవాలి – మందపల్లిలో ఐకెపి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**సిద్దిపేటఅర్బన్,ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి):-** రైతులు దళారులను నమ్మకుండా ధాన్యాన్ని నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల లోనే అమ్ముకోవలని ఏపీడి సుధీర్ కుమార్, డిపిఎం విద్యాసాగర్ లు అన్నారు. గురువారం సిద్దిపేట అర్బన్ మండలం మందపల్లి లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఆరబెట్టుకొనే విధంగా చూసుకోవాలని ధాన్యాన్ని నేరుగా ప్రభుత్వ ఐకెపి కొనుగోలు కేంద్రాలకు తరలించాలని సూచించారు. ఐకెపి కొనుగోలు కేంద్రంలో పనిచేస్తున్న మహిళా సిబ్బందిపై రైతులు గాని ఇతర సిబ్బంది గాని దురుసుగా ప్రవర్తించకూడదని సూచించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధర పొందాలని సూచించారు. కాగా కొనుగోలు కేంద్రం ప్రారంభ సమయంలో ఐకెపి సెంటర్లో ధాన్యం లేకపోవడం హడావుడిగా అధికారులు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఎం కృష్ణారెడ్డి, సీసీ ఆనంద్, ఏఈఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి భవాని, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనతో అర్హులందరికీ పథకాల లాభాలు

– జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్









**కొల్చారం (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 16 :** ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రతి అర్హులైన లబ్ధిదారులకు చేరవేయడమే మండల సభల ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం కొల్చారం మండలంలో నిర్వహించిన మండల స్థాయి సమావేశానికి జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కారం చూపే దిశగా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని, ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

**మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి:**
తాగునీరు, రహదారులు, విద్యుత్ వంటి మౌలిక వసతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రజల విజ్ఞప్తులను ప్రాధాన్యంగా తీసుకుని నిర్ణీత కాలంలో పరిష్కారం చూపాలని సూచించారు.

**ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సాహం:**
ప్రతి గ్రామంలో కనీసం పది మంది రైతులతో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ పంట ద్వారా రైతులకు అధిక ఆదాయం సాధ్యమవుతుందని, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వినియోగించుకోవాలని కోరారు.

**మహిళా సంఘాల బలోపేతం:**
మహిళా సంఘాల బలోపేతం, స్వయం ఉపాధి అవకాశాల పెంపులో ప్రభుత్వ సహకారం కీలకమని వివరించారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని పేర్కొన్నారు.

**ఇందిరమ్మ ఇళ్లలో భద్రతతో జీవనం:**
ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మాట్లాడుతూ.. ఈ పథకం ద్వారా తమకు స్థిర నివాసం లభించిందని సంతోషం వ్యక్తం చేశారు. గృహ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసాచారి, జిల్లా విద్యాశాఖ అధికారి విజయ్, ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా బేగం, సర్పంచ్ లు , మధుసూదన్ రెడ్డి, వెంకట్ గౌడ్, మోహన్, వినోద్ నాయక్, స్వామి,, ఆంజనేయులు, రవితేజ రెడ్డి, వివిధ గ్రామాల ఉపసర్పంచులు పంచాయతీ కార్యదర్శులు






మహిళా సంఘాల నాయకులు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీతక్కపై ఆరోపణలు చేస్తే సహించం

– యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు చార్ల సందీప్ కుమార్



**నర్సాపూర్ ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి)** మంత్రి సీతక్కపై ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి చేస్తున్న అవినీతి ఆరోపణలు పూర్తిగా నిరాధారమని యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు చార్ల సందీప్ కుమార్ ఖండించారు. గురువారం నర్సాపూర్ కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని తట్టుకోలేకనే బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి మంత్రిపై అవాస్తవాలు మాట్లాడటం సరికాదని, రాజకీయ లబ్ధి కోసం ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని హితవు పలికారు. ఇకపై తమ నాయకుల పట్ల అసత్య ఆరోపణలు చేస్తే యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తరుణ్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు చక్రవర్తి గౌడ్, చౌటి వినయ్, హఫీజ్, అడ్డు, టిల్లు తదితరులు పాల్గొన్నారు.

### ఎండలకు ఉపశమనం..

# ఉచిత మజ్జిగ పంపిణీ



**దౌల్తాబాద్, ఏప్రిల్ 16( ప్రజా జ్యోతి)** వేసవి తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు దాహార్తిని నివారించేందుకు గణేష్ ఆగ్రో కెమికల్స్ యజమాని గంప రవి గుప్త సేవా కార్యక్రమం చేపట్టారు. మండల కేంద్రంలో ప్రయాణికులు, స్థానిక ప్రజలకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంప రవి గుప్త మాట్లాడుతూ... ఎండల వేళ ప్రజలకు చల్లని పానీయాలు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. సమాజానికి తోడ్పాటు అందించే చిన్న ప్రయత్నం కూడా ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గంప సతీష్ గుప్తా,గంప వెంకటేష్ గుప్తా, గంప సంతోష్ గుప్తా తదితరులు పాల్గొని పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గ్రామాలను అన్ని విధాలుగా పరిశుభ్రంగా ఉంచాలి





**యాలాల్ ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి :** గ్రామపంచాయతీలను అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు గ్రామ సర్పంచులు కృషి చేయాలని యాలల ఇంచార్జి ఎంపీడీవో కృష్ణారావు పేర్కొన్నారు. గురువారం యాలాల మండల కేంద్రంలో ప్రజాపాలన, ప్రజా ప్రాణాలిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గత 99 రోజులకు సంబంధించిన పనులపై వివిధ శాఖల అధికారులు నివేదికను సమర్పించారు రాబోవు కాలంలో కూడా ప్రభుత్వం చేపట్టే పనులను ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు అనంతరం ఇంచార్జ్ ఎంపీడీవో కృష్ణారావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటిస్తున్న ప్రతి అభివృద్ధి పనులను గ్రామస్థాయిలో సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందే విధంగా కృషి చేయాలని సూచించారు గ్రామంలో అన్ని విధాలుగా అభివృద్ధి పనులు చేసే విద్య అందుకు సర్పంచులు కార్యదర్శులు ముందుండి పనులు చేపట్టేందుకు కృషి చేయాలని చెప్పారు. యాలాల ఎస్సై విట్టల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు ఒక సీసీ కెమెరా దాదాపు 100 కానిస్టేబుల్ తో సమానం అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైన వెంటనే పోలీసులకు సమాచారం ఇస్తే ఆ గ్రామాలకు వచ్చి వెంటనే పరిష్కరిస్తామని ఈ సందర్భంగా నా ఎస్సై విట్టల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకటస్వామి ఎంఈఓ మైపాల్ రెడ్డి వివిధ శాఖల అధికారులు వివిధ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచ్లు వార్డ్ మెంబర్లు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల సమస్యలు పరిష్కరించడానికి 99 రోజుల ప్రణాళిక

- జిల్లాలో 1.6 లక్షల పైల్ల క్లియరెన్స్
- భూభారతిలోనే 8 ఫైల్ క్లియర్ చేశాం
- రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి
- శంషాబాద్‌లో ఏర్పాటు చేసిన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో మండలంలోని 700 మహిళా సంఘాలకు 53.93 కోట్ల బ్యాంకు రుణాలు చెక్కుల అందజేత





**రాజేంద్రనగర్, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి) :** ప్రజల సమస్యలు పరిష్కరించడానికి 99 రోజుల ప్రణాళిక అని జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ఎంపీడీవో మున్ని ఆధ్వర్యంలో శంషాబాద్ లోని వైఎన్ఆర్ గార్డెన్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, శంషాబాద్ ట్రాఫిక్ ఏసిపి నాగభూషణం, శంషాబాద్ తహసిల్దార్ రవీందర్ దత్,ఎంపిఓ రమేష్ గౌడ్ లు పాల్గొని,శంషాబాద్ మండలంలోని 700 మహిళా సంఘాలకు 53.93 కోట్ల బ్యాంకు రుణాలు చెక్కునజ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా రంగారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు దాదాపు 1లక్ష 6 వేల పెండింగ్ ఫైలు క్లియర్ చేశామన్నారు అంతే కాకుండా భూభారతి లోనే 8 వేల ఫైల్లు క్లియర్ చేసి ప్రజలకు సమస్యలు లేకుండా చేయడం జరిగింద న్నారు. జిల్లాలోని 27 మండలాల్లో ఉన్న ప్రభుత్వ భవనాలకు వైట్ పెయింట్ వేయించడం జరిగిందన్నారు. 99 రోజుల ప్రగతి ప్రణాళికలో అధికారులు అం దరూ గ్రామాలలో అందుబాటులో ఉండి ప్రజలకు సమస్యలు లేకుండా పనిచేయ డం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని డిపార్ట్మెంట్ల వారు 99 రోజుల ప్రగతి ప్రణా ళికలు కలిసికట్టుగా పనిచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండలంలోని సర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా సంఘాల అధ్యక్షులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, విద్యుత్తు, ఆర్ అండ్ బి అధికారులు, ప్రభుత్వ పాఠశాల డాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన-ప్రగతి ప్రాణాళిక కార్యక్రమంలో పాల్గొన్న స్పెషల్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి







### - ఎంపీడీవో సంపత్ కుమార్

**బషీరాబాద్ ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండల కేంద్రంలో రైతు వేదికలో గురువారం నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎంపీడీవో సంపత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలు శాఖలకు చెందిన అధికారులు గ్రామ సర్పంచులు ఉప సర్పంచ్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ కు సంబంధించిన తహసిల్దార్ సాహిదా బేగం మాట్లాడుతూ భూ భారత్ గురించి మోటివేషన్, భూముల రిజిస్ట్రేషన్, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వంటి అంశాలపై మాట్లాడడం జరిగింది. ఎంఈఓ దూసరాములు విద్యార్థులకు సంబంధించిన మధ్యాహ్న భోజనం స్కూల్ యూనిఫామ్ స్నాక్స్ వంటి పదవ తరగతి విద్యార్థులకు స్టడీ అవర్స్ గురించి తెలియజేయడం జరిగింది.

హౌసింగ్ ఏఈ మాట్లాడుతూ మండలంలో ఇందిరమ్మ ఇండ్ల వచ్చినవారు త్వర త్వరగా పూర్తి చేయాలని అన్నారు. మిషన్ భగీరథ ఏఈ మాట్లాడుతూ ఎండాకాలం ఉన్నది కాబట్టి వాటర్ ను వృధా చేయకుండా వాడుకోవాలని ఎక్కడైతే బోరు వేస్తారో ఆ బోరు నుంచి వాటర్ మిషన్ భగీరథ ట్యాంక్ కి పంపాలని సూచించారు. ఎనర్జీఎస్ అధికారి శారదా మాట్లాడుతూ ఉపాధామీ పనులు కొద్దిగా మార్పులు చేయడం జరిగింది వాటిని వచ్చే సోమవారం నుంచి పనులు చేయడానికి అవకాశం ఉంటుంది. పండ్ల చెట్లు పెంచుకోవడానికి రైతులకు అవకాశం ఉందని తెలియజేశారు. మహిళా సమైక్య అధికారి పద్మారావు మాట్లాడుతూ మండలంలో శ్రీనిధి ద్వారా, బ్యాంకు లీకేజ్ తో పాటు డ్వాక్రా మహిళలకు రుణాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. కరెంటు ఏఈ మాట్లాడుతూ మండలంలో కరెంటు స్తంభాల గురించి సమస్య ఉంది వాటి గురించి వెంటనే ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని అన్నారు. ఏవైనా గ్రామాలలో చిన్న చిన్న సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ మండలంలో రైతు భరోసా, రైతు బీమా పథకం గురించి తెలియజేయడం జరిగింది. డాక్టర్ గోపాల్ మాట్లాడుతూ గర్భాశయానికి క్యాన్సర్ రాకుండా ముందు జాగ్రత్తగా మన ప్రభుత్వం 14 సంవత్సరాలు ఉన్న విద్యార్థులకు టీకాలు వేయించాలని సూచించారు, 15 సంవత్సరాలు పైబడిన వారికి మూడు టీకాలు వేయాలని అన్నారు, ఆరోగ్యశ్రీ కార్డు 10 లక్షలు పెంచడం జరిగిందని పేర్కొన్నారు. ఎంపీడీవో సంపత్ కుమార్ మాట్లాడుతూ మండలంలో కొన్ని గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీ కార్యాలయాలు లేక టాయిలెట్ రూమ్ లేక,నూతన గ్రామపంచాయతీలకు నిధులు లేక ఇబ్బందిగా ఉందని అన్నారు. పర్వత్ పల్లి, ఇస్మాల్పూర్, మల్కన్ గిరి, దామర్ చెడ్, అల్లాపూర్ సర్పంచులు మాట్లాడుతూ గ్రామాలలో విద్యుత్, వాటర్, ఎన్ ఆర్ జి ఎస్ వచ్చినటువంటి నిధుల్లో వివక్షత మా గ్రామాలకు నిధులు ఇవ్వకుండా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి మాట్లాడుతూ. నీటి సమస్య కరెంటు సమస్యపై సక్రమంగా గ్రామాలలో పనిచేయాలని అధికారులకు సూచించారు. నూతన గ్రామపంచాయతీలకు గ్రామపంచాయతీ కార్యాలయాలు. ఎనర్జీ ఎస్ వచ్చే నిధుల నుంచి ఆ గ్రామాలకు నిధులు ఇవ్వాలని ఎమ్మెల్యేకు తెలియజేస్తామని సూచించారు. ఏ గ్రామాలకు వివక్షత చూపిస్తలేమని. ప్రతి గ్రామ పంచాయతీలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే ఎమ్మెల్యేకు తెలియజేసి వాటిని పరిష్కారం అయ్యేటట్లు చూస్తామని పేర్కొన్నారు. స్పెషల్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ. తెలంగాణ ప్రభుత్వం చదువు పైన ఎక్కువ శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని. ఇంటర్మీడియట్ కు కూడా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్ని సంక్షేమ పథకాలు తో ముందుకు వెళ్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ యశ్వంత్ ఎస్ఐ శ్రీశైలం యాదవ్, వికారాబాద్ జిల్లా సమ్మె అధ్యక్షురాలు జానకి,సూపరిండెడ్ విజయ్ కుమారి, సీనియర్ అసిస్టెంట్ షేర్ ఖాన్, వివిధ గ్రామపంచాయతీ సర్పంచులు, ఉప సర్పంచ్లు, ఎంపీడీవో సిబ్బంది,వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఘనంగా సన్మానం

- ◆ పూలే అంబేద్కర్ మహనీయుల ఆశయాలను కొనసాగించాలి
- ◆ పూలే మునిమవరాలు శ్రీమతి నీత భాయి పూలే



**దోమ ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి) :**

పూలే అంబేద్కర్ మహనీయుల ఆశ యాలను కొనసాగించాలని పూలే మునిమవరాలు శ్రీమతి నీత పూలే అన్నారు. మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో బహుజన హక్కుల ప్రధాత భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మాతృభూమి అభివృద్ధి సేవా సంస్థ (ఎంఏఎస్ఎస్) ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులను ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భారత జాతిపిత మహాత్మా జ్యోతిబాపూలే మునిమనవరాలు నీత బాయి పూలే చేతుల మీదుగా సంస్థ చైర్మన్,బీఎంపీ పరిగి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే పాత్లావత్ గట్ట్యా నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చి 12 సంత్సరాలు అయినా కూడా గత ప్రభుత్వం గుర్తించలేదు కాబట్టి ప్రస్తుత ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి వారికీ పింఛన్,ఒక గుర్తింపు కార్డును కూడా ఇవ్వాలి, కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను 250 గజాల ఇంటీ స్థలము, ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఉద్యమకారులను గౌరవించాలని మాతృభూమి అభివృద్ధి సేవా సంస్థ చైర్మన్ పాత్లావత్ గట్ట్యా నాయక్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ కారులు, ఆనంద్ గౌడ్ అడ్వకేట్, పోరాటాల రామన్న, హన్మంతు ముదిరాజ్ బీసీ సంఘం రాష్ట్ర నాయకులు, విజయ్ కుమార్ రెడ్డి, జాకెటి వెంకటయ్య, వెంకట్రాములు, అంతిగారి విద్యాసాగర్, సత్తయ్య టీచర్, పీర్ మైముద్, రమేష్ గౌడ్, రాజేష్, కిష్టాపూర్ రాజు, గోవింద్ నాయక్, సీనియర్ జర్నలిస్ట్ మోత్కూర్ సురేష్, అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మంచన్ పల్లి శ్రీనివాస్, గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్,మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు పెద్దలు, యవకులు, మేధావులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాల సిబిఎస్ఈ పదో తరగతి ఫలితాల్లో ప్రభంజనం







**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి) :** శ్రీ చైతన్య పాఠశాల ఖల్సా సీబీఎస్ఈ హయత్ నగర్ విద్యార్థులు పదో తరగతి బోర్డు పరీక్షల్లో 2025-2026 విద్యా సంవత్సరానికి గాను 100 శాతం ఉత్తీర్ణత సాధించి మరోసారి తమ ప్రతిభ ను చాటుకున్నారు. పాఠశాల టాపర్:లోనావత్ ప్రజ్వల 500 మార్కులకు గాను 486 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది.

**ప్రదర్శన ముఖ్యాంశాలు :** ఈ ఫలితాల్లో భాగంగా 5 మంది విద్యార్థులు 470 పైగా,10 మంది 460 పైగా, 15 మంది 450 పైగా,20 మంది 440 పైగా,23 మంది 430 పైగా,అలాగే గణనీయ సంఖ్యలో విద్యార్థులు 420,410 మరియు 400 పైగా మార్కులు సాధించడం విశేషం.ఇతర విద్యార్థులు కూడా ఉన్నత మార్కులు సాధించడం ద్వారా పాఠశాలలో ఉన్న దృఢమైన అకాడెమిక్ వ్యవస్థ, క్రమశిక్షణ, మరియు నాణ్యమైన బోధన విధానం స్పష్టంగా ప్రతిఫలించింది.ఈ సందర్భంగా దిల్‌సుఖ్‌నగర్ జోన్ శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం ఎం.వెంకట్ రెడ్డి ఈ సందర్భంగా టాపర్లను అభినందిస్తూ పాఠశాల ఫలితాలపై ప్రశంసల జల్లు కురిపించారు.సీబీఎస్ఈ కోఆర్డినేటర్ జె. రవికుమార్ విద్యార్థులను అభినందించి భవిష్యత్తులో మరింత ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ విజయోత్సవ వేడుకను పాఠశాల ప్రాంగణంలో ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల యాజమాన్యం ఈ విజయానికి కారణం ఉపాధ్యాయుల అంకితభావం,విద్యార్థుల కృషి ఫలితం,విద్యార్థుల తల్లిదండ్రులకు సహకారమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.శశికళ,డీన్ జే. ఉమాకాంత్, ఇన్చార్జీలు రాజశేఖర్, అరుణ, ఏవో శేఖర్, అధ్యాపక బృందం, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కేపీహెచ్‌బీ ఫిష్ మార్కెట్‌లో బినామీల దందాకు చెక్

- జీహెచ్ఎంసీ నుంచి మత్స్య శాఖకు మార్కెట్ నిర్వహణ బదిలీ
- అర్హులైన మత్స్యకారులు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకే దుకాణాలు కేటాయించాలి
- గత పదేళ్లలో పేదల పేరిట సాగిన బినామీల దోపిడీపై ఆధారాలున్నాయి
- మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన కూకట్‌పల్లి కాంగ్రెస్ నేతలు
- వారం రోజుల్లో మార్కెట్‌ను పరిశీలిస్తానని మంత్రి హామీ



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ బాలాజీ నగర్ డివిజన్) లోని జీహెచ్ఎంసీ ఫిష్ మార్కెట్‌లో గత పదేళ్లుగా సాగుతున్న బినామీల దోపిడీకి ఎట్టకేలకు చెక్ పడింది. ఈ మార్కెట్ నిర్వహణను జీహెచ్ఎంసీ పరిధి నుంచి మత్స్య శాఖకు బదిలీ చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపరిశ్రమ, మత్స్య, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో కూకట్‌పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, ముదిరాజ్, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు రాజు ముదిరాజ్, ఏఎంసీ డైరెక్టర్ ఫణీంద్ర కుమార్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా కేపీహెచ్‌బీ ఫిష్ మార్కెట్‌ను స్వయంగా పరిశీలించి, శిథిలావస్థలో ఉన్న మార్కెట్ భవనానికి మరమ్మతులు చేయించాలని వారు మంత్రికి విన్నవించారు. మార్కెట్‌లోని దుకాణాలను కేవలం దళారులకే కాకుండా, అర్హులైన గంగపుత్రులు, ముదిరాజ్‌లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు కేటాయించి వారికి ఉపాధి కల్పించాలని కోరారు. నేతల విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన మంత్రి వాకిటి శ్రీహరి.. కచ్చితంగా వారం రోజుల్లో మార్కెట్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తానని హామీ ఇచ్చారు.

**గత పదేళ్లలో బినామీల దోపిడీ..** గత పదేళ్ల ప్రభుత్వ హయాంలో పాలకుల అండతో కేపీహెచ్‌బీ ఫిష్ మార్కెట్‌లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని నేతలు తీవ్రస్థాయిలో ఆరోపించారు. పేదల పేరుతో దుకాణాలు తీసుకుని, వాటిని తమ పార్టీకి చెందిన బినామీలకు కట్టబెట్టారని మండిపడ్డారు. నిబంధనల ప్రకారం జీహెచ్ఎంసీకి నెలకు కేవలం రూ. 1000 అద్దె చెల్లించాల్సి ఉండగా.. అక్రమార్కులు, బినామీలు మాత్రం వ్యాపారుల నుంచి నెలకు రూ. 15 వేల నుంచి రూ. 25 వేల వరకు దౌర్జన్యంగా వసూలు చేసి జేబులు నింపుకున్నారని విమర్శించారు. ఇందుకు సంబంధించిన పూర్తి ఆధారాలు, సాక్ష్యాలు తమ వద్ద ఉన్నాయని వారు స్పష్టం చేశారు. గత జోనల్ కమిషనర్ మమత హయాంలోనే అధికారుల కనుసన్నల్లో ఈ అక్రమ దందా యథేచ్ఛగా సాగిందని వారు ఆరోపించారు.

**ఫలించిన రెండేళ్ల పోరాటం..**

మార్కెట్లో దళారుల అక్రమాలకు అడ్డుకట్ట వేసి, ఫిష్ మార్కెట్ నిర్వహణను మత్స్య శాఖకు అప్పగించాలంటూ టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి బండి రమేష్ సహకారంతో గత రెండేళ్లుగా పెద్ద ఎత్తున పోరాటం చేశామని నేతలు గుర్తుచేశారు. సంబంధిత మంత్రులు, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులను పలుమార్లు కలిసి విన్నవించిన ఫలితంగానే.. నేడు జీహెచ్ఎంసీ నుంచి మత్స్య శాఖకు మార్కెట్ బదిలీ జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. మార్కెట్ నిర్వహణను మత్స్య శాఖ పరిధిలోకి తేవడంతో, ఇకపై దళారీల ప్రమేయం లేకుండా నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

## పరిగిలో అగ్నిమాపక వారోత్సవాలు

అయ్యప్ప కాలనీలో అగ్ని ప్రమాద నివారణపై అవగాహన

ఎల్ పిజి గ్యాస్, విద్యుత్ కారణంగా జరిగే ప్రమాదాలపై ప్రాక్టికల్ డెమో





**పరిగి, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి) :** అగ్నిమాపక వారోత్సవాలు-2026 (ఏప్రిల్ 14 నుండి 20 వరకు) సందర్భంగా గురువారం పరిగి పట్టణంలోని అయ్యప్ప కాలనీలో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కౌన్సిలర్‌తో పాటు కాలనీ వాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎల్ పిజి గ్యాస్ సిలిండర్ అలాగే విద్యుత్ కారణంగా అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని ఎలా నియంత్రించాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై ఫైర్ సిబ్బంది ప్రత్యక్ష ప్రదర్శనలు ఇచ్చారు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101 లేదా స్థానిక అగ్నిమాపక కేంద్రం నంబర్ 8712699358కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ సేవ్యా నాయక్, సిబ్బంది ఎన్. చంద్ర మోహన్, ఎన్.నవీన్ రెడ్డి, సి.పాండురంగం, పి.ఆంజనేయులు, కె.కృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేసిన జలాల్ పూర్ సర్పంచ్ జై వీర్లాల్



**బషీరాబాద్ ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండలం జలాల్ పూర్ గ్రామానికి చెందిన వడ్ల ఆయమ్మ మరణించిన విషయం తెలుసుకున్న జలాల్ పూర్ సర్పంచ్ జై వీర్లాల్ గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం స్పందించారు. మృతురాలు కుటుంబ సభ్యులకు ముఖ్యంగా పెద్ద కుమారునికి రూ 3000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అవసరమైన సమయంలో అండగా ఉండడం తమ బాధ్యత అని తెలిపారు. ఆర్థిక సాయం అందుకున్న కుటుంబ సభ్యులు సర్పంచ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ నగేష్, లచ్చానాయక్, వడ్ల దుర్గయ్య, వెంకటప్ప దేవప్ప, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


## రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్‌రెడ్డికి గ్యారాల అభినందనలు



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ నుండి రాజ్యసభ సభ్యుడిగా ఇటీవల ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని జిఎస్ సేవాసమితి చైర్మన్, పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ తాజా మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్,ప్రభుత్వ విప్, ఆలేరు నియోజకవర్గ శాసనస భ్యులు బీర్ల ఐలయ్యతో కలసి ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.వేం నరేందర్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి మరిన్ని పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసిన శ్రీ వేం నరేందర్ రెడ్డి

- శుభాకాంక్షలు తెలియజేసిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి) :** పార్లమెంట్ లో నేడు నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి ని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన నిరంతర ప్రజా సేవకుడు, వేం నరేందర్ రెడ్డి తెలంగాణ ప్రజల గురించి, సమస్యల గురించి పార్లమెంట్ లో రాష్ట్ర హక్కులు, నిధుల గురించి తెలంగాణ ప్రభుత్వం తరపున పోరాటం చేసి, రాజ్యసభలో తెలంగాణ వాణి మరింత బలంగా వినిపించి తెలంగాణ అభివృద్ధి వారి భాగస్వామ్యం మరింత ఉండాలని కోరారు. భవిష్యత్తులో ప్రజాసేవలో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, తెలంగాణ కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు.

## గూడెం గ్రామానికి చెందిన మహిళ మృతి... కుటుంబానికి ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆర్థిక సహాయం

ముస్తాబాద్, ఏప్రిల్ 16( ప్రజా జ్యోతి ): ముస్తాబాద్ మండల కేంద్రంలో ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఒక సానుభూతి కార్యక్రమం నిర్వహించబడింది. గూడెం గ్రామానికి చెందిన రాళ్లపాట లక్ష్మీ దుబ్బాక ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మృతి చెందారు. మృతురాలి కుమార్తె పోతిరెడ్డి పద్మ భర్త పోతిరెడ్డి దేవయ్య కి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు



ఉండటంతో, వారికి ఇల్లు గానీ భూమి గానీ లేకపోవడం గమనించి, ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పిట్ల విట్టల్ ఆధ్వర్యంలో రూ. 5,000 ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని అందరూ ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జాల బిక్షపతి ( సిడబ్ల్యూఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు), గీస బిక్షపతి , అవునూరి గ్రామానికి చెందిన ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పిట్ల రాజు , బోయిన్ గంగాధర్ , దేవరాజు గోపాల్ , వెంకట్ , శ్రీనివాస్ , సుద్దాల శ్రీనివాస్ , వెంకటేష్ , బోయిన్ బిక్షపతి , గోపన్న గారి వెంకట్ , జక్కుల గిరి తదితరులు పాల్గొన్నారు. అలాగే అవునూరి ముదిరాజ్ సంక్షేమ సంఘం సభ్యులందరి సమక్షంలో ఈ ఆర్థిక సాయం అందజేయడం

## "సురక్షిత ప్రయాణం - సురక్షిత జీవితం"

### ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలి.

ధర్మారం,ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి న్యూస్): రోడ్డు ప్రమాదాలను తగ్గించడం మరియు ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించేందుకు"అరైవ్–అలైవ్"అవగాహన కార్యక్రమంలో భాగంగా ధర్మారం వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తహసిల్దార్, ఎంపీడీఓ,ఎంఈఓ,ఎంఏఓ, వైద్య శాఖ అధికారులు, ఇతర విభాగాల



అధికారులు, గ్రామ సర్పంచులు,రాజకీయ నాయకులు మరియు స్థానిక ప్రజల సమన్వయంతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎం.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... సమావేశంలో పాల్గొన్న వారందరికీ రక్షణాత్మక డ్రైవింగ్ ,రోడ్డు భద్రత ప్రాముఖ్యత,హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వినియోగం,ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం,అధిక వేగం,నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాల గురించి వివరించారు. అనంతరం రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యతను గుర్తుచేస్తూ పాల్గొన్న వారందరిని ఎస్సై ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## ఇల్లంతకుంట మండల కేంద్రంలో ప్రజలకు మజ్జిగ పంపిణి చేస్తున్న బెంద్రం.తిరుపతి రెడ్డి

ఇల్లంతకుంట ఏప్రిల్16(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలకేంద్రంలో బీ టీ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలనికి వచ్చే వేలాది మంది ప్రజలకు ఎండ తీవ్రత నుండీ ఉపశమనం కలిగించేందుకు ఉచిత మజ్జిగ పంపిణీ చేస్తున్న బెంద్రం.తిరుపతి రెడ్డి ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి



మాట్లాడుతూ తన ఫౌండేషన్ ద్వారా ప్రతి సంవత్సరం వేసవికాలంలో మజ్జిగ పంపిణీ చేస్తున్నానని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల యువజన సంఘాల అధ్యక్షులు, ఫౌండేషన్ ఉపాధ్యక్షులు బొల్లారం.ప్రసన్న కుమార్ , బొల్లం.రాంసాగర్ , కమల్ల.ఎల్లేష్ మ్యకల.మల్లేశం దూది.వెంకట్ రెడ్డి చిత్యాల.శ్రీనివాస్ తదితరులు పాలుగోన్నారు.

## విన్నూత్న కార్యక్రమాలు కు నిలయాలు ప్రభుత్వ పాఠశాలలు.

వేములవాడ,ఏప్రిల్,16:ప్రజాజ్యోతి పీఎం శ్రీ. స్పెషల్ ఎన్రోల్మెంట్ ఇంప్రూవ్ మెంట్ డ్రైవ్ 2026 27 లో భాగం గా స్థానిక పీఎం శ్రీ. జిల్లా పరిషత్ హై స్కూల్. గర్ల్స్ హై స్కూల్, వేములవాడ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మరియు ఉపాధ్యాయులు



ఈరోజు ఉదయం విద్యార్థుల సంఖ్య పెంచడం కోసం డోర్ టు డోర్ సర్వే చేసి వచ్చే విద్యా సంవత్సరం లో పాఠశాల లో చేర్పించాలని ప్రచారం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. బన్నాజి మాట్లాడుతూ పిఎం శ్రీ. పాఠశాల లో అనేక ప్రత్యేక వసతులు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మా పాఠశాల లో డిజిటల్ తరగతులు, రోబోటిక్స్, వృత్తి విద్య (రిటైల్ & ఫైనాన్స్),కంప్యూటర్ లాబ్, అటల్ లాబ్, డైలీ న్యూస్ పేపర్, కరెంట్ అఫైర్స్, కళలు,సాంస్కృతిక కార్యక్రమాలు, యోగా, సెల్ఫ్ డిఫెన్స్ కరాటే, సైన్స్ ఫెయిర్,మ్యాథ్స్ ఫెయిర్, విజ్ఞాన, విహార యాత్ర లాంటి విన్నూత్న కార్యక్రమాలు ఉంటాయని, విద్యార్థులకు మిడ్ డే మీల్స్, రాగి జావా లాంటి పోషకాహారం ఉంటుందని. తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి. కృష్ణ, ఎం.హరికృష్ణ, టి. మాధవి, కె.రాధిక, టి.సరిత, ఏ.సరళ, పి. సత్య నారాయణ, పి.రవీందర్ రావు, సీహెచ్. అరుంధతి, ఎన్.స్వాతి, టి.బాబురాజ్, కె.సుచరిత, ఏ. సునీత మరియు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేద్దాం

### డ్రైవర్లు కంటి పరీక్షలు చేయించుకోవాలి అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి ) రోడ్డు ప్రమాదాల నివారణకు అందరం కృషిచేద్దామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పేర్కొన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం అరైవ్ – అలైవ్ కింద రోడ్ సేఫ్టీ పై అవగాహన సదస్సును రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీలో వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ హాజరై మాట్లాడారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటించకపోవడం ప్రమాదాలకు ముఖ్య కారణమని పేర్కొన్నారు. డ్రైవర్లు తప్పనిసరిగా కంటి పరీక్షలు, శారీరక పరీక్షలు చేసుకోవాలని సూచించారు. గడువు దాటిన వాహనాలను రోడ్లపైకి రాకుండా చూడాలని రవాణాశాఖ అధికారులకు సూచించారు. డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తూ మద్యం తాగి వాహనాలు నడపకుండా చూడాలని పోలీస్ అధికారులు సూచించారు. వాహనదారులు బాధ్యతగా హెల్మెట్, సీటు బెల్ట్ ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన గోల్డెన్ అవర్ (ఆస్పత్రికి తీసుకెళ్లే) లోపు చేయాల్సిన ప్రాథమిక చికిత్స పై ప్రజలకు అవగాహన పెంచాలని అధికారులను ఆదేశించారు. మన పరిధిలో రోడ్డు ప్రమాదాలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ఆర్టీసీ ఆర్ఎం రాజు మాట్లాడుతూ.. మనదేశంలో ఏటా రెండు లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని పేర్కొన్నారు.



సురక్షిత ప్రయాణం కోసం ఆర్టీసీ బస్సుల్లో వెళ్లాలని వివరించారు. రవాణా శాఖ ఉప కమిషనర్ పెద్దింటి పురుషోత్తం మాట్లాడుతూ అతివేగం, అజాగ్రత్త, నిద్రలేమి, మైనర్లు వాహనాలు నడపడం కారణంగానే రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయన్నారు. ఎదిగిన పిల్లలు కళ్ళముందే చనిపోతే తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ ప్రమాదరహిత తెలంగాణకు కృషి చేయాలన్నారు. డిఎంహెచ్ఓ వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సీపీఆర్, ప్రథమ చికిత్స పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్★ మాట్లాడుతూ రోడ్డు ప్రమాద బాధితుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రహవీర్ పథకానికి శ్రీకారం చుట్టాయన్నారు.ఆరోగ్యశ్రీ వర్తించే అన్ని ఆసుపత్రుల్లో రహవీర్ కింద రూ. లక్షన్నర వరకు వైద్య సహాయం అందిస్తారని వివరించారు. క్షతగాత్రులను ఆస్పత్రుల్లో చేర్చిన వారికి రహవీర్ కింద 25 వేల బహుమతి అందిస్తారని తెలిపారు. తల్లిదండ్రులకు రోడ్డు భద్రతా నిబంధనలను విద్యార్థులు వివరించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నాటిక ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులు, శాఖల అధికారు



లతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వైద్యులు సిపిఆర్ చేసే విధానం చేసి చూపించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనాలు నడిపిన జిల్లాలోని ఆర్టీసీ, లారీడ్రైవర్లతో పాటు ప్రైవేటు విద్యాసంస్థల డ్రైవర్లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో డీటీవో శ్రీకాంత్ చక్రవర్తి, ఆర్డీవో మహేశ్వర్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, వాగేశ్వరి ఇంజనీరింగ్ కాలేజ్ సెక్రటరీ గండ్ర శ్రీనివాస్ రెడ్డి డైరెక్టర్ వినోద్ స్థానిక సర్పంచ్ గుజ్జుల శ్వేతా రెడ్డి, రోడ్డు రవాణా శాఖ , వైద్య , ఆర్ అండ్ బి అధికారులు, ఇతరులు పాల్గొన్నారు.

## బీసీ సాధికారిక సంఘం సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడిగా నాళ్ల చారి నియామకం

ముస్తాబాద్, ఏప్రిల్ 16 ( ప్రజా జ్యోతి ): రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ సాధికారిక సంఘం సోషల్ మీడియా ఉపాధ్యక్షుడిగా నాళ్ల చారిని



నియమించినట్లు బీసీ సాధికారిక సంఘం యూత్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెంగని మనోహర్ తెలిపారు.
ఈ సందర్భంగా నాళ్ల చారి మాట్లాడుతూ, తనపై నమ్మకంతో జిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్ష పదవిని అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య, ఉత్తర తెలంగాణ జిల్లాల అధ్యక్షుడు పులాసు నరేందర్, స్టేట్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెంగని మనోహర్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.
రానున్న రోజుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఐక్యత కోసం, వారి హక్కుల సాధన కోసం సోషల్ మీడియా వేదికగా నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. బీసీలకు రావాల్సిన 42 శాతం రిజర్వేషన్ సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.
ఈ సందర్భంగా మెంగని మనోహర్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను ఏకం చేస్తూ సమాజంలో సృజనాత్మక మార్పుకు బీసీ సాధికారిక సంఘం వేదికగా నిలుస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు చేపట్టి వివిధ జిల్లాల్లో సభలు, సమావేశాలు నిర్వహిస్తూ హక్కుల సాధన కోసం పోరాటాన్ని మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. బీసీ హక్కుల కోసం అందరూ ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో దీటి నరసింహులు, కోడే శ్రీనివాస్, అక్కపెల్లి సంతోష్, విద్యాధర్, తుమ్మనపల్లి శేఖర్, సంజీవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్
సుద్దాల దేవయ్య, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు రోజులు నరేంద్ర చారి తదితర బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## MP నిధులతో సనుగుల గ్రా మంలో అభివృద్ధి పనులకు శ్రీకారం.

వేములవాడ,ఏప్రిల్,16:ప్రజాజ్యోతి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు, పార్లమెంట్ స భ్యులు బండి సంజయ్ కుమార్ ఎంపీ నిధులతో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజక వ ర్గం చందుర్తి మండలం సనుగుల గ్రామంలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపీ కొబ్బరికాయ కొట్టి ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు శ్రీ లింగంపల్లి శంకర్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ సిరికొండ శ్రీనివాస్ బిజెపి జిల్లా ఉప అధ్యక్షులు శ్రీ మారుత సత్త య్య బిజెపి చందుర్తి మండల అధ్యక్షులు శ్రీ మొకిలె విజయేంద ర్ మరియు బిజెపి జిల్లా రాష్ట్ర నాయకులు మండల పదాధికా రులు బిజెపి సీనియర్ నాయకు లు మరియు శక్తి కేంద్రం ఇంచార్జి లు బూత్ అధ్యక్షులు పాల్గొన్నా రు అలాగే గ్రామ ప్రజలు, బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ కేంద్ర ప్రభుత్వం గ్రామాల అ భివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ఎంపీ నిధుల ద్వారా మౌలిక



వసతుల అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలి పారు. గ్రామాల్లో రోడ్లు, తాగునీ రు, పారిశుద్ధ్యం వంటి అవసరాల ను తీర్చేందుకు ఈపనులుఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నా రు.గ్రామ ప్రజలు ఈ కార్యక్రమం పై సంతోషం వ్యక్తం చేస్తూ, తమ గ్రామఅభివృద్ధికి ఇదిమంచిముందడుగు అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం సనుగుల గ్రామ అభివృద్ధికి మరో కీలక అడుగుగా నిలిచింది.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి కట్టుగా పని చేయాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సహా పలు సంక్షేమ పథకాల అమలు

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రజల సూచనలతో మెరుగైన పాలన

ట్రాఫిక్ నియమాల పాటించడంతో ప్రమాదాల నివారణ, గోల్డెన్ అవర్ సహాయానికి ప్రోత్సాహకం

పెద్దపల్లి, ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి; గురువారం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎంబీ గార్డెన్స్ లో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, తెలంగాణలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాపాలన పేరిట పాలన కొనసాగుతుందని, ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నూతన రేషన్ కార్డుల జారీ, ప్రగతి ప్రణాళిక పేరుతో 99 రోజుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రజల నుండి సూచనలు స్వీకరించి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుం దని తెలిపారు.
మున్సిపల్ వార్డుల్లో ప్రజలకు ఉన్న సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని, ప్రభుత్వ పథకాల అమలులో లోపాలు ఉంటే వెంటనే యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం "ఏరైవ్–ఏలైవ్" కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ నివారణ, ఓవర్ స్పీడింగ్ తగ్గించడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం వంటి ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు.
రోడ్డు ప్రమాదాల సమయంలో గోల్డెన్ అవర్‌లోపు బాధితులను ఆసుపత్రికి తరలిస్తే రహ వీర్ పథకం కింద రూ.25,000



సన్న బియ్యం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పింఛన్లు, గృహ జ్యోతి, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, ఇందిరా మహిళా శక్తి పేరిట వడ్డీ లేని రుణాలు వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.
ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడానికి ప్రజా పాలన సూచించారు.
ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు అధికమవుతున్నాయని పేర్కొన్న కలెక్టర్, తీవ్రవాద దాడులు లేదా ఘోర రోగాల కంటే రోడ్డు ప్రమాదాల వల్ల మరణాలు ఎక్కువగా ఉండటం ఆందోళనకరమని అన్నారు. ప్రమాదాల నియంత్రణకు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.
ప్రోత్సాహకం అందిస్తామని, అలాగే బాధితులకు సమీప ప్రైవేటు ఆసుపత్రుల్లో రూ.1.5 లక్షల వరకు ఉచిత చికిత్స సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో డిసిపి రాంరెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రేపాక ఉప మండల హిందూ సమ్మేళన నిర్వహణ సమితి నియామకం

ఇల్లంతకుంట ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రేపాక ఉప మండల హిందూ సమ్మేళన సమితి ని ఖండ జాగరణ సమితి సభ్యులు బత్తిని ఆంజనేయులు నియమించారు అధ్యక్షులుగా బొల్లం రామ్ సాగర్,ప్రధాన కార్యదర్శిగా బోల్లాం నరసయ్య గౌడ్,కోశాధికారి వేములవాడ హరీష్ ని ఏకగ్రీవంగా



ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా బొల్లం రాంసాగర్ మాట్లాడుతూ హిందూ సమ్మేళన కార్యక్రమం ఈ నెల 26 తేదీ న ఆదివారం రోజున సాయంత్రం 5 గంటలకు ఓం ఫంక్షన్ హాల్ లో సమ్మేళనం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమ్మేళనానికి హిందూ బంధువులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన నిర్వహణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీగాథ లో సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

-లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి అందజేసిన నాయకులు
-అతి త్వరలో లక్ష మందికి కొత్త పింఛన్లు
-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులుబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు

గంభీరావుపేట ఏప్రిల్ 17 (0ప్రజా జ్యోతి); గంభీరావుపేట మండలం శ్రీగాథ గ్రామానికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ శ్రేణులతో కలిపి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు లబ్ధిదారులకు గురువారం రోజున ఇంటింటికి వెళ్లి అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల లబ్ధిదారులలో కల్వకుంట్ల నర్సింగరావుకు 60000 రాజవ్వకు 23,500 గౌరనేని చంద్రకళకు ₹7, 000 జి రాజవ్వ కు 20వేల రూపాయలు మంజూరు అయినాయని పర్శ హన్మాండ్లు తెలిపారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ సీఎం ఆర్ ఎఫ్ లబ్ధిదారులకు ఎంతోకొంత మేలు చేకూరుస్తుంది అన్నారు, సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరు కి సహకరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డిలకు ఈ



సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు,పది లక్షల రూపాయల వరకు ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్ల లో ఆరోగ్యశ్రీ పథకము ఈ ప్రభుత్వం అమలు చేస్తుందని దీన్ని అట్టడుగు ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల మేరకు మహిళలకు ఉచిత బస్ సౌకర్యము, రేషన్ కార్డు లేని వారికి కొత్త రేషన్ కార్డులు,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును ఈ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తుందన్నారు, ఎంతో కాలం ఎదురుచూస్తున్న కొత్త పెన్షన్స్ కూడా ఈ ప్రభుత్వము లక్ష మందికి ఇచ్చేందుకు ఏర్పాటు చేస్తున్నదని ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బందేల రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వేముల శ్రీనివాస్ గౌడ్, తొండ్ల దేవేంద్ర నరసింహులు, సుద్దాల రాజమణి మల్లేశం, నాయకులు బందెల ప్రదీప్, పర్శ శ్రీనివాస్, తొండ్ల స్వామి, గౌరీనేని శ్రావణరావు , గొట్టెముకుల బాలయ్య,గౌరీనేని నరసింగ రావు, కత్తుల బాబు, బందెల నరేష్, కల్వకుంట్ల నర్సింగరావు, కల్వకుంట్ల హనుమంతరావు, వేముల రమేష్ గౌడ్, వేముల ప్రశాంత్ గౌడ్, కల్వకుంట్ల హనుమంతరావు, కల్వకుంట వెంకటరావు, భీనవేని శ్రీకాంత్ యాదవ్, గొట్టిముక్కుల భూమలింగం, పర్స నరసింహులు తదితరు పాల్గొన్నారు.

# చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు: రెహానా కమల్

## ప్రతి విద్యార్థి ఎమ్మెల్యేని ఆదర్శంగా తీసుకోవాలి ఘనంగా డిగ్రీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు

సత్తుపల్లి ఏప్రిల్16(ప్రజా జ్యోతి)
పట్టణంలోని జేవియర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల వార్షికోత్సవ, క్రీడా వార్షికోత్సవం వేడుకలను గురువారం ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్పర్సన్ రెహానా కమల్, వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత, సింగరేణి జిఎం చింతల శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబులు హాజరయ్యారు.



ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి,వేడుకలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కళాశాలలో వంద మంది విద్యార్థులకు యూనిఫామ్ కావాలని ఎమ్మెల్యే దంపతులను కోరగా,100 మందికే కాదు కళాశాలలో ఎంతమంది జాయిన్ అయితే అంతమందికి యూనిఫామ్ అందజేస్తానని తెలియజేశారు. స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ ను ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకొని,భవిష్యత్తు ఉజ్వలంగా తయారు చేసుకునేందుకు బాటలు వేసుకోవాలని తెలిపారు. కళాశాలకు కావలసిన సిసి రోడ్లు టాయిలెట్స్ నిర్మాణం జరిగిందని,అలాగే ఓపెన్ ఆడిటోరియం నిర్మాణానికి పర్మిషన్ లభించిందని,వారి త్యాగం కళాశాలకు మరువలేనిదని కళాశాల ప్రిన్సిపాల్ గోపి అన్నారు. క్రీడా దినోత్సవ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో,విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అతిథులు వారి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం,సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్పంచ్ చొరవతో మంచినీటి సమస్యకు పరిష్కారం

## పైప్లైన్ పనులను పరిశీలించిన మండల పంచాయతీ అధికారి మల్లెల రవీందర్,ఏఈ నరేందర్

కారేపల్లి, ఏప్రిల్ 16, ప్రజా జ్యోతి:
సింగరేణి మండలం మాదారం గ్రామపంచాయతీలో నాలుగు, ఐదు వార్డులలో 30 సంవత్సరాల క్రితం వేసిన పైప్ లైన్ ల వలన గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పైపులలో పేరుకుపోయిన తెల్ల శుద్ధ వలనా నీటి సరఫరా లో తీవ్ర అంతరాయం గమనించిన సర్పంచ్ గురువారం



అజ్మీర ఉమా రాణి నరేష్ తక్షణమే నూతన పైపులైను వేయించి మంచినీటి సమస్యకు పరిష్కారం చేసారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, వార్డ్ మెంబర్లు సర్పంచ్ కి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బానోతులాలుమంగా, వార్డు మెంబర్లు అజ్మీర బాలాజీ, అజ్మీర్ రజిని, వి. భారతి, అజ్మీర శారద, భాను, నాగేష్, పప్పు,ఆపరేటర్ నాగేశ్వరరావు, మల్టీపర్పస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఘన సన్మానం

## తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి: సీఐ మురళి

ముదిగొండ ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):
ముదిగొండ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న టీవీ కిషోర్ కొడుకు సంతోష్ కుమార్ ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూప్ నందు 992/1000 మార్కులు సాధించారు.హోంగార్డులుగా పనిచేస్తున్న బానోత్ కిషన్ కూతురు హారిక ఎంపీసీ గ్రూపు నందు 980/1000 మార్కులు సాధించారు. ముల్లగిరి కాంతారావు కూతురు అయిన ప్రహర్షిని సీబీఎస్ఈ



పదవ తరగతిలో 515/600 మార్కులు సాధించారు.ముదిగొండ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న తన సిబ్బంది పిల్లలు మంచి మార్కులు తెచ్చుకున్నందున భవిష్యత్తులో వారు మంచి స్థానం సంపాదించుకునేలా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ముదిగొండ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సిఐ ఓ మురళి పిల్లలను వారి తండ్రులతో కలిపి పోలీస్ స్టేషన్లకు పిలిపించి పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఎస్సై జి హరిత మరియు సిబ్బందితో కలిసి పిల్లలను ఘనంగా సన్మానించారు.ఇదే పట్టుదలతో మంచిగా చదువుకొని మంచి ఉద్యోగాన్ని సాధించి మంచి పేరు తెచ్చుకోవాలని మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పిల్లలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో పోలీసులు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవి వేళ పిల్లలు భద్రం .. ప్రాణాలు తీస్తున్న ఈత సరదా

## తల్లిదండ్రులకు తప్పని కడుపుకోత

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16, ప్రజా జ్యోతి:
వేసవి సెలవులు సమీపిస్తున్న నేపథ్యంలో పిల్లలు ఉత్సాహంగా గడపడానికి గోదావరి నది, కిన్నెరసాని ప్రాజెక్ట్, చెరువులు, వాగులు, గోదావరి, కిన్నెరసాని వంటి నీటి వనరుల్లో పెరిగిన నాచు, మొక్కలు కాళ్లకు చిక్కి బయటకు రాలేక మృతి చెందుతున్న సంఘటనలు కూడా నమోదవుతున్నాయి.



కాలువల వద్దకు వెళ్లే ప్రమాదం ఉంది. భద్రాచలం, మణుగూరు ప్రాంతాల్లో గోదావరి వద్ద, పాల్వంచలో కిన్నెరసాని ప్రాజెక్ట్ వద్ద ఈతకు వెళ్లి ప్రమాదాలకు గురైన సంఘటనలు గతంలో అనేకం చోటుచేసుకున్నాయి. సరదాగా ఈతకు వెళ్లిన పిల్లలు ప్రాణాలు కోల్పోయి తల్లిదండ్రులకు తీరని కడుపుకోత మిగిల్చిన ఘటనలు జిల్లాలో ఆందోళన కలిగిస్తున్నాయి. అవగాహన లేమి, నీటి లోతు అంచనా వేయలేకపోవడం, ఈత రాకపోవడం వంటి కారణాలతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

### వేసవి తాపం నుంచి ఉపశమనం కోసం ప్రమాదకర ప్రయాణం:

వేసవి తాపం నుంచి ఉపశమనం పొందేందుకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల పిల్లలు గోదావరి, కిన్నెరసాని ప్రాజెక్ట్, చెరువులు, కుంటల వద్దకు వెళ్లడం సాధారణమైంది. అయితే తల్లిదండ్రులు కోప్పడతారనే భయంతో కొందరు చెప్పకుండానే స్నేహితులతో వెళ్లి ప్రమాదాల బారిన పడుతున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలను గమనిస్తూ ఉండాలని, ఇంటి నుంచి బయటకు వెళ్లే ముందు సమాచారం ఇవ్వాలని వారికి అలవాటు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈత రాని పిల్లలను నీటి వనరుల వద్దకు పంపకపోవడం మంచిదని పేర్కొంటున్నారు. పిల్లలకు ఈతపై ఆసక్తి ఉంటే తల్లిదండ్రుల పర్యవేక్షణలోనే నేర్పించడం అవసరమని అంటున్నారు.


### ప్రమాదాలకు కారణాలు ఇవే:

అవగాహన లోపం, నీటి లోతు తెలియకపోవడం, సరదాగా పోటీలు పెట్టుకోవడం, పైనుంచి తలకిందులుగా దూకడం వంటి చర్యలు ప్రమాదాలకు దారి తీస్తున్నాయి. ముఖ్యంగా క్వారీ గుంతలు, ప్రాజెక్టుల వద్ద నీటి లోతు ఎక్కువగా ఉండటం, అడుగున రాళ్లు ఉండటం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి.

### ప్రతి ఏడాది పెరుగుతున్న మృతులు:

వేసవి కాలంలో సరదాగా ఈతకు వెళ్లి మునిగి మృతి చెందుతున్న వారి సంఖ్య ప్రతి ఏటా పెరుగుతోంది. గత నెలలో గోదావరి లో మునిగి ఐదు గురు మిత్రులు మృతి చెందారు అలాగే కిన్నెరసాని ప్రాజెక్ట్, చెరువుల్లో ఈతకు వెళ్లి ప్రమాదాలకు గురవుతున్న సంఘటనలు జిల్లాలో తరచూ నమోదవుతున్నాయి. దీంతో తల్లిదండ్రులకు తీరని విషాదం మిగులుతోంది. కాబట్టి ప్రాజెక్టులు, చెరువుల వద్ద కాపలాదారులను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

### తల్లితండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి: డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, భద్రాచలం:



తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి పిల్లలను ఒకకంట కనిపెట్టి ఉండాలి సాధ్యమైనంత వరకు స్నేహితులతో ఈతకు ప ంప క పోవ డ మే మంచిది ఆసక్తి ఉంటే స్వయంగా స్వీయ పరిరక్షణలో నేర్పించాలి. నీటిలో ప్రమాదానికి గురైన వ్యక్తిని వెంటనే ఒడ్డుకు తీసుకువచ్చి వెల్లకిలా పడుకోబెట్టి, అవసరమైతే కృత్రిమ శ్వాస అందించాలి. అనంతరం సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందించాల్సిన అవసరం ఉందన్నారు.

### సరదాల మాటున ప్రమాదాలు: నాగరాజు , సిఐ, భద్రాచలం:



పిల్లలు సరదాల కోసం గోదావరి, చెరువులు, కుంటల వద్దకు వెళ్లకూడదు. నీటి లోతు అంచనా తప్పితే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉ ంది. త ల్లిద ండ్రులు పిల్లలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి.

# సెక్యూరిటీ గార్డు... స్క్రాప్ దొంగతనం!

- సీసీటీవీ ఫుటేజ్ తో వెలుగులోకి వచ్చిన వైనం!
- ద్విచక్ర వాహనంపై స్క్రాప్ తరలింపు!
- విజిలెన్స్ అధికారుల విచారణ!
- చోరీకి పాల్పడ్డ సెక్యూరిటీ గార్డు పై చర్యలు ఉంటాయా?
- పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం
- పూర్తి స్థాయిలో విచారణ చేసేనా!
- అధికారులు ఎలా స్పందించేనో!

ఇల్లందు, ఏప్రిల్ 16, ప్రజాజ్యోతి:
ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్టలేడనే నానుడి మాట నిజమే అయినప్పటికీ... నిఘానేత్రం ముందు అవన్నీ నడవవనేది మాత్రం వాస్తవం. సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న ఒకరు సింగరేణి సంస్థ చెల్లించే జీతం సరిపోవటం లేదనో... అత్యాశకు పోయి ఏకంగా సింగరేణి స్క్రాప్ నే దొంగతనం చేయడం విశేషం. కానీ ఆ సెక్యూరిటీ గార్డు చేసే దొంగతనం ఎవరికి తెలియదు అనుకున్నాడో ఏమో కానీ నిఘానేత్రం మాత్రం ఇట్టే పట్టేసింది. ఇల్లందు ఏరియాలో డి బ్లాక్ వద్ద ఉన్న స్క్రాప్ ను ఓ సెక్యూరిటీ గార్డు మరో ఇద్దరు ప్రైవేటు వ్యక్తులు కలిసి ఎంచక్కా ద్విచక్ర వాహనంపై సింగరేణి స్క్రాప్ ను తరలిస్తుండగా అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలలో రికార్డు అయ్యింది. ఓ సెక్యూరిటీ గార్డు స్క్రాప్ చోరీ చేసిన ఘటన సింగరేణి విజిలెన్స్ విభాగం వారికి చేరింది. దింతో సింగరేణి విజిలెన్స్ అధికారులు ఇల్లందుకు వచ్చి పూర్తిస్థాయిలో స్క్రాప్ దొంగతనం విషయంలో విచారణ నిర్వహించినట్లు సమాచారం. అంతేకాకుండా ఈ స్క్రాప్ చోరీ విషయంపై సింగరేణి అధికారులు ఇల్లందు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలుస్తుంది. పోలీస్ అధికారులు సెక్యూరిటీ గార్డు తో పాటు ఇద్దరు ప్రైవేటు వ్యక్తులను పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నట్లు సమాచారం. ఆ ఇరువురు ప్రైవేటు వ్యక్తులు మాత్రం తమకు ఏమీ తెలియదని, ఆ సెక్యూరిటీ గార్డ్ తమ వద్దకు వచ్చి డి బ్లాక్ వద్దకు రావాలని అడిగినట్లు అంగీకరించినట్లు తెలుస్తుంది. కాగా ఇల్లందు పోలీసులు స్క్రాప్ దొంగతనం ఘటనపై కేసు నమోదు చేసినట్లు సమాచారం. సెక్యూరిటీ గార్డ్ గా ఉండి సింగరేణి స్క్రాప్ ను దొంగతనం చేసిన వ్యక్తిపై విచారణ పారదర్శకంగా జరుగుతుందో లేదో తెలియాల్సి ఉంది. ఒకవేళ విచారణలో స్క్రాప్ చోరీ జరిగినట్లు నిర్ధారణ అయితే ఆ సెక్యూరిటీ గార్డు పై ఎలాంటి చర్యలు తీసుకుంటారా అనేది తెలియాలంటే వేచి ఉండాల్సిందే.

# ప్రతి గ్రామపంచాయతీని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దాలి: జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16, ప్రజా జ్యోతి:
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం జూలూరుపాడు రైతు వేదికలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశా



నికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో రాష్ట్ర గీతాన్ని ఆలపించి, అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా రహదారి భద్రత 'అరైవ్ అ లైవ్', వ్యవసాయ, విద్య, వైద్య, మిషన్ భగీరథ, ఇరిగేషన్, మహిళా సంఘాలు తదితర శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల వివరాలను అధికారులు వివరించారు. అనంతరం సర్పంచులు తమ గ్రామాల్లో ఉన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సమస్యలను గుర్తించి పరిష్కరించే ప్రక్రియ వేగవంతమవుతోందన్నారు. ఇప్పటికే గ్రామ సభలు నిర్వహించడం, సర్పంచులకు శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికారులు సమర్థంగా పనిచేస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కావడంతో రైతులు ముందస్తుగా బుకింగ్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల సంక్షేమం కోసం అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకంలో నిర్దేశిత మెనూను కచ్చితంగా అమలు చేయాలని, వేసవి సెలవుల్లో చదువు మానేసిన విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. వేసవి తీవ్రత దృష్ట్యా ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందేలా చూడాలని, ముఖ్య కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు గ్రామస్థాయిలో ప్రజలకు సేవలు అందించడంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో పంచాయతీ వ్యవస్థ కీలకమని, సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామపంచాయతీని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు. రహదారి భద్రతపై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అనంతారం గ్రామంలో భూగర్భ జలాల్లో అధిక ఫ్లోరైడ్ సమస్య కారణంగా కిడ్నీ వ్యాధులు పెరుగుతున్నాయని ప్రజాప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్, గ్రామానికి సురక్షిత తాగునీటి సరఫరా కోసం మిషన్ భగీరథ అధికారులను తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో తాళ్లూరి రవి, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఉపసర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయితీకి దేవాదాయ శాఖ బకాయి చెల్లింపు

కారేపల్లి, ఏప్రిల్ 16, ప్రజాజ్యోతి:
సింగరేణి మండల కేంద్రంలో గల గుడిసంత శ్రీ వెంకటేశ్వర స్వామి



దేవస్థానం సంతకు సంబంధించి గ్రామపంచాయతీకి చెల్లించవలసిన ఒక లక్ష రూపాయల బకాయిని చెక్కు రూపంలో గురువారం గ్రామపంచాయతీ సర్పంచ్ మేదరటో ని గ్రామపంచాయతీ సెక్రెటరీ నెహ్రూ లకి ఇచ్చినారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ

## నివాళులర్పించిన సిపిఎం పార్టీ నాయకులు


ముదిగొండ ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి ):
ముదిగొండ మండల పరిధిలో ని అమ్మపేట గ్రామ సిపిఐ(ఎం) పార్టీ సానుభూతిపరుడు కోయ శ్రీనివాసరావు ఏప్రిల్ 4వ తారీఖున మృతి చెందారు. ఆయన దశ దిశ కార్యక్రమానికి సిపిఎం పార్టీ,బిఆర్ఎస్ పార్టీల రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొని నివాళులర్పించారు. ఈ



కార్యక్రమం సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్, జిల్లా నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, బండి రమేష్, మడిపల్లి గోపాలరావు,ముదిగొండ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, సిఐటియు మండల కార్యదర్శి కళ్యాణ్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, బంక మల్లయ్య గ్రామ కార్యదర్శి వడ్డెల్లి కిరణ్, కోయ రామ్ కిషోర్ ,సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి నంబూరి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ ఊటుకూరి గోపయ్య, ,యాలాద్రి, సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రెస్ క్లబ్ సభ్యులు

చింతకాని ఏప్రిల్ 16ప్రజాజ్యోతి ప్రతినిధి :
చింతకాని మండల పరిధిలోని నరసింహాపురం గ్రామానికి చెందిన చింతకాని మండల నేటి గద్దర్ రిపోర్టర్ గొర్రెముచ్చు కరుణాకర్



వివాహ వేడుకల్లో పాల్గొన్న చింతకాని మండల ప్రెస్ క్లబ్ సభ్యులు.గురువారం నాడు ఖమ్మం నగరంలోని వేదిక ఫంక్షన్ హాల్లో గొర్రెముచ్చు కరుణాకర్ స్వాతి ల వివాహం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి చింతకాని ప్రెస్ క్లబ్ సభ్యులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు జొన్నలగడ్డ మల్లీశ్వరి,లింగం రాంబాబు,గండరపు రామారావు, అంబటి శాంతయ్య,పిచ్చయ్య,ఎన్నబోయిన సురేందర్,గంటల తిరుమాల చారి,గడ్డం విజయ్,రణధీర్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు వనము చిన్నప్ప, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పార్టీలో జరిగే ఏ నియామకంలో నైనా కూకట్ పల్లి నియోజక వర్గానికి అత్యధిక ప్రాధాన్యత

### ఎన్నిక ఏదైనా గెలుపే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ పని చేయాలి

### టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

కూకట్ పల్లి, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి) : జిల్లా పార్టీలో జరిగే ఏ నియామకంలోనైనా కూకట్ పల్లి నియోజక వర్గానికి అత్యధిక ప్రాధాన్యత ఉంటుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు,






కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి సలీం ఆధ్వర్యంలో నూతన కమిటీని ఇటీవల ఎంపిక చేయడం జరిగింది. ఇందులో పదవులు పొందిన వారందరినీ గురువారం కూకట్ పల్లి పార్టీ కార్యాలయంలో సన్మానించారు ఈ కార్యక్రమానికి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై వారిని అభినందించారు. ఎన్నిక ఏదైనా గెలుపే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ పని చేయాలని సూచించారు. పార్టీ అభివృద్ధికి మరింతగా కృషి చేసి ప్రజా సమస్యల పరిష్కారంలో నాయకులు ముందు ఉండాలని సూచించారు. దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ప్రధాని మోడీ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఎన్ ఎస్ యు ఐ ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 18న నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రమేష్ ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు ఉద్బోధించారు.

## తేజస్వీ వ్యాఖ్యలు తెలంగాణను అవమానించడమే

మొదటిపేజీ తరువాయి..

బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దశాబ్దాల పోరాటం, వేలాది మంది యువతీ యువకుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణను, రక్తపాతంతో కూడిన దేశ విభజనతో పోల్చడం అమరవీరుల త్యాగాలను అవమానించడమేనని మండిపడ్డారు. ఇవాళ బీఆర్ఎస్ ఎంపీలే గనుక సభలో ఉండి ఉంటే తేజస్వి సూర్య సంగతి తేల్చిపారేసేవారని హరీష్‌రావు అన్నారు. తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ రాజ్యాంగబద్ధంగా జరిగిందని గుర్తుచేసిన హరీశ్ రావు.. ఈ రాష్ట్రం నేడు దేశానికే ఆదర్శంగా నిలవడాన్ని బీజేపీ జీర్ణించుకోలేకపోతోందని విమర్శించారు. ఒకవేళ తెలంగాణ ఏర్పాటు భారత్–పాక్ విభజన వంటిదే అయితే, ఆనాడు పార్లమెంట్‌లో బీజేపీ ఈ బిల్లుకు ఎందుకు మద్దతు ఇచ్చిందని ప్రశ్నించారు. గతంలో ప్రధాని మోదీ కూడా రాష్ట్ర ఏర్పాటుపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఇప్పుడు తేజస్వి సూర్య అదేబాటలో నడుస్తూ విషం చిమ్ముతున్నారని హరీష్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్రం నుంచి ఎన్నికైన బీజేపీ, కాంగ్రెస్ ఎంపీల మౌనాన్ని హరీశ్ రావు తీవ్రంగా తప్పుబట్టారు. తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచి, ఢిల్లీ పెద్దల ముందు రాష్ట్ర గౌరవాన్ని తాకట్టు పెట్టడం సిగ్గుచేటని విమర్శించారు. తెలంగాణ ఆత్మగౌరవంపై దాడిచేసే శక్తులను ఇక్కడి ప్రజలు ఎన్నడూ క్షమించరని, త్యాగాల చరిత్రను అగౌరవపరిస్తే సహించే ప్రసక్తే లేదని స్పష్టంచేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పార్లమెంట్‌లో బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య దేశ విభజనతో పోల్చడాన్ని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వాన ప్రజలు అహింసా మార్గంలో ఉద్యమించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం యావత్ ప్రపంచానికి తెలిసిందేనని పేర్కొన్నారు. ఈ వాస్తవాన్ని మర్చిపోయి బీజేపీ ఎంపీ దేశ విభజనతో పోల్చడం దుర్మార్గమన్నారు. దేశ అత్యున్నత చట్టసభలో కనీస అవగాహన లేకుండా మాట్లాడిన ఆయన తెలంగాణ ప్రజలను అవమానించ డమేనని, ఈ వ్యాఖ్యల్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల ఓట్లతో ఎంపీలుగా ఎన్నికైన తెలంగాణకు చెందిన బీజేపీ,కాంగ్రెస్ ఎంపీలు తీవ్రంగా ఖండించాలని కోరారు. పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై భారతీయ జనతా పార్టీ నాయకులు మరోసారి తమ ద్వేషాన్ని వెళ్లగక్కారని, ఆ పార్టీ నేతలకు తెలంగాణ అస్తిత్వంపై గౌరవం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటాన్ని భారత్ –పాకిస్థాన్ విభజనతో పోల్చడం అత్యంత మూర్ఖత్వమని, ఇలాంటి అహంకార పూరిత, తెలంగాణ వ్యతిరేక వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. బీజేపీ నాయకులు పదే పదే తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, అమర వీరుల త్యాగాలను అవమానించడం అలవాటుగా మార్చుకున్నారని మండిపడ్డారు. స్వయంగా ప్రధానమంత్రి మోదీ నుంచి మొదలుకొని ఈరోజు పార్లమెంట్ సభ్యుడు తేజస్వి సూర్య వరకు ప్రతి ఒక్కరు తెలంగాణ వ్యతిరేకతను పదేపదే చాటుకుంటున్నారన్నారు. తెలంగాణ ఏర్పాటు పైన విషం కక్కుతూ బీజేపీ చేస్తున్న వ్యాఖ్యలను తెలంగాణ సమాజం గుర్తు పెట్టుకుంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం అనేది ఎవరి దయాదాక్షిణ్యాల వల్లనో, ఎవరి భిక్ష వల్లనో ఏర్పడింది కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. దశాబ్దాల పాటు సాగిన సుదీర్ఘ పోరాటం, వేలాది మంది యువకుల బలిదానాల ఫలితంగా ఈ గడ్డ విముక్తి పొందిందని గుర్తు చేశారు. అస్తిత్వం కోసం ప్రజలు చేసిన ప్రజాస్వామ్యబద్ధమైన పోరాటాన్ని దేశ విభజన లాంటి విషాదకర సంఘటనలతో పోల్చడం ద్వారా బీజేపీ తన కుసంస్కారాన్ని బయటపెట్టు కుందని విమర్శించారు.

# ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

### టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి

### అర్హులైన ప్రతి లబ్ధిదారుకు సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్, సంగారెడ్డి, ఏప్రిల్ 16: ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో






భాగంగా గురువారం కంది మండలంలోని రైతు వేదికలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభంలో రాష్ట్ర గీతాన్ని ఆలపించి, ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును వివరించారు.ఈ సందర్భంగా రైతు రుణమాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్‌బుక్కులు, సన్నబియ్యం పంపిణీ, వైద్య సేవలు తదితర పథకాల లబ్ధిదారుల వివరాలను ప్రజలకు తెలియజేశారు. అలాగే ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం విస్తరణ వంటి నూతన పథకాలపై అవగాహన కల్పించారు.కొందరు లబ్ధిదారులు తమకు అందిన ప్రయోజనాలను వెల్లడిస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా,టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చివరి కుటుంబానికి చేరేలా అవగాహన కల్పిస్తున్నా మన్నారు. రైతులకు రైతు భరోసాతో పాటు వ్యవసాయ యంత్రాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు పోషకాహారం అందిస్తున్నా మన్నారు.జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, మార్చి 6 నుంచి ప్రభుత్వం 99 రోజుల యాక్షన్ ప్లాన్ కింద ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నదన్నారు. ఇప్పటికే శానిటేషన్, ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించామని, ఏప్రిల్ 2న గ్రామ సభలు విజయవంతంగా నిర్వహించా మని తెలిపారు. ఈ వారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని, ప్రతి గ్రామంలో పోలీస్ శాఖతో కలిసి రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించా లని సర్పంచులకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా చూడటం సర్పంచుల బాధ్యత అని పేర్కొన్నారు.జిల్లాలో సివిల్ సప్లై స్ ద్వారా మూడు నెలల రేషన్ పంపిణీ జరుగుతోందని, ఇప్పటికే 80 శాతం ఇవ్వడం జరిగిందని తెలిపారు. రాబోయే రబీ సీజన్‌లో కొనుగోలు కేంద్రాలను పెంచి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని, అందుకు సర్పంచులు, ఎస్ హెచ్ జి మహిళలు సహకరించాలని కోరారు.ఈజీఎస్ కింద చేపట్టిన పాఠశాలల్లో మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్స్, గ్రామపంచాయతీ, అంగన్వాడి కొత్త భవనాల పనులు వచ్చే రెండు నెలల్లో పూర్తి చేసేలా ఆయా సర్పంచులు చొరవ చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఐసి జిఎం తుల్జా నాయక్ , ఎంపీడీవో శ్రీనివాస్ , తహసిల్దార్ రవికుమార్ ,ఎంపీఓ మహేందర్ రెడ్డి, సర్పంచులు, ఉప సర్పంచులు, మండల సమాఖ్య ప్రతినిధులు, మహిళలు, రైతులు, మండల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ రంగ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### మేకల దాసు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి

మంచిర్యాల, 16,ఏప్రిల్ (ప్రజా జ్యోతి): విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏఐటీయూసీ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు డిమాండ్ చేశారు. సమ్మె చేస్తున్న విద్యుత్ కార్మికుల నిరసన శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యుత్ రంగంలో పనిచేస్తున్న ఆర్టిసన్ కార్మికులకు సర్వీస్ రూల్స్‌ను అమలు చేయాలని, పీస్ రేట్ కార్మికులకు జీఓ నెంబర్ 11 ప్రకారం వేతనాలు సకాలంలో చెల్లించాలని కోరారు. అలాగే పీఆర్సీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏ ప్రభుత్వం వచ్చినా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల జీవితాల్లో మార్పు కనిపించడం లేదని విమర్శించారు. కనీస వేతనాలు, మౌలిక సదుపాయాలు, జీతభత్యాల పెంపు, క్రమబద్ధీకరణ వంటి అంశాల్లో ఎలాంటి పురోగతి లేకుండా కార్మికులను నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు.ఆశ, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన పథకం వంటి విభాగాల్లో పనిచేస్తున్న కార్మికుల పరిస్థితి కూడా ఇదే విధంగా ఉందన్నారు. విద్యుత్ రంగ కార్మికులు




రోడ్డుపైకి రావడం ద్వారా ప్రభుత్వాల వైఖరి స్పష్టమవుతోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యుత్ రంగంలోని వివిధ విభాగాల కార్మికుల సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని సిపిఐ, ఏఐటీయూసీగా డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు మిట్టపల్లి పౌలు, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచవ్యాప్తంగా మేడిన్ తెలంగాణ' మార్క్



మొదటిపేజీ తరువాయి..

వివరించారు. అమెరికాతో దీర్ఘకాలిక వ్యూహాత్మక భాగస్వామ్యానికి తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. టెక్నాలజీ, రీసెర్చ్, మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో సహకారాన్ని మరింత పెంచాలని మంత్రి శ్రీధర్ బాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఏరోస్పేస్ రంగం ఏటా సగటున 30 శాతం వృద్ధి నమోదు చేస్తోంది. ఎగుమతుల్లో 103 శాతం సీఏజీఆర్‌తో తెలంగాణ దూసుకుపోతోంది. రాకెట్ల నుంచి శాటిలైట్ల వరకు అన్ని ఉత్పత్తులపై 'మేడ్ ఇన్ తెలంగాణ' ముద్ర పడుతోంది. ప్రపంచ దిగ్గజ కంపెనీలు ఇప్పటికే తెలంగాణలో తమ కార్యకలాపాలు విస్తరించాయి.

ప్రస్తుతం రాష్ట్రంలో 1500కి పైగా ఎంఎస్‌ఎంఈలతో తెలంగాణ గ్లోబల్ బ్రాండ్‌గా ఎదుగుతోంది. 'కాస్ట్ ఎఫెక్టివ్ ఏరోస్పేస్ సిటీ'గా హైదరాబాద్ టాప్ స్థానంలో నిలిచింది. వరుసగా ఐదు సార్లు 'బెస్ట్ స్టేట్ ఫర్ ఏరోస్పేస్' అవార్డును అందుకోవడం తెలంగాణ సాధించిన మరో విజయం. ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా దూసుకెళ్తున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా అమెరికా పారిశ్రామికవేత్తల్ని ప్రోత్సహించాలని, ఆ దేశ ఉన్నతస్థాయి ప్రతినిధి బృందాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. డ్రోన్లు, కౌంటర్ డ్రోన్ సిస్టమ్స్, ఏరోస్పేస్ కాంపోనెంట్స్, డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్, సైబర్ సెక్యూరిటీ, స్పేస్ టెక్నాలజీ, ఏఐ ఇన్ డిఫెన్స్, శాటిలైట్స్ సిస్టమ్స్ అండ్ అడ్వాన్స్డ్ కమ్యూనికేషన్స్ లో రాష్ట్రాన్ని గ్లోబల్ లీడర్ గా తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందన్నారు. ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో తెలంగాణలో ఉన్న అవకాశాలు, ఇక్కడి అనుకూలతలు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పాలసీలు మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా వివరించారు. రాకెట్ల తయారీ నుంచి అత్యాధునిక డ్రోన్ల వరకు, యుద్ధ విమానాల విడిభాగాల నుంచి శాటిలైట్ల వరకు... అన్నింటిలోనూ 'మేడిన్ తెలంగాణ' మార్క్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తోందన్నారు. ఈ రంగంలో తెలంగాణ ఏటా 30 శాతానికి పైగా వృద్ధిని రేటును నమోదు చేస్తోందన్నారు. అలాగే... 2024-26 మధ్య కాలంలో ఎగుమతుల్లో 103 శాతం కాంపౌండ్ యాన్యువల్ గ్రోత్ రేట్(సీఏజీఆర్) నమోదయ్యిందన్నారు. లాక్హీడ్ మార్టిన్, బోయింగ్, సాఫ్రాన్, ఎయిర్ బస్, డస్సాల్ట్ ఏవియేషన్ తదితర ప్రపంచ దిగ్గజ ఏరోస్పేస్ కంపెనీలతో డీఆర్డీవో, భెల్, మిధాని, బీడీఎల్,ఆర్ సీఐ, హాల్ తదితర కేంద్ర రంగ ప్రభుత్వ సంస్థలు ఇక్కడ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయన్నారు. ఇవీ కాకుండా... ప్రిసిషన్ ఇంజనీరింగ్, డ్రోన్లు, డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 1,500 కంటే ఎక్కువ ఎంఎస్‌ఎంఈలు 'తెలంగాణ బ్రాండ్'ను విశ్వవ్యాప్తం చేస్తున్నాయన్నారు. ÷నాన్షియల్ టైమ్స్ ఎఫ్ డీఏ ర్యాంకింగ్స్ ప్రకారం, ప్రపంచంలోనే అత్యంత 'కాస్ట్ ఎఫెక్టివ్ ఏరోస్పేస్ సిటీ'గా హైదరాబాద్ మొదటి స్థానంలో నిలిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వరుసగా ఐదుసార్లు 'బెస్ట్ స్టేట్ ఫర్ ఏరోస్పేస్' అవార్డును గెలుచుకుని 'గ్లోబల్ ఏరోస్పేస్ మ్యాప్'లో తెలంగాణ ఒక శక్తిమంతమైన కేంద్రంగా మారిందన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఏరో స్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాలకు అవసరమైన ఎకో సిస్టంను రాష్ట్రంలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. టీజీ ఐపాస్ ద్వారా 15 నుంచి 30 రోజుల్లోగా అనుమతులు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ద్వారా ఈ రంగానికి అవసరమైన 'రెడీ టూ స్కిల్ వర్క్ ఫోర్స్'ను అందిస్తున్నామన్నారు. పెట్టుబడులకు మాత్రమే కాదు, సాంకేతికత, పరిశోధన, తయారీ, నైపుణ్యాభివృద్ధిలో అమెరికాకు ఒక నమ్మకమైన దీర్ఘకాల వ్యూహాత్మక భాగస్వామిగా నిలిచేందుకు 'తెలంగాణ' సిద్ధంగా ఉందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీ, అడ్వాన్స్డ్ మ్యాన్యుఫ్యాక్చరింగ్, స్పేస్ టెక్నాలజీ తదితర రంగాల్లో అమెరికా సంస్థలు, విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలతో కలిసి పని చేస్తామన్నారు. 'తెలంగాణ లాంటి ప్రగతిశీల రాష్ట్రాలతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, రాబోయే రోజుల్లో ఆ దిశగా అడుగులు వేస్తాం. అమెరికా,తెలంగాణ మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించేందుకు చొరవ చూపుతాం' అని స్టేట్ డిపార్ట్ మెంట్ మినిస్టర్ కౌన్సిలర్ పాల్ నరైన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కెప్టెన్ ఫ్రాంక్ ఒకటా(నేవీ), రెనో బామ్‌ఫోర్డ్(డిఫెన్స్ సెక్యూరిటీ కోఆపరేషన్ ఏజెన్సీ), లెఫ్టినెంట్ కల్నల్ జాన్ కయాంగ్యాంగ్(ఆర్మీ), రెబెక్కా కింగ్(డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ), లెఫ్టినెంట్ కల్నల్ మైఖేల్ కూబ్(ఎయిర్ నేషనల్ గార్డ్), జోస్ సలాస్(డిఫెన్స్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ఏజెన్సీ), టీజీఐఐసీ ఎండీ శశాంక, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ డైరెక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా మండుటెండలు

మొదటిపేజీ తరువాయి..

దేశంలోని చాలా ప్రాంతాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఢిల్లీ, పంజాబ్, హర్యానా, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో 46 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. వడగాల్పుల కారణంగా జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రానున్న రోజుల్లో ఎండలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.ఎండలు దంచికొడుతున్న నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య శాఖ ప్రజలకు కీలక సూచనలు చేసింది. వడదెబ్బలు తగిలే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య శాఖ గురువారం ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టింది. ఆ పోస్టులో.. 'ప్రపంచ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడగాడ్పులు తీవ్రతరం అవుతున్నాయి. వడదెబ్బల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండండి. వీలైనంత ఎక్కువ నీళ్లు తాగండి. ఎండలు ఎక్కువగా ఉన్న సమయంలో కష్టమైన పనులు చేయకండి. లైట్ కలర్ దుస్తులు ధరించండి. తరచుగా విశ్రాంతి తీసుకుంటూ ఉండండి. వడదెబ్బ తగిలితే .. వెంటనే ఆ వ్యక్తిని చల్లని ప్రదేశానికి తరలించండి. నేలపై పడుకోబెట్టండి. నీళ్లలో తడిపిన బట్టను కప్పండి. చల్లని నీళ్లు తాగించండి. నీటి శాతం ఎక్కువగా ఉన్న ఆహారాపదార్థాలను అతడికి తినిపించండి' అని సూచించింది. ఏప్రిల్ 20వ తేదీ వరకు తెలంగాణ, రాయలసీమ, మధ్య మహారాష్ట్ర, మరాఠ్వాడా, ఉత్తర కర్ణాటక, మధ్య ప్రదేశ్, విదర్భ, ఒడిశా, జార్ఖండ్, వెస్ట్ రాజస్థాన్‌లలో అత్యంత తీవ్రంగా వడగాడ్పులు వీస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. కేరళ, తమిళనాడు, గుజరాత్, ఆంధ్రప్రదేశ్



రాష్ట్రాల్లోని సముద్ర తీర ప్రాంతాల్లో వేడి, పొడి వాతావరణ పరిస్థితులు ఉంటాయని వెల్లడించింది.

ఎండల తీవ్రతతో తెలుగు రాష్ట్రాలు నిప్పుల కొలిమిగా మారాయి. గత నెల రోజులుగా ఆయా ప్రాంతాల్లో విభిన్న వాతావరణం చోటు చేసుకుంది. కొన్నిచోట్ల అకాల వర్షాలు, పలుచోట్ల వడగళ్ల వర్షం, చూసాం. ఇప్పుడు ఉన్నట్టుండి వడగాడ్పులు చప్పుడు వింటున్నాం. భానుడి భగభగలతో జనం మిట్ట మధ్యాహ్నం బయటకు వెళ్ళ లేక ఉన్న చోటనే ఇంట్లోనో, కార్యాలయంలోనో ఉండిపోతున్నారు. తెలంగాణలో అన్ని జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. తెలంగాణ వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. పలు జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఈ నేపథ్యంలోఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్‌తో పాటు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. రానున్న మూడు రోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమేపి ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. మూడు రోజులు పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని, ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసిన జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల మేర నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం అవకాశం ఉందని పేర్కొంది. కొన్ని ప్రాంతాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. ఎండ వేడిమి నుండి తట్టుకోలేని పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఇప్పటికే రోడ్లు నిర్మానుష్యంగా ఉన్నాయి.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967